

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

23-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 113 పేజీలు: 10+4 వెల: 6.50


**కూటమి అధికారంలోకి వస్తే అగ్నివీర్ రద్దు: రాహుల్** 5లో

**బిజెపికి 305 పైనే లోక్‌సభ సీట్లు: లాన్ బ్రెమ్మర్**

# ఇవిఎంలలో డేటా భద్రం

- పోలింగ్ రోజున 9 చోట్ల ఇవిఎంలు ధ్వంసం
- వాటిలో ఏడు ఘటనలు మాచర్లలోనే
- ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిపై కేసు నమోదు
- మిగిలిన ఘటనలపై కూడా దర్యాప్తు చేస్తున్నాం
- మీడియాతో సిఇఒ ముఖేష్ కుమార్ మీనా



**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున తొమ్మిది చోట్ల ఈవీఎంలు ధ్వంసమయ్యాయని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు. వీటిలో 7 ఘటనలు మాచర్ల నియోజకవర్గంలోనే చోటు చేసుకున్నాయన్నారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టించి ఇవిఎంలను ధ్వంసం చేసారు. కేవలం ఎన్నికలను ఆపాలనే దురుద్దేశంతో ఈ చర్యలకు పాల్పడ్డారన్నారు. ఇవిఎంల ధ్వంసం ఘటనలన్నీ వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించామన్నారు. అయితే ఇవిఎంలను ధ్వంసం చేసినా డేటా భద్రంగానే ఉందన్నారు. అందువలనే కొత్త ఈవీఎంలతో పోలింగ్ కొనసాగించా మన్నారు. మాచర్ల ఎంఎల్ఎ స్వయంగా ఈ ఘటనల్లో పాల్గొన్నారనడానికి తమ వద్ద కచ్చితమైన సాక్ష్యాలున్నాయన్నారు. ఇటువంటి ఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థలో సిగ్గుతో తలదించుకోవాల్సినవన్నారు. ఈ ఘటనకు సంబంధించి సిట్‌కు పోలీసులు అన్ని వివరాలను అందించారన్నారు.

20వ తేదిన రెంటచింత ఎస్ఐ ఈ ఘటనపై కోర్టులో మెమో దాఖలు చేసారన్నారు. ఈ కేసులో మొదటి నిందితునిగా పిన్నెల్లి ఉన్నారన్నారు. 10 సెక్షనుల కింద ఆయనపై కేసులు పెట్టారు. వీటిలో ఆయనకు ఏడేళ్ల వరకు శిక్షలు పడే అవకాశం ఉందన్నారు. ఆయనను అరెస్ట్ చేయడానికి పోలీసులు బృందాలుగా వెళ్లారన్నారు. మిగతా చోట్ల కుడా కేసులు పెట్టి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎవర్ని వదిలిపెట్టే ప్రశ్న లేదన్నారు. ఈ ఘటనపై ఇసి ఆదేశాలతో అధికారుల బదిలీలు జరిగాయన్నారు. ఇవిఎం ధ్వంసం చేసిన ఘటనలో మేము ఏమీ దాచిపెట్టలేదన్నారు. ఘటన జరిగిన మురుసటి రోజునే పోలీసులకు అన్ని ఆధారాలు అప్పగించినట్లు వివరించారు.

ఇసి పోలింగ్ రోజు, తరువాత రోజు జరిగిన అన్ని ఘటనల్లోను పారదర్శకంగానే వ్యవహరించిందన్నారు. తగిన ఆధారాలు చూపిన ఫిర్యాదులను బట్టి వివిధ స్థాయిల అధికారులను, పోలీసులపై చర్యలు తీసుకున్నామన్నారు. ఈ నేరాభియోగ కేసులో నిందితులున్నా, వారి హోదా, స్థాయిని పట్టించుకోకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజున గొడవలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో 82శాతం వరకు పోలింగ్ జరిగిం దన్న, అక్కడక్కడ తప్పించి ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయన్నారు. ఇందుకు ఇసి ముందస్తు చర్యల్లో భాగంగా తీసుకున్న పకడ్బంది ఏర్పాట్లు అన్నారు. ఇక రాష్ట్రంలో ఎక్కడా రీపోలింగ్ జరిగే పరిస్థితులు లేవన్నారు.



బుధవారం తిరుమలేశుని దర్శించుకున్న తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, కుటుంబ సభ్యులు

## కొత్త ప్రభుత్వంతో సత్సంబంధాలు సాగిస్తాం

### తిరుమలలో తెలంగాణ ప్రభుత్వ నిర్మాణాలు

### రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో భక్తులకు సౌకర్యాలు

### తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

**తిరుమల, మే 22ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడబోయే నూతన ప్రభుత్వం సహకారంతో రెండు తెలుగురాష్ట్రాల మధ్య సత్సంబంధాలు నెలకొనాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలంగాణా ముఖ్యమంత్రి కె.రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. రెండు రాష్ట్రప్రభుత్వాలు కలసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తిరుమలకు వచ్చే తెలంగాణ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని, ఇందుకు తెలంగాణ ప్రభుత్వం తరపున తిరుమలలో కళ్యాణ మండపం, వసతిగృహం నిర్మాణానికి కృషిచేస్తానన్నారు. ఇందుకు ఏపిలో ఏర్పాటుకానున్న కొత్త ప్రభుత్వం సహకారం తీసుకుంటానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అందరూ సంతోషంగా ఉన్నారని, వాతావరణం అనుకూలించి సకా >>2

## అల్పపీడన ప్రభావం

### రాష్ట్రానికి భారీ వర్ష సూచన

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బంగాళా ఖాతంలో ఏర్పడునున్న అల్పపీడన ప్రభావంతో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఉపరితల ఆవర్తనం కారణంగా ఏర్పడే అవకాశాలున్న అల్పపీడన ప్రభావం సముద్ర తీర ప్రాంతాలపై ఉంటుంది. ఇది క్రమంగా వాయుగుండంగాను మారే అవకాశాలు ఉన్నాయి. వాతావరణ శాఖ అందిస్తున్న సమాచారాన్ని అనుసరించి ఉపరితల ఆవర్తనం కారణంగా నేటి రాత్రికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది తమిళనాడు పరిసర ప్రాంతంలో ఆవరించి ఉంటుంది. ఇది క్రమంగా ముందుకు జరుగుతూ ఈశాన్య దిశగా కదులుతూ శుక్రవారం ఉదయానికి వాయుగుండంగా మారే అవకాశముంది. దీని ప్రభావంతో ఈ రోజు రాత్రికి, గురువారం విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, >>2



మాచర్ల ఎంఎల్‌ఏ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నేరాభియోగాన్ని ధృవీకరిస్తూ పోలీసులు విడుదల చేసిన సిసి పుటేజీ, పక్కన పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి

## పోలీసుల అదుపులో ఎమ్మెల్యే పిన్నెల్లి!

### ఇవిఎం ధ్వంసం కేసులో రామకృష్ణారెడ్డిని నిందితునిగా చేర్చిన పోలీసులు

### ఆయన అరెస్టుకు ఆదేశాలు జారీ చేసిన సిఇసి

### సంగారెడ్డిలో అదుపులోకి తీసుకుని మాచర్ల తీసుకువస్తున్న పోలీసులు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు జిల్లా మాచర్ల ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు బుధవారం హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఆయనను విచారించిన మీదట అరెస్ట్‌ను అధికారికంగా ధృవీకరిస్తారు. నియోజకవర్గ పరిధిలో ఉద్దేశపూర్వకంగా అల్లరు రెచ్చగొట్టిన కేసులో ఆ అసెంబ్లీ సిగ్మెంట్ ఎంఎల్ఏ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు చేసింది. ఇందుకు అనుగుణంగా పోలీసులు సన్నద్ధమవుతున్నారు. ఆయన కోసం గాలింపు చర్యలు మమ్మురం చేసారు. తాను ఎక్కడికి పారిపోలేదు, హైదారాబాద్‌లో ఉన్నట్లు వీడియో షార్ట్‌లతో పిన్నెల్లి ప్రకటించిన నేపథ్యంలో ఆ నగరానికి పోలీసులు బయలు దేరారు. మాచర్ల అసెంబ్లీ సిగ్మెంట్‌లోని పోలింగ్ కేంద్రం 202 ఇవిఎంను ధ్వంసం చేసిన ఘటనలో ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని నిందితునిగా పోలీసులు చేర్చారు. ఇవిఎం ధ్వంసానికి సంబంధించిన అన్ని వీడియో పుటేజీలు పల్నాడు జిల్లా కలెక్టరు కేంద్ర ఎన్నికల సంఘానికి >>2

## అల్లర్ల నిందితులు ఎవరినీ వదలం

### 4668 మంది నేరస్తులుగా గుర్తింపు

### కొందరి అరెస్టు, మరికొందరికి నోటీసులు

### 301 సమస్యాత్మక ప్రాంతాల్లో మూడు రోజులుగా కార్డన్ సర్చ్, అదుపులో శాంతి భద్రతలు: డిజిపి హరీష్ కుమార్ గుప్త



**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున, అనంతరం రాష్ట్రంలో జరిగిన హింసాత్మక ఘటనలకు బాధ్యులైన ఎవ్వరిని వదిలిపెట్టేది లేదని ఎపి డిజిపి హరీష్‌కుమార్ గుప్తా స్పష్టం చేసారు. నిందితులు ఎంతటి వారైన అరెస్ట్ చేసి తీరతామన్నారు. రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలకు సంబంధించి 4668మందిని నేరస్తులుగా గుర్తించామన్నారు. వీరిలో కొందరిని అరెస్ట్ చేసామన్నారు. కొందరికి నోటీసులు జారీ చేసామని తెలిపారు. డిజిపి హరీష్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 33 కేసులు ఇప్పటికే నమోదైనట్లు తెలిపారు. మరి కొన్నికేసులు సిట్ దర్యాప్తు సందర్భంలో పోలీసు దృష్టికి వచ్చాయన్నారు. ఈ క్రమంలో ఆయా కేసుల్లో ఉన్న 85 మందిపై నేరచరిత్రకు సంబంధించి షీట్ తెరచినట్లు తెలిపారు. ముగ్గురిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని, మరో ఇద్దరిని బహిష్కరణ చేయాలని ఆయన ఎస్‌డిపివోలకు ఆదేశాలను జారీ చేసామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 301 సమస్యాత్మక ప్రాంతాల్లో గత మూడు రోజులుగా కార్డన్ సర్చ్ నిర్వహించామన్నారు. ఇది ఇంకా కొనసాగిస్తామన్నారు. ఇప్పటికి ఎటువంటి పత్రాలు లేని 1,104 వాహనాలను జప్తు చేసినట్లు వెల్లడించారు. 482 లీటర్లు ఐడీ లిక్కర్, 33.32 లీటర్లు మద్యం, 436 లీటర్ల నాన్ డ్యూటీ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

ఎక్కడైనా చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానస్పద వ్యక్తులకు సంబంధించి సమాచారముంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా 112/100కు నంబర్లుకు, >>2

## స్కూళ్లు తెరిచే నాటికి పుస్తకాలు రెడీ

### విద్యాశాఖ అధికారులకు సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశం

### జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం



**విజయవాడ, మే 22, ప్రభాతవార్త :** విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వపాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, బ్యాగులు అందుబాటులో ఉంచాలని ఈమేరకు ఇప్పటి నుండి ఏర్పాట్లు చేయాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. 2024-25 విద్యాసంవత్సరం సన్నాహక ఏర్పాట్లపై బుధవారం ఉదయం వెలగపూడి రాష్ట్రసచివాలయంలో అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. విద్యార్థులు ఉచితంగా ఇస్తున్న పుస్తకాలు, ఏకరూప దుస్తులు, బూట్లు ఏమేరకు సేకరించారో అడిగి తెలుసుకున్నారు. జూన్12వతేదీ పాఠశాల ప్రారంభించేనాటికి వాటిని పాఠశాలల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నాడునేడు పనుల పురోగతిని, మద్యాహ్న భోజన పథకం అమలుపై తీసుకుంటున్న చర్యలను తెలుసుకుని పలు సూచనలిచ్చారు. ఈసందర్భంగా విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ విద్యాసంవత్సరం సన్నాహక ఏర్పాట్లను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ జూన్ 10వతేదీలోగా విద్యార్థులకు ఏకరూపదుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఇప్పటికే 82శాతం పుస్తకాల ముద్రణ పూర్తయ్యి మండల స్టాకుపాయింట్లకు చేరాయని తెలిపారు. రానున్న విద్యాసంవత్సరంలో 1నుండి 10వతరగతి వరకు బైలింగ్యువల్ పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందిస్తున్నట్లు చెప్పారు. రానున్న విద్యా సంవత్సరం 1 నుండి 10 వరకు మొత్తం 70.42లక్షల మంది విద్యార్థులు నమోదు >>2



బుధవారం జెఎన్‌టియుధలో స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

## స్ట్రాంగ్ రూములవద్ద గట్టి నిఘా

### వర్షానికి తడవకుండా టార్పాలిన్ ఏర్పాట్లు

### జెఎన్‌టియులోని స్ట్రాంగ్‌రూములను తనిఖీ చేసిన కలెక్టర్

**అనంతపురం, మే 22 ప్రభాతవార్త బ్యూరో:** వర్షం వచ్చినా స్ట్రాంగ్‌రూమ్‌ల్లోకి ఒక్క చుక్క నీరు వెళ్లకుండా, స్ట్రాంగ్ రూమ్‌లు తడవకుండా టార్పాలిన్ ఏర్పాటు చేయాలని, వచ్చే 24 గంటల్లోపు టార్పాలిన్ ఏర్పాటు పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం నగరంలోని జెఎన్‌టియులో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూములను, కౌంటింగ్ కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్, సి అండ్ డి స్ట్రాంగ్ రూములను రోజు వారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వచ్చే 4, 5 రోజుల్లో భారీగా వర్షం వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో జెఎన్‌టియులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలోకి వర్షం నీరు లీకేజీ అయి వెళ్లకుండా అత్యంత పటిష్టమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.

స్ట్రాంగ్ రూముల ముందు వెనుకభాగంలో టార్పాలిన్ ఏర్పాటు చేయాలని, పై అంతస్తు నుంచి నీరు లీకేజీ కాకుండా చూసుకోవాలని, ఒక్క చుక్క నీరు లోపలికి వెళ్లరాదన్నారు. స్ట్రాంగ్ రూములపైన ఎటువంటి మెటీరియల్ లేకుండా తొలగించాలన్నారు. ప్రతి స్ట్రాంగ్ రూముల ఎదుట లైటింగ్ ఏర్పాటు చేయాలని, సిసిటివి వ్యూ బాగా కనిపించాలన్నారు. పై ఫ్లోర్‌లో ఉన్న మరుగు దొడ్లను మూసివేయాలని, ప్రతి చోటా లీకేజీలను తనిఖీ చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతాచర్యలు అత్యంత పకడ్బందీగా ఉండాలన్నారు. కౌంటింగ్ వరకు అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్‌లను, కౌంటింగ్ కేంద్రాలను పోస్టల్ బ్యాలెట్ సి అండ్ డి స్ట్రాంగ్ రూములను, ఎలక్షన్ ఫేపర్ రూమ్, జనరల్ కౌంటింగ్ మెటీరియల్ రూముల వద్ద ఏర్పాటును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి రాంభూపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ ఓబుల్‌రెడ్డి, ఈఈ ప్రసాద్‌రెడ్డి, సిఐ రెడ్డప్ప, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన బస్సు

## కంటైనర్ ట్రాలీని ఢీకొన్న ట్రావెల్ బస్సు

### ఒకరు మృతి, 12 మందికి తీవ్ర గాయాలు

**కావలి, మే 22 ప్రభాతవార్త:** దగదర్తి మండలం సున్నపుబట్టి జాతీయ రహదారిపై బుధవారం వేకువజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కంటైనర్ ట్రాలీని ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా 12 మందికి తీవ్ర గాయాలైనాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలావున్నాయి. విజయవాడ నుండి చెన్నై వైపు వెళ్తున్న శ్రీ వెంకట రమణ ట్రావెల్ బస్సు >>2

## మెప్మా ఎండిపై విచారణకు ఇసి ఆదేశం

**విజయవాడ,మే22,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలరీతిలో వ్యవహరించారంటూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఎండీ విజయలక్ష్మిపై వచ్చిన ఫిర్యాదుపై రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి విచారణకు ఆదేశించారు. సిఎం జగన్‌కు సమీప బంధువైన ఆమె స్వయం సహాయక సంఘలతో పాటు తన పరిధిలోని సిబ్బందితో ఎన్నికల్లో అధికార పార్టీకి మద్దతుగా ప్రచారం చేయించారని గుంటూరుకు చెందిన కె.బాబూప్రకాశ్ గత నెల 24న ఇసికి ఫిర్యాదు చేశారు. ఇసి దానిని ఇటీవల సిఇఒ కార్యాలయానికి పంపించింది. దాంతో ఈ ఫిర్యాదుపై విచారించి 24 గంటల్లో నివేదిక పంపాలని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని సిఇఒ కార్యాలయం తాజాగా ఆదేశించింది. 'ఆడిట్ శాఖకు చెందిన విజయలక్ష్మి వైఎస్సార్సీ అధికారంలోని వచ్చాక డిప్యుటేషన్‌పై మెప్మా ఎండిగా చేరారు. డిప్యుటేషన్ ముగిసినా ఎండిగా కొనసాగడంతో పాటు ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించారు. స్వయం సహాయక సంఘాల మద్దతు ఆ పార్టీకి లభించేలా ఎన్నికల నోటిఫికేషన్‌కి రెండు రోజుల ముందు 'స్టమ్ లెవెల్ ఫెడరేషన్ల'కు రూ.42.50 కోట్ల రుణాలు మంజూరుచేశారు. వైఎస్సార్సీకి ఓట్లేయక పోతే తదుపరి రుణాలు నిలిపేస్తామని స్వయం సహాయక సంఘాల సభ్యులను బెదిరించారు. మెప్మాలో అనేక కుంభకోణాలు జరిగినా ఎండిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని బాబూప్రకాశ్ ఫిర్యాదులో ఆరోపించారు.



బుధవారం తిరుమలలో మనుమని తలనీలాలు ఇచ్చిన అనంతరం తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

# సత్సంబంధాలు సాగిస్తాం

>> లంలో వర్షాలు కురవడంతో నీటిసమస్య తీరిందన్నారు. ఏపిలో కొత్తప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రముఖ్యమంత్రిని కలుస్తానన్నారు. రెండు తెలుగురాష్ట్రాల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి కరువు పరిస్థితులు తొలగిపోవాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని కోరుకున్నానన్నారు. ముఖ్య మంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి తొలిసారిగా తిరుమలకు చేరుకుని బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో కుటుంబంతో కలిసి ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, రిసెప్షన్ ఓఎస్‌డి సత్రేనాయక్ స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన ముఖ్యమంత్రి కుటుంబం అనంతరం ఆనంద నిలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. నుదుటిన తిలకం ధరించి ఆలయంలోపల రేవంత్‌రెడ్డి ఆద్యంతం భక్తితో కనిపించారు. చిరునవ్వుతో అందరినీ పలకరించారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆయనను, కుటుంబసభ్యులను భక్తులు పలకరించారు. మనవడి పుట్టువెంట్రుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తిరుగు ప్రయాణమయ్యారు.

## ట్రావెల్ బస్సు

>> దగదర్తి-కొడవలూరు మండలాల సరిహద్దు వద్ద సున్నపుబట్టి వెళ్లే సరికి డివైడర్‌ని ఢీకొని అనంతరం నెల్లూరు నుంచి విజయవాడ వెళ్తున్న కంటైనర్ ట్రాలీని ఢీకొని అదే మార్గంలో బోల్తా పడింది. ఈ ఘటనలో ట్రావెల్ బస్సు డ్రైవర్ మేక శ్రీను(40) అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సులో 40 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనలో తుళ్ళూరుకు చెందిన రమావత్ రాకేష్, ఆయన భార్య మాధవి, కుమార్తె, కుమారుడులు తీవ్ర గాయాలపాలయ్యారు. మాధవ పరిస్థితి విషమంగా వుందని పోలీసులు తెలిపారు.

# అదుపులో ఎమ్మెల్యే పిన్నెల్లి!

>> పంపారు. దీనిపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం పిన్నెల్లిని ఈ కేసులో నిందితునిగా చేర్చాలని ఆదేశించింది. వెంటనే అరెస్ట్ చేయాలని స్పష్టంగా తెలిపింది. దాంతో డిజిపి హరీష్‌కుమార్ గుప్తా పల్నాడు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, ఆయన సోదరున్ని అరెస్ట్ చేసేందుకు పోలీసులు హైదారాబాద్‌తో సహా పలు అనుమానిత ప్రాంతాల్లో పిన్నెల్లి కోసం గాలిస్తున్నారు. హైదరబాద్ పరిసర ప్రాంతాల్లో ఏపీ పోలీసులు తెలంగాణా స్పెషల్ టాస్క్‌పోర్సు సహకారంతో గాలింపు చర్యలు నిర్వహిస్తున్నారు. పిన్నెల్లి సంగారెడ్డిలో వున్నారనే సమాచారంతో అక్కడి పోలీసులు అప్రమత్తమయ్యారు. సంగారెడ్డి జిల్లా కంది వద్ద పిన్నెల్లి కారును స్వాధీనం చేసుకున్నారు. కారు డ్రైవరను అదుపులోకి తీసుకున్నారు. పిన్నెల్లి విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో అన్ని ఎయిర్‌పోర్టులను ఎపి పోలీసులు అప్రమత్తం చేసారు. లుకౌట్ నోటీసులు జారీ చేసారు. ఈ క్రమంలో సంగారెడ్డి ఎంఎల్‌ఎ పిన్నెల్లి కారుతో పాటు పట్టుబడ్డ ఆయన డ్రైవరును పోలీసులు విచారించారు.

ఈ క్రమంలో నిందితుని ఆచూకిని పోలీసులు గుర్తించారు. సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ సమీపంలోని ఒక కంపెనీ గెస్ట్ హౌస్‌లో పిన్నెల్లిని అదుపులోకి తీసుకున్నారు. ఆయనను మాచర్ల తీసుకుని వస్తున్నారు. తన అరెస్ట్‌కు ఇసి ఆదేశాలు జారీ చేసిన క్రమంలో హైదారాబాద్‌లో పిన్నెల్లి పోలీసులకు స్వచ్ఛంధంగా లొంగిపోయి నట్లు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. ఆయను పోలీసులు అదుపులోకి తీసుకునే సమయంలో తన వ్యక్తిగత న్యాయవాదులతో పిన్నెల్లి ఉన్నట్లు చెబుతున్నారు. పిన్నెల్లిపై 10 సెక్షన్లతో కేసులు నమోదు చేసినట్లు ఎపి సిఇఒ వెల్లడించారు.

# కరౌలిలో మూగ, చెవిటిబాలిక సజీవదహనం

**కరౌలి(రాజస్థాన్),మే 22:** రాష్ట్రంలోని కరౌలి జిల్లాలో 11 ఏళ్ల చెవిటి, మూగ బాలికపై పెట్రోలు పోసి సజీవదహనంచేసిన కేసు రాజస్థాన్‌లో నెలకొన్న శాంతిభద్రతలను ప్రశ్నిస్తోంది. బాలిక మృతితో ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. భరత్‌పూర్‌రేంజి ఐజి రాహుల్ ప్రకాష్ ఘటనా స్థలాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను కలిసి చర్చలుజరిపారు. అయితే ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా అత్యాచారంజరిగినట్లు లేదని, ఈకేసులో ఇంకా ఎవ్వరినీ అరెస్టు చేయలేదని ఐజి తెలిపారు. విచారణ వేగంగా జరుగుతోందని, ఈకేసులో నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు. బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను గుర్తించకపోయినా 10-12 మంది ఫోటోలను చూపించగా ఒకరిని గుర్తించినట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి. ఆతనిపేరు లలిత అని కుటుంబ సభ్యులు చెపుతున్నారు. తనపై పెట్రోలుపోసి తగులబెట్టినట్లు బాలిక సైగలద్వారా చెప్పింది. ప్రస్తుతం నిందితుడికోసం పోలీసులు గాలిస్తున్నారు. ఐజి స్టేట్‌మెంట్‌ప్రకారం దర్యాప్తు చేసేందుకు సిట్‌ను ఏర్పాటుచేసామన్నారు. ఈనెల 11వ తేదీ జరిగిన ఈ సంఘటనపై హిండౌన్ నగరంలోని న్యూమండిపోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసానని, గుర్తుతెలియని దుండగులు తన కుమార్తెను సజీవదహనం చేసారని ఆమెను కొంత భాగం కాల్చివేసారని పోలీసులకు చెప్పానన్నారు. కుమార్తెను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్చామని అక్కడ చికిత్స పొందుతూ ఆమె మరణించిందని, బాధితురాలి ప్రైవేటు భాగాలనుకూడా దుండగులు దగ్ధం చేసారన్నారు. తండ్రిఇచ్చిన వివరాలప్రకారం ఈనెల 9న ఇంటిబయట ఆడుకుంటున్న పదేళ్ల మూగ చెవిటి బాలికపై ఇంటికి 100 మీటర్ల దూరంలోని పొలంలో పెట్రోలు పోసి తగుల బెట్టారు. తర్వాత నగ్నంగా ఉన్న బాలిక తన ఇంటికి పరుగెత్తి తనపై నీళ్లపోసుకుంది. ఇద్దరు వ్యక్తులు రైలు పట్టాలవైపు పరుగులుతీసారని బాలిక సైగలతో తల్లికి చెప్పింది. గంగాపూర్ సిటీ తోటభీంకు చెందిన కుటుంబం కరౌలిజిల్లాలో అద్దెకుంటున్నారు. పరిస్థితి విషమించడంతో బాలికను జైపూర్ ఎస్ఎంఎస్‌కు తరలించారు. 14వ తేదీ సాయంత్రం ఆరున్నరగంటలకు చెవిటి మూగ నిపుణుడిచే బాలిక వాంగ్మూలాన్ని నమోదుచేసారు. ఈనెల 20న చికిత్స పొందుతూ మరణించిన తర్వాత 21న స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.



బుధవారం జార్ఖండ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ

## పుస్తకాలు రెడీ

>> కాగా, వారిలో ప్రభుత్వ పాఠశాలల్లో 36.54లక్షలమంది విద్యార్థులు నమోదు చేసినట్లు వివరించారు. పాఠశాల విద్యామౌలిక సదుపాయాల గురించి కమీషనర్ కె.భాస్కర్ వివరిస్తూ నాడునేడు ఫేజ్-2కింద 7వేల 29కోట్ల ఖర్చుతో పాఠశాల్లో రన్నింగ్ వాటర్‌తోకూడిన మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీరు, విద్యుత్‌సౌకర్యం, ఫర్నిచర్, పెయింటింగ్, పాఠశాల భవనాలకు మరమత్తులు చేపట్టినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్లపై అపధకం డైరెక్టర్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వివరించారు. ఈకార్యక్రమంలో ఏపిఎస్డీ శ్రీనివాసరావు, విద్యాశాఖ డైరెక్టర్‌లు, అదనపు డైరెక్టర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## ఎవరినీ వదలం

>> సమాచారం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం శాంతి భద్రతల పరిస్థితులు అదుపులో ఉన్నాయన్నారు. ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో అల్లర్లు చోటు చేసుకున్న తిరుపతి, అనంతపురం, పల్నాడుజిల్లాలో పరిస్దితులు అదుపులోకి వచ్చాయన్నారు. అయితే కొందరు పనిగట్టుకుని సామాజిక మాధ్యమాల్లో జరిగి పోయిన ఘటనలను పదేపదే ప్రచారం.ప్రసారం చేస్తున్నారన్నారు. వారి వెంటనే ఈ చర్యలను మానుకోక పోతే, చాలా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిఘా వర్గాల హెచ్చరికలను అనుసరించి అల్లర్లు జరగడానికి అవకాశమున్న ప్రాంతాల్లో ముందస్తు ప్రాంతాల్లో బలగాలను భారీగా మోహరింప చేస్తున్నామన్నారు.

అనుమానితులను గమనించి అదుపులోకి తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన సిట్ దర్యాప్తు నివేదికను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించామన్నారు. ఎన్నికల సంఘం ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## అల్పపీడన ప్రభావం

>> ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణం కేంద్రం తెలిపింది. అల్పపీడనం ఏర్పడిన తర్వాత పొడి వాతావరణం కారణంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే కర్నూలు, చిత్తూరు, అల్లూరి సీతారామ రాజు, శ్రీ సత్యసాయి, కృష్ణా, ఎన్టీఆర్, ఉభయ గోదావరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిశాయి. పలు చోట్ల ఉరుములు, మెరుపులతో వాతావరణం ఆకాశంలో కన్పిస్తోంది. సన్నటి జల్లుగా వానలు కురుస్తున్నాయి. ఈ సందర్భంలో పిడుగులు పడే అవకాశం ఉందని విపత్తుల నియంత్రణ శాఖ హెచ్చరిస్తోంది.

# పంజాబ్ మహిళకు దుబాయ్ లాటరీలో రూ.8.3కోట్లు

**దుబాయి, మే 22:** దుబాయ్‌డ్యూటీఫ్రీ మలీనియం మలియనీర్ లాటరీలో భారతీయ మహిళకు జాక్‌పాట్‌తగిలింది. దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తాజాగా దుబాయ్ ఫ్రీ మిలీనియం మిలియనీర్‌ప్రమోషన్‌కోసం డ్రా నిర్వహించారు. ఈ డ్రాలో భారతీయురాలు ఒక మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో 8.3 కోట్లరూపాయలు గెలుచుకుంది. పంజాబ్‌కు చెందిన పాయల్ ఈజాక్‌పాట్‌కొట్టారు. దీనితో ఆమె రాత్రికి రాత్రే కోటీశ్వరురాలయ్యారు. ఏప్రిల్‌లో పెళ్లిరోజు కానుకగా భర్త ఇచ్చిన నగదు బహుమతితో ఆమె ఆన్‌లైన్‌ద్వారా లాటరీ టికెట్‌కొనుగోలుచేసారు. అలాకొన్న లాటరీ టికెట్ పాయల్‌కు ఇపుడు అదృష్టాన్ని తెచ్చిపెట్టింది. ఈనెల 16న తీసిన డ్రాలో ఆమె కొనుగోలుచేసిన లాటరీ టికెట్ నంబరు 3337కు జాక్‌పాట్ తగిలింది. దీనితో 8.3 కోట్ల భారీ ప్రైజ్‌మనీ ఆమె సొంతం అయింది. గడచిన 12 ఏళ్లుగా ఆమె దుబాయిలాటరీలో తన అదృష్టంప రీక్షించుకుంటున్నది. ఏడాదికి ఒకటి లేదా రెండుసార్లు భర్త, పిల్లలపేర్లమీద క్రమం తప్పకుండా లాటరీ టికెట్లు కొనుగోలుచేస్తున్నట్లు పాయిల్ తెలిపారు. చివరికి భర్త ఇచ్చిన క్యాష్ గిఫ్ట్‌తో కొన్న లాటరీ టికెట్ తనకు అదృష్టం తెచ్చిపెట్టిందన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:22/05/24

DAY - SINGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 353807
2nd Prize Rs.7000/- 29671
3rd Prize Rs.3500/-
03498 15887 31367 34589 50588
60332 62434 74254 76683 96921
4th Prize Rs.200/-
0219 3276 4192 4559 5017 5206 5381
7785 7930 9770
5th Prize Rs.100/-
1612 2424 2671 2952 5717 6653 7314
9326 9593 9959
6th Prize Rs.50/-
0276 2644 3917 4657 6196 7763 9169
0816 2834 4018 4766 6255 7793 9179
0868 2837 4024 4993 6476 7914 9301
1097 2851 4062 5020 6657 8046 9524
1288 2889 4093 5157 6710 8048 9529
1292 2896 4219 5168 6942 8087 9667
1624 2906 4242 5252 7067 8090 9774
1915 2931 4243 5393 7099 8142 9782
2164 3201 4365 5514 7261 8187 9785
2228 3232 4379 5544 7316 8251 9957
2291 3250 4450 5562 7336 8406
2526 3258 4483 5720 7347 8508
2549 3418 4506 5727 7420 8702
2578 3825 4555 5780 7507 8768
2607 3915 4597 6148 7701 8975

DAY - KUIL SERIES Dr No:240
1st Prize Rs.100000/- 692503
2nd Prize Rs.7000/- 56529
3rd Prize Rs.3500/-
03461 07410 23441 30731 42889
45632 56337 75059 84909 86011
4th Prize Rs.200/-
0962 1212 1332 3327 4507 4989 5047
5631 6202 6293
5th Prize Rs.100/-
0123 1476 2682 3458 3958 5740 8502
8934 9479 9506
6th Prize Rs.50/-
0051 1683 3601 4917 7122 7740 8877
0187 1787 3646 4930 7181 7831 9198
0472 1958 3675 5057 7276 7848 9267
0479 2032 3830 5063 7291 7914 9299
0496 2169 3904 5651 7356 8128 9330
0544 2384 4044 5730 7373 8149 9382
0730 2462 4146 5978 7458 8164 9508
0751 2500 4170 5992 7576 8174 9542
0797 2630 4337 6040 7589 8263 9786
0834 2653 4425 6083 7591 8412 9815
0990 2809 4455 6340 7623 8497
1010 2822 4643 6616 7627 8755
1107 3409 4751 6818 7632 8785
1181 3483 4898 7013 7668 8827
1559 3571 4913 7114 7680 8838

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:22/05/24

DAY - ROSA SERIES Dr No:240
1st Prize Rs.100000/- 522916
2nd Prize Rs.7000/- 68988
3rd Prize Rs.3500/-
07051 12255 18085 28048 45279
52931 59692 60833 87988 94223
4th Prize Rs.200/-
2228 2267 2716 2768 3287 4732 5374
6405 9118 9891
5th Prize Rs.100/-
0447 0664 1553 1857 2215 2312 2599
6262 9373 9492
6th Prize Rs.50/-
0080 1990 3238 5595 6978 8582 9219
0141 2027 3460 5786 7101 8618 9272
0745 2106 3694 5889 7167 8641 9280
0863 2122 3845 5900 7268 8661 9498
0877 2334 3899 5969 7285 8693 9525
0891 2345 3927 6046 7556 8706 9582
1103 2585 3960 6141 7601 8732 9825
1189 2620 4417 6147 7650 8790 9954
1221 2624 4577 6324 7692 8795 9971
1279 2823 4603 6328 7782 8819 9991
1281 2905 4906 6681 7918 8826
1379 3005 5257 6761 7987 8880
1482 3013 5346 6779 8067 8898
1726 3052 5526 6815 8292 8994
1966 3211 5544 6961 8300 9016

DAY - DEAR SERIES Dr No:240
1st Prize Rs.100000/- 985715
2nd Prize Rs.7000/- 31728
3rd Prize Rs.3500/-
33940 35438 36196 43180 48594
74746 77912 81055 94535 95730
4th Prize Rs.200/-
0804 2805 5440 5452 6764 6816 6951
7373 9093 9350
5th Prize Rs.100/-
0288 0940 4342 5026 5078 5086 7555
7756 8859 8939
6th Prize Rs.50/-
0030 1994 3785 5478 6541 8219 9036
0069 2471 3891 5494 6655 8232 9049
0281 2563 4083 5694 6860 8319 9363
0379 2602 4113 5754 6874 8433 9416
0393 2684 4131 5781 6927 8495 9472
0401 2698 4217 5811 7183 8514 9616
0645 2745 4264 5867 7352 8564 9687
0690 2840 4293 6057 7464 8567 9696
0696 2898 4503 6158 7524 8643 9708
1118 2966 4669 6267 7530 8793 9835
1257 3193 4672 6303 8014 8834
1308 3223 4718 6307 8053 8845
1371 3345 4724 6375 8160 8906
1594 3464 5017 6401 8181 8918
1722 3624 5075 6525 8217 8955

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:22/05/24

DAY - THANGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 856437
2nd Prize Rs.7000/- 87902
3rd Prize Rs.3500/-
07019 35886 45580 53200 58071
63426 82713 87956 90800 95872
4th Prize Rs.200/-
0183 1114 1409 3004 4877 5309 5881
9526 9539 9681
5th Prize Rs.100/-
1953 2393 3257 3574 6390 6490 6505
6952 8379 8997
6th Prize Rs.50/-
0024 1265 2645 4298 6062 7202 8699
0174 1357 2876 4334 6112 7313 8830
0327 1502 2953 4455 6114 7366 9093
0354 1663 2991 4560 6149 7582 9096
0393 1738 3129 4776 6159 7598 9210
0446 1765 3318 4908 6183 7725 9269
0688 1941 3364 5028 6232 7812 9326
0692 2146 3369 5123 6256 8150 9481
0694 2150 3374 5352 6464 8199 9752
0942 2155 3516 5445 6583 8225 9895
0968 2243 3557 5638 6684 8356
1173 2345 3916 5656 6742 8569
1190 2478 4035 5691 6789 8572
1200 2496 4094 5801 6944 8591
1234 2644 4222 5802 7050 8676

DAY - VAIRAM SERIES Dr No:99
1st Prize Rs.50000/- 725470
2nd Prize Rs.7000/- 25863
3rd Prize Rs.3500/-
22548 32320 41182 49889 64692
70337 76277 96696 97788 99228
4th Prize Rs.200/-
1764 3036 3586 4569 5339 5722 5883
6921 9195 9714
5th Prize Rs.100/-
2668 4574 4990 5001 5649 7380 7422
8869 9121 9580
6th Prize Rs.50/-
0086 1589 3290 5508 6592 8126 8865
0167 1649 3388 5533 6620 8160 8946
0512 1695 3448 5549 6823 8187 8958
0518 1895 3800 5608 6838 8197 8995
0545 2054 3845 5751 7074 8238 9063
0562 2064 4007 5818 7123 8302 9089
0575 2079 4014 5946 7270 8346 9493
0826 2195 4031 6149 7291 8360 9612
0856 2239 4322 6175 7388 8418 9690
0932 2394 4545 6235 7733 8522 9825
1241 2557 4617 6271 7825 8588
1310 2625 4647 6296 7871 8678
1370 3052 5115 6363 7904 8734
1523 3073 5116 6437 7965 8767
1545 3131 5274 6525 7969 8786

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:22/05/24

DAY - NALLANERAM SERIES Dr No:240
1st Prize Rs.50000/- 449343
2nd Prize Rs.7000/- 82185
3rd Prize Rs.3500/-
26904 28925 32617 36428 43624
49268 61218 70007 81756 86526
4th Prize Rs.200/-
1415 1518 4185 4297 5932 6022 6452
7187 7988 9976
5th Prize Rs.100/-
0392 1427 1799 2769 3316 4092 7240
7882 9210 9589
6th Prize Rs.50/-
0066 1850 3013 4674 5923 7552 8578
0086 1906 3145 4873 6032 7673 8623
0110 1931 3253 4925 6174 7767 8792
0171 1936 3388 5025 6290 8023 8844
0524 1980 3480 5053 6443 8133 9053
0635 2088 3583 5075 6457 8147 9092
0706 2187 3623 5084 6563 8180 9114
0829 2218 3838 5095 6640 8183 9259
1051 2242 3959 5138 6664 8191 9332
1265 2316 4013 5399 6699 8257 9505
1550 2361 4067 5413 6725 8287
1583 2561 4327 5435 6739 8301
1692 2602 4443 5472 7044 8329
1758 2651 4465 5705 7093 8343
1818 2893 4520 5763 7137 8506

DAY - MANI SERIES Dr No:99
1st Prize Rs.50000/- 258767
2nd Prize Rs.7000/- 12703
3rd Prize Rs.3500/-
34843 39387 46058 49907 59645
80433 88941 93718 95977 96196
4th Prize Rs.200/-
1205 5239 5457 5514 6179 6548 7526
8827 9347 9547
5th Prize Rs.100/-
0468 2684 3730 3919 6315 7321 7717
7832 8288 8829
6th Prize Rs.50/-
0026 0922 2641 4117 5165 7397 8800
0040 0937 2725 4138 5337 7497 9136
0050 1069 2766 4151 5576 7661 9183
0099 1108 2769 4218 6318 7760 9204
0177 1162 3063 4296 6354 7877 9206
0196 1345 3084 4428 6487 7902 9324
0369 1408 3106 4447 6720 8024 9340
0403 1427 3349 4527 6893 8239 9710
0412 1715 3382 4541 7081 8405 9898
0722 1787 3534 4549 7099 8410 9996
0775 2178 3584 4556 7114 8478
0796 2355 3785 4632 7133 8603
0867 2377 3843 4732 7169 8727
0891 2557 4034 4735 7174 8729
0906 2604 4073 4904 7283 8777

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:22/05/24

DAY - KUMARAN SERIES Dr No:240
1st Prize Rs.50000/- 947388
2nd Prize Rs.7000/- 44815
3rd Prize Rs.3500/-
05529 10233 20300 33486 67907
74156 77487 77779 85260 98895
4th Prize Rs.200/-
0605 0623 1452 2053 4056 5181 5243
8163 9002 9480
5th Prize Rs.100/-
0492 2173 3606 3711 4121 5019 6769
6784 7955 9045
6th Prize Rs.50/-
0088 1387 2742 4188 6258 7534 8839
0137 1495 2845 4197 6284 7550 8931
0199 1551 3046 4250 6388 7553 9098
0228 1700 3170 4258 6482 7598 9198
0364 1834 3239 4696 6620 7670 9230
0622 2108 3370 4697 6761 7687 9347
0838 2131 3471 4860 6802 7768 9675
0863 2210 3475 4945 6836 7923 9770
1108 2280 3523 5045 6865 8144 9773
1159 2321 3738 5160 6870 8451 9783
1173 2518 3866 5211 6883 8464
1223 2562 3901 5309 6996 8505
1330 2576 4064 5472 7063 8567
1348 2578 4092 5909 7162 8715
1349 2621 4152 6033 7363 8751

DAY - VISHNU SERIES Dr No:240
1st Prize Rs.50000/- 652141
2nd Prize Rs.7000/- 37431
3rd Prize Rs.3500/-
07917 11504 24517 26154 38708
45642 45826 66345 84125 88135
4th Prize Rs.200/-
0153 1681 2057 2071 2109 2137 2319
4879 7338 9195
5th Prize Rs.100/-
1210 1566 3035 3327 5235 6244 7052
7774 7926 9794
6th Prize Rs.50/-
0043 1677 3007 4585 5452 6973 8868
0163 1706 3237 4591 5508 7066 8875
0400 1714 3255 4675 5578 7078 8932
0555 1842 3257 4739 5613 7297 9145
0705 1852 3378 4783 5665 7349 9327
0721 1964 3420 4792 5730 7361 9342
0728 2000 3499 4804 5849 7617 9469
0859 2163 3518 4807 5990 7720 9682
1077 2245 3578 4900 6267 8007 9709
1142 2291 3581 5030 6304 8115 9921
1152 2304 3651 5035 6379 8219
1285 2348 3825 5223 6410 8497
1325 2358 4201 5338 6545 8500
1483 2641 4265 5409 6647 8747
1506 2685 4349 5435 6953 8786

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:22/05/24

SWARNALAXMI SERIES Dr No:240
1st Prize Rs.50000/- 237817
2nd Prize Rs.7000/- 72833
3rd Prize Rs.3500/-
15717 26434 37170 48436 59186
59844 61879 72501 83693 94855
4th Prize Rs.200/-
0602 2302 3896 4613 5345 6334 6386
6819 8873 9197
5th Prize Rs.100/-
0082 0916 1259 2103 2467 6234 6692
7179 8094 9033
6th Prize Rs.50/-
0020 1312 2494 3789 5367 6666 8517
0199 1406 2580 3853 5392 6813 8682
0471 1453 2662 4211 5424 6820 8691
0505 1483 2672 4301 5506 7062 9087
0507 1738 2699 4418 5530 7127 9304
0519 1804 2842 4524 5601 7220 9663
0545 1970 2967 4548 6176 7389 9711
0584 2000 3224 4559 6223 7392 9815
0621 2020 3303 4801 6305 7453 9896
0632 2106 3333 4813 6393 7664 9918
0711 2109 3437 5064 6541 7950
1023 2129 3621 5087 6561 8231
1100 2159 3692 5160 6568 8264
1127 2344 3750 5274 6570 8302
1144 2465 3781 5294 6665 8319

DAY - LION SERIES Dr No:99
1st Prize Rs.50000/- 371534
2nd Prize Rs.7000/- 82315
3rd Prize Rs.3500/-
14148 14657 14866 25396 25641
36315 47569 58131 69392 71858
4th Prize Rs.200/-
2061 2211 2534 2896 3447 4060 5103
6012 7242 8416
5th Prize Rs.100/-
1449 1572 2392 2574 3786 4887 5300
6373 8727 9677
6th Prize Rs.50/-
0066 2183 3445 4596 6485 7858 9395
0298 2221 3467 4734 6517 7921 9401
0315 2240 3568 5352 6542 8101 9478
0537 2255 3603 5410 6595 8122 9547
0570 2280 3761 5560 6896 8325 9670
0665 2548 3766 5736 7010 8379 9689
0876 2770 3976 5895 7099 8509 9706
0972 2788 4009 5944 7236 8548 9917
1045 2883 4064 5957 7316 8634 9942
1518 2940 4089 5986 7332 9038 9974
1692 2999 4100 6271 7465 9064
1741 3098 4137 6302 7566 9118
1971 3108 4407 6316 7614 9186
2063 3212 4526 6361 7692 9317
2124 3265 4529 6431 7782 9348

# తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక హీట్

### 25న ప్రచారం ముగింపు, ఓట్ల వేటలో అభ్యర్థులు బిజీ

### ఉమ్మడి జిల్లాల్లో ప్రధాన పార్టీల నేతల సుడిగాలి పర్యటనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే22:** తెలంగాణ రాష్ట్రంలో వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ మేరకు ప్రధాన పార్టీల అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మూడు ఉమ్మడి (వరంగల్, ఖమ్మం, నల్లగొండ) జిల్లాల్లో ఆయా పార్టీల నాయకులు తమదైన రీతిలో ఓట్లవేట కొనసాగిస్తున్నారు. సన్నాహక సమావేశాలతో అభ్యర్థులు పట్టభద్రులను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు ప్రచార గడువు దగ్గరపడటంతో ఆయా పార్టీల అగ్రనేతలు ఉమ్మడి జిల్లాల్లో పతాక స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. తమ అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ప్రధాన పార్టీలన్నీ అన్ని రకాలుగా దృష్టి సారించాయి. ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో విజయంపై ప్రధాన పార్టీల నేతలు ఎవరికీ వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈనెల 27న పోలింగ్ జరుగున్న నేపథ్యంలో 25న సాయంత్రం 4 గంటల వరకే ప్రచారానికి గడువు మిగిలి ఉంది. అసెంబ్లీలో విజయం సాధించిన కాంగ్రెస్ పట్టభద్రుల ఉప ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అధిక మెజారిటీ సంపాదించుకునేలా పావులు కదుపుతోంది. అందుకోసం క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తోంది. నిరుద్యోగుల కోసమే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న(అలియాస్ చింతపండు నవీన్) పునరుద్ఘాటించారు. ఖమ్మంలో ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను చూసి పట్టభద్రులంతా మద్దతు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న చింతపండు నవీన్‌కు సిపిఎం, సిపిఐ, ప్రొఫెసర్ కోదండరామ్ పార్టీ టిజెఎస్ మద్దతు ప్రకటించాయి. ఒకవైపు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నరేంద్ర మోడీ చెప్పారని, మరోవైపు జీవో 46 తీసుకువచ్చి పేదవర్గాలను అన్యాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ నుంచి ఒ అభ్యర్థి వస్తున్నారని, యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని వస్తున్న కాంగ్రెస్ పార్టీ తరఫున నేను బరిలో నిల్చున్నానని, పట్టబద్రులంతా ఆలోచించి ఓటు వేయాలని, నాకు మద్దతు ఇస్తున్న సిపిఎం, సిపిఐ, ఇతర పార్టీలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు అని ప్రకటించారు.

భారీ మెజారిటీ సాధించేందుకు బిఆర్ఎస్ పావులు కదుపుతోంది. వడ్లకు 500 బోనస్ ఇస్తామని ప్రకటించి, ఇప్పుడు మాట మార్చి రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌కు పట్టభద్రులే తగిన బుద్ధి చెప్పాలని ఖమ్మంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విజ్ఞప్తి చేశారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలంటే ప్రతిపక్షం బలంగా ఉండాలనే, అందుకే పట్టభద్రులంతా ప్రశ్నించే గొంతుకగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ సహా హాలియాలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన, అమలుకు సాధ్యంకానీ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మాయ మాటలు చెప్పే వారిని పెద్దల సభకు పంపవద్దని, విద్యావంతులనే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఆరు గ్యారెంటీలు అని చెప్పి, అరచేతిలో వైకుంఠం చూపించి, మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టారన్నారు. కెసిఆర్ ఆల్‌రెడీ రైతుబంధు ఇస్తున్నారు కదా, కాంగ్రెస్ రూ.15వేలు ఇస్తుందని, కెసిఆర్ లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే, కాంగ్రెస్ 2లక్షల రుణమాఫీ చేస్తుందం అంటూ మాయలో పడ్డారని వ్యాఖ్యానించారు. ఆరు గ్యారంటీల పేరుతో రకరకాల మాయమాటలు చెప్పి, అవి వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారం చేపట్టిందన్నారు. గతంలో ప్రజలు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేసి పట్టభద్రులను అవమాన పరిచిన నాయకుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే స్థానం కోసం పట్టభద్రులను అవమానపరిచారని బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఆరోపించారు. అందుకు బిఆర్ఎస్‌కు గుణపాఠంచెప్పాలన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టు కోకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకే ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 23-05-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి రా.7.23
విశాఖ ఉ.9.14
వర్జ్యం మ.1.23-3.03
దు.ఉ.10.02-10.54, 2) మ.3.15-4.07
శుభసమయం ఉ.7.40-8.30,
సా.5.30-6.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త వ్యక్తులు పరిచయమై మీరు చేపట్టిన కార్యక్రమాలకు గాను ప్రోత్సాహాన్ని ఇస్తారు.

**వృషభం :** అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**కర్కాటకం :** వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**సింహం :** ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ది పొందుతారు. మిత్రుల ద్వారా శుభవార్తలు వింటారు.

**కన్య :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**తుల :** వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:** తొందపాటు నిర్ణయాలు తగదు. ముఖ్యమైన పనులలో సన్నిహితుల సహాయం తీసుకుంటారు.

**ధనుస్సు:** సన్మానాలు, వస్తులాభాలు పొందుతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మకరం :**మిత్రులతో ఏర్పడిన విభేదాలు తీరతాయి. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

**కుంభం :** మిత్రుల ద్వారా విలువైన సమాచారం అందుకుంటారు. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు

**మీనం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. దూరప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోటి, హైదరాబాద్

# రైలు ప్రమాదంపై ఎన్‌డిఆర్ఎఫ్ మాక్‌డ్రిల్



రైలు ప్రమాదంపై మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న దృశ్యం

**గుంతకల్లు రైల్వే, మే 22 ప్రభాతవార్త** : రైలు ప్రమాదం దుర్ఘటన ప్రాథమిక వైద్య సేవల అనంతరం క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రులకు తరలింపు, చికిత్సలు వంటి సహాయక చర్యలు తీసుకోవడంతో అనేక మంది ప్రయాణికుల ప్రాణాలను రక్షించుకోవచ్చు అని నిరూపించారు. రైల్వే ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని గూళ్లపాళెం రైల్వే స్టేషన్ డౌన్ లైన్ రోడ్ నెంబర్ 02లో బుధవారం ఉదయం 7:45 గంటలకు ఘోర రైలు ప్రమాదం జరిగిందని డివిజన్ కేంద్రానికి సమాచారం రావడంతో అప్రమత్తమైన రైల్వే, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు ఎఆర్‌టి, ఎమ్మార్వి, 140 టన్నుల సామర్థ్యంగల భారీ క్రేన్, ప్రత్యేక రైళ్లలో హుటాహుటిన ప్రమాద సంఘటన స్థలానికి చేరుకుని వెనువెంటనే ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారు. రైలుకు సంబంధించిన రెండు బోగీలు పట్టాలు తప్పి ఒకదానిపై మరొకటి ఎక్కడంతో క్షతగాత్రుల సంఖ్య అధికంగా ఉంటుందని రైల్వే ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు పేర్కొన్నాయి. రంగంలో దిగిన బృందాలు స్థానికుల సహాయంతో ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టి బోగీలలో ఇరుక్కుపోయిన క్షతగాత్రులను అతికష్టంపై అత్యాధునిక యాంత్రిక పరికరాలతో ప్రయాణికులను బయటకు తీసి ప్రాథమిక చికిత్స అనంతరం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఇదంతా నిజంగా జరిగిన రైలు ప్రమాదం అనుకుంటే మాత్రం పప్పులో కాలేసినట్టే! రైలు ప్రమాదం సంభవించినప్పుడు రైల్వే, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు సంయుక్తంగా సమన్వయంతో రంగంలోకి దిగి తీసుకోవాల్సిన సహాయక చర్యలపై మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించి రైల్వే, స్థానికులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. డిఆర్ఎం వినీత్‌సింగ్ ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు చంద్రశేఖర్, ముఖేష్‌కుమార్ నగార్, వైపి.సింగ్ సుదర్శన్‌రెడ్డి, అక్కిరెడ్డి మురళీకృష్ణ, మనోజ్, సోమశేఖర్‌నాయుడు, ఎన్‌డిఆర్ఎఫ్ కమాండర్ హరి చంద్ పాండే, బెంగుళూరు విజయవాడలకు చెందిన అధికారులు, సిబ్బంది, సంఘటనా స్థలానికి చేరుకుని రైలు మార్గ పునరుద్ధరణ చర్యలను పర్యవేక్షించగా, అదనపు డిఆర్ఎం.సుధాకర్ విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రం నుంచి పర్యవేక్షించారు.



# చల్లపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట నగ్నంగా బైఠాయించిన ఉన్మాది

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీసు స్టేషన్ ఎదుట శివ అనే మానసిక ఉన్మాది నగ్నంగా కత్తితో హల్‌చల్ చేసాడు. అక్కడ నెత్తురోడ్డుతున్న గాయాలతో స్టేషన్ ఎదుటనే బైఠాయించి బిగ్గరగా కేకలు వేస్తూ హంగామా చేసారు. మామూలు సమయంలోను మానసిక ఉన్మాది వ్యవహరించే శివపై పోలీసులు అనుమానితునిగా రికార్డుల్లో నమోదు చేసారు. ఈ నేపథ్యంలో శివ పట్టణంలోని కోమల నగర్ గుడారాల వద్ద మద్యం మత్తులో మిత్రులతో ఘర్షణ పడ్డాడు. వారిపైకి కత్తి తీసుకుని వెళ్ళాడు. వారంతా అతన్ని చితక బాదారు. కొందరు అతనిపై ఇనుపరాడ్లతో దాడి చేసినట్లు సమాచారం. ఘర్షణలో దెబ్బలు తిని గాయపడ్డ శివ, బట్టలనేవి లేకుండా దిశమొలతో బజారులో కత్తి తిప్పుతూ బికరంగా కేకలు వేసుకుంటూ ప్రజలను భయభ్రాంతులకు చేసాడు. దాంతో ప్రజలు పరుగులు తీసారు. శివ చేష్టలు గమనించిన స్థానికులు కొందరు ఫోన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, వీడియో క్లిప్పింగ్‌లుపెట్టారు. శివను పట్టణంలో ప్రజలు సైకో శివగా పిలుస్తుంటారు. ఈ నేపథ్యంలో శివ చల్లపల్లి పోలీసు స్టేషన్‌కు చేరుకుని, కొద్ది సేపు బిగ్గరగా కేకలు వేసాడు. తరువాత అక్కడ బైఠాయిం చారు. అప్పటికే శివ గురించి సమాచారం ఉన్న పోలీసులు అతన్ని అక్కడ నుంచి లేపి, అంబులెన్స్‌లో ప్రభుత్వాస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈలోపు పోలీసుల ద్వారా సమాచారం అందుకుని శివ తల్లిదండ్రులు అక్కడికి చేరుకున్నారు. వారికి అతన్ని అప్పగించి పోలీసులు వెళ్ళి పోయారు. శివ దీర్ఘకాలం నుంచి ఇదే రీతిలో వ్యవహరిస్తున్నా పోలీసులు స్పందించడంలేదని చల్లపల్లివాసులు అంటున్నారు. ఇటువంటి వారిని అదుపులోకి తీసుకుని మానసిక చికిత్సాలయాలకు తరలించాల్సిన పోలీసులు, చల్లపల్లి స్థానిక పాలనా సంస్థ అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రజలు తప్పుపడుతున్నారు.

# మైనింగ్ అధికారుల పేరుతో ట్రాక్టర్ యజమానులకు బెదిరింపులు!

## - పోలీసులకు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 22, ప్రభాతవార్త :** రైతుల పంట పోలాల్లో మెరక పల్లాలు చేసుకుంటున్న మట్టి తరలింపుపై మైనింగ్ అధికారులమంటూ ఒక ప్రైవేట్ సంస్థకు చెందిన నలుగురు వ్యక్తులు అడ్డుకోవడంతో బుధవారం వివాదం చోటుచేసుకుంది. మైనింగ్ అధికారులమని వచ్చిన సుధాకర ఇన్ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది ఒక్కో ట్రాక్టరుకు రూ.316 సీనరేజ్ చెల్లించాలని లేకపోతే ట్రాక్టర్లను సీజ్ చేస్తామంటూ బెదిరించడంతో ట్రాక్టర్ యజమానులు ఆ నలుగురిని తహసీల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చారు. తహసీలా ్దర్ సుందరరాజు ఇరువర్గాలతో చరి ్చంచారు. ఇరువురిపై కేసు నమోదుకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. దీంతో రెవెన్యూ సిబ్బంది మైనింగ్ అధికారులమంటూ బెదిరింపులకు దిగిన పి.రాజు, జె.రాఘవేంద్ర, జి.అప్పారావు, ఎంవివి రావు పైనా, ఎటువంటి అనుమతులు లేకుండా పోలాల్లో మట్టిని తరలిసు ్తన్న 11 మంది ట్రాక్టర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

# నేటి నుండి పాలిసెట్ అడ్మిషన్ల ప్రక్రియ

## సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి

## జూన్ 7న సీట్ల కేటాయింపు,10న తరగతుల ప్రారంభం

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** పాలిసెట్ 2024 అడ్మిషన్ల ప్రక్రియ మే 23న తేదీ గురువారం నుండి ప్రారంభం అవుతుందని సాంకేతిక విద్యా, శిక్షణా మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ను విడుదల చేయటం జరిగిందన్నారు. విజయవాడ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం పాలిసెట్ ప్రవేశాలకు సంబంధించి విద్యా విషయక సమావేశం నిర్వహించారు. ప్రవేశాలకు సంబంధిత విభిన్న అంశాలను చర్చించిన సమావేశం సంబంధిత ప్రక్రియకు అవసరమైన ప్రణాళికను ఖరారు చేసింది. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ ప్రవేశాలకు సంబంధించిన ఫీజు చెల్లింపు తదితర ఆన్‌లైన్ ప్రక్రియకు మే 24వ తేదీ నుండి జూన్ 2వ తేదీ వరకు పది రోజుల పాటు అవకాశం ఉంటుందన్నారు. ధృవపత్రాల వెరిఫికేషన్ కు మే 27 నుండి జూన్ 3వ తేదీ వరకు ఎనిమిది రోజుల లోపు పూర్తి చేయవలసి ఉందన్నారు. ఐచ్ఛికాల నమోదుకు మే 31వ తేదీ నుండి జూన్ 5వ తేదీ వరకు అవకాశం కల్పించామన్నారు. జూన్ 5వ తేదీ ఐచ్ఛికాల మార్పుకు అవకాశం ఉంటుందని, జూన్ 7వ తేదీన సీట్ల కేటాయింపును పూర్తి చేస్తామని కమీషనర్ వివరించారు. జూన్ పదవతేదీ నుండి 14వ తేదీ వరకు 5 రోజుల లోపు ప్రవేశాలకు ఖరారు అయిన విద్యార్థులు ఆయా పాలిటెక్నిక్‌లలో వ్యక్తిగతంగా, ఆన్‌లైన్ విధానంలోనూ రిపోర్టు చేయవలసి ఉంటుందన్నారు. జూన్ 10వతేదీ నుండే రాష్ట్ర వ్యాప్తంగా తరగతులు ప్రారంభం అవుతాయని నాగరాణి పేర్కొన్నారు.

ర్యాంకు కార్డులను వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చుని, ప్రవేశాల కౌన్సిలింగ్ కు సిద్ధంగా ఉండాలన్నారు. పాలిసెట్ పరీక్షకు మొత్తం 1,42,035 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరుకాగా 87.61 శాతం మేర 1,24,430 మంది అర్హత పొందారు.

బాలికలు 56,464 మంది పరీక్షకు హాజరుకాగా 86.16 శాతం అర్హత గడించారు. సమావేశంలో సాంకేతిక విద్య శాఖ సంయుక్త సంచాలకులు వెల్లగా పద్మారావు, అదనపు కార్యదర్శి ఎస్‌వి.ఆర్ కె.ప్రసాద్, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి కార్యదర్శి రమణబాబు, చీఫ్ క్యాంప్ ఆఫీసర్ విజయకుమార్, ఉపసంచాలకులు విజయ క్యాంప్ ఆఫీసర్ విజయకుమార్, ఉప సంచాలకులు విజయ బాస్కర్, నేషనల్ ఇన్ ఫర్ మేటిక్ సెంటర్ అధికారులు పాల్గొన్నారు.

# నమ్మిన సిద్ధాంతం కోసం పవన్ పోరాటం

## - ప్రజల శ్రేయస్సు కోసం నిస్వార్థ సేవలు

## - అఖిల భారత చిరంజీవి యువత రవణం స్వామినాయుడు



**విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త** జనసేన అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్ నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం చేస్తారని, రాష్ట్ర ప్రజల శేయస్సు కోసం నిర్వార్ధంగా సేవలు చేస్తున్న పవన్‌కళ్యాణ్ అని అఖిల భారత చిరంజీవి యువత రవణం స్వామినాయుడు వెల్లడించారు. చిరంజీవి అభిమానులుగా అఖిల భారత చిరంజీవి యువతగా జనసేన పార్టీ ఉన్నత స్ధితినే ఎన్నడూ కోరుకుంటాం ప్రజల కోసం మీరు పడే కష్టంలో మేము సైతం సైనికులం అంటారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కు మీ బాటలోనే పయనిస్తాం ఏపీ లో ఎన్నికల సందర్భంగా పిఠాపురంలో మావంతుగా మేము చేసిన కృషి ని గుర్తించి అభినందించిన మీ మంచితనానికి నిదర ్శనం అని అన్నారు. ఈప్రయత్నంలో మాకు సహకరించిన నాగబాబు కి జనసేన పార్టీ నాయకులకు రాష్ట్ర చిరంజీవి యువత నాయకులకు మెగా అభిమానులు జనసైనికులు అందరికి ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ అభివృద్ధికి పవన్‌కళ్యాణ్ లక్ష్యసాధనకు నిరంతర సైనికులుగా ఉంటామని మాట ఇచ్చారు.

# రాష్ట్రంలో ఇంకా కొనసాగుతున్న సిట్ దర్యాప్తు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్నికల తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. ఇప్పటికే ప్రాథమిక రిపోర్టు ఇచ్చిన సిట్ ప్రత్యేక దర్యాప్తు బృందం మరింత లోతుగా సత్యాన్వేషణ చేస్తుంది. అల్లరు చెలరేగిన ప్రాంతాల్లోనే దృష్టిపెట్టి. అక్కడే ఉంటూ దర్యాప్తు సాగిస్తోంది. మూడు బృందాలుగా విడిపోయిన సిట్ అధికారులు తిరుపతి, అనంతపురం, పల్నాడు జిల్లాల్లో ఇప్పటికి ఉన్నారు. చాలా వరకు క్షేత్రస్థాయి పర్యటనలు పూర్తి చేశారు. అవసరమైతే మళ్ళీ దాడులు జరిగిన ప్రాంతాలకు వెళ్లే ఆలోచనలో ఉన్నారు. మొత్తం 33 కేసులు నమోదయ్యాయి. మొత్తం 124 మందిని అరెస్ట్ చేశారు. నరసరావు పేట, మాచర్ల పరిధిలో స్థానిక పోలీసు ఒక్కరినీ అరెస్ట్ చేయలేదు. అల్లర్లలో మొత్తం 1370 మందిని నిందితులుగా గుర్తించారు. వీరిలో 1152 మంది పరారీలో ఉన్నట్టు సిట్ గుర్తించింది. తాడిపత్రిలో 636 మంది, పల్నాడు జిల్లాలో 471 మంది, తిరుపతిలో 41 మంది పరారీలో ఉన్నట్లు సిట్ గుర్తించింది. ఆయా జిల్లాల్లో పోలీసులు విచారిస్తున్న తీరుపై సిట్ మరో నివేదిక ఇవ్వనుంది. ఇవాళ మరోసారి తాడిపత్రికి సిట్ బృందం వెళ్లనుంది. పోలింగ్ తర్వాత జరిగిన కేసుల్లో జిల్లాల పోలీసులు విచారిస్తున్న తీరుపై ఆరా తీయనుంది. తాడిపత్రిలో 728 మంది అల్లర్లలో పాల్గొన్నట్లు సిట్ గుర్తించింది. తాడిపత్రిలో 634 మంది పరారీలో ఉండగా.. అందులో 332 మంది నిందితులను గుర్తించాల్సి ఉన్నట్లు నిర్ధారించింది. ఆయా జిల్లాల పోలీసులు కేసులు విచారిస్తున్న తీరుపై సిట్ మరో నివేదిక ఇవ్వనుంది. సిట్ ప్రాథమిక నివేదికను ఏపీ ప్రభుత్వ కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించారు.

# 24 నుంచి టెన్త్ క్లాస్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు నిర్వహించనున్న పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహిస్తున్నారు. మొత్తం 1,61,877 మంది హాజరుకానున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు దేవానందరెడ్డి తెలిపారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు ఉంటాయన్నారు. హాల్ టిక్కెట్లును విద్యార్థులు నేరుగా డౌన్‌లోడ్ చేసుకొనేందుకు వీలుగా వెబ్‌సైట్‌లో ఉంచామని తెలిపారు. ఈ నెల 24,25,27 తేదీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ భాషా సబ్జెక్టులు, 28,29,30,31 తేదీల్లో గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సాంఘికశాస్త్రం పరీక్షలు ఉంటాయని జూన్ 1,3 తేదీల్లో ఓఎస్ఎస్ పేపర్-1,2 నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ పరీక్షలు సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామన్నారు. పరీక్షలు రాసే విద్యార్దులు నిర్దేశిత సమయానికల్లా ముందే ఎగ్జామ్స్ సెంటర్‌కు చేరుకోవాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలోను చూచిరాతకు అవకాశం ఇవ్వకుండా సాంకేతిక నిఘా ఉంటుందన్నారు. పరీక్షా పేపరుకు సంబంధించి కుడా లీక్ కాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షలు ప్రారంభానికి ముందు నుంచి అయిపోయే అంత వరకు ఎగ్జామ్స్ సెంటర్లు దగ్గరలోగాని ఇతర ప్రాంతాల్లోగాని జిరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని ఆదేశించామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచినీరు అందుబాటులో ఉంటుందన్నారు. ఆరోగ్యకార్యకర్తలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# వైభవంగా అనంతలక్ష్మి, సత్యదేవుని వన విహార మహోత్సవం

## - ఆకట్టుకున్న రథోత్సవం - భారీగా తరలివచ్చిన భక్తులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 22, ప్రభాతవార్త :** శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా 5వ రోజు బుధవారం సాయంత్రం స్వామి అమ్మవార్ల వన విహార మహోత్సవం వైదిక బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ప్రధాన ఆలయం నుండి వేద పండితులు మంత్రోచ్చారణలు, మేళ తాళాల మధ్య పల్లకిలో కొండ దిగువున గల ఉద్యానవనం వద్దకు తీసుకువచ్చారు. వీరి వెంటే పెళ్లి పెద్దలైన సీతారాములు కూడా వచ్చారు. ఉద్యాన వనంలో సర్వాంగ సుందరంగా అలంకరించిన వెండి సింహాసనంపై నూతన వధూ వరులైన స్వామి, అమ్మవార్లను ఆశీనులు గావించారు. తొలుత వేద పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, శ్రీ సూక్తం, పురుష సూక్తం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు వన విహార మహోత్సవం గావించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది వేద పండితులు పాల్గొన్నారు.



**ఆకట్టుకున్న సత్యదేవుని రథోత్సవం..** కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా స్వామి అమ్మ వార్లను బుధవారం ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. సుందరంగా సుమారు 1.08 కోట్లు తయారు చేయించి రథంపై స్వామి అమ్మవార్లను ఆసీనులను గావించి తొలిపావంచాల వద ్ద నుండి స్వామి రథోత్సవాన్ని నిర్వహించారు. రథోత్సవాన్ని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కే.రామచంద్ర మోహన్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. సుమారు 35 అడుగుల ఎత్తులో తయారు చేయించిన రథంలో స్వామి అమ్మవార్లను ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. సుందరంగా అలంకరించిన రథంలో స్వామి అమ్మవార్లు దేదీప్యమానంగా భక్తులు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఐ.వి రోహిత్ రమేష్‌బాబు సూపరింటెండెంట్ కృష్ణారావు అకౌంట్ సెక్షన్ ప్రసాద్ , దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



# బైండోవర్ పేరుతో వైఎస్సార్సీ వారిని వేధిస్తున్నారు

## - వైఎస్సార్సీ జిల్లా నేతల ధ్వజం - జిల్లా ఎస్పీని కలిసిన నేతలు

**అనంతపురం, మే 22 ప్రభాతవార్త బ్యూరో** తాడిపత్రి ఘటన ఆధారంగా చేసుకుని జిల్లా అంతట వైసీపీ సానుభూతిపరులను పోలీసులు వేధిస్తున్నారని, తక్షణమే వేధింపులను ఆపాలని వైసీపీ జిల్లా నేతలు డిమాండ్ చేశారు. బుధవారం అనంతపురం జిల్లా ఎస్పీని వైఎస్ఆర్‌సిపి ఎంపి అభ్యర్థి శంకర్ నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థులు వై.విశ్వేశ్వరరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వీరంజినేయులు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు ఉమాపతి తదితరులు కలిశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు వై.విశ్వేశ్వర్‌రెడ్డి, శంకర్‌నారాయణ, ఉమాపతి విలేకరులతో మాట్లాడుతూ.. బైండోవర్ కేసుల పేరుతో వైఎస్ఆర్‌సిపి సానుభూతిపరులను పోలీసులువేస్తున్నారని ధ్వజమెత్తారు. తాడిపర్తిఇ సంఘటనను ఆధారంగా చేసుకుని జిల్లా అంతటా కేసులు సరికాదు. ఈ చర్యల వల్ల కౌంటింగ్ సమయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది అన్నారు. ఎలాంటి నేర చరిత్ర లేని వారిని కూడా పోలీసులు వేదిస్తున్నారు. వెంటనే బైండోవర్లు ఆపివేయాలి, క్షేత్రస్థాయిలో పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలి, కౌంటింగ్ నిష్పక్షపాతంగా జరిగేందుకు కృషి చేయాలి, గ్రామాల్లో కూడా సంప్రదాయబద్ధంగా జరిగే ఉత్సవాలపై కూడా ఆంక్షలు పెడుతున్నారు. ఈ చర్యల వల్ల ప్రజల్లో పలు అనుమానాలు తలెత్తే అవకాశం ఉంది. వెంటనే ఈ చర్యలు ఆపాలి, అని జిల్లా ఎస్పీ గౌతమిశాలిని అనంతపురం ఎంపి అభ్యర్థి శంకర్‌నారాయణ, ఉరవకొండ, రాప్తాడు, శింగనమల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు వై.విశ్వేశ్వర్‌రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వీరాంజిజనేయులు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు ఉమాపతి తదితరులు విజ్ఞప్తి చేశారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా వసంతమండపంలో నృసింహపూజ



**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖ మాసంలో నృసింహస్వామి జయంతి సందర్భంగా బుధవారం తిరుమలలోని వసంత మండపంలో నృసింహపూజ వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మలయప్ప స్వామిని నృసింహస్వామి అలం కారంలో కొలువుదీర్చి సింహవాహనంపై వేం చేపుచేశారు. సుదర్శన చక్రం, నరసింహుని ప్రతిమను ఏర్పాటు చేశారు. అభిముఖంగా నరసింహస్వామి ప్రతిమలను ఆశీనులను చేశారు. పూజలో భాగంగా ఆలయ అర్చకులు, వేదపండితులు 108సార్లు నృసింహ మంత్రా న్ని, నృసింహ అష్టోత్తర శతనామావళి, సుద ర్శన మంత్రాన్ని 24సార్లు పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద విజ్ఞాన పీఠం పండితులు, అధికారులు పాల్గొన్నారు.

# వెంగమాంబ జీవితం ఆధ్యాత్మికం

## - జయంతి వేడుకల్లో పుష్పాంజలి



**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి, తరిగొండ వెంగమాంబపై గొప్ప రచనలు చేసిన తరిగొండ వెంగమాంబ జీవితం ఆధ్యాత్మికమని పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం వెంగమాంబ జయంతి పురస్కరించుకుని తిరుమలలోని వెంగమాంబ బృందావనంలో ఆమె విగ్రహానికి అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టిటిడి వెంగమాంబ ప్రాజెక్టు సంచాలకుడు భూమన సుబ్రమణ్యంరెడ్డి, టిటిడి ఆస్థాన విద్వాంసుడు డాక్టర్ బాలకృష్ణప్రసాద్, అన్నమాచార్య ప్రాజెక్టు గాయని బుల్లెమ్మ, అన్నప్రసాదం కేటరింగ్ అదికారి జిఎల్ఎన్ శాస్త్రి, వెంగమాంబ వంశీకులు పాల్గొన్నారు.

# ఎబి వెంకటేశ్వరరావుకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ప్రభుత్వం

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావును రెండోసారి సస్పెండ్ చేస్తూ ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపడుతూ క్యాట్ ఇటీవల ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైకోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేసారు. దీనిపై హైకోర్టు గురువారం విచారణ నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తన పిటిషన్‌లో హైదరాబాద్‌లోని కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వాలని కోరారు. ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు, డీజీపీ, కేంద్ర హోంశాఖ కార్యదర్శిని వ్యాజ్యంలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. వేసవి సెలవుల ప్రత్యేక ధర్మాసనం ఈనెల 23న ఈ వ్యాజ్యంపై విచారించనుంది. తనను సస్పెండ్ చేస్తూ ఏపీ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై ఏబీ వెంకటేశ్వరరావు క్యాట్‌ను ఆశ్రయించిన విషయం తెలిసిందే. విచారించిన క్యాట్..ఒకే అభియోగంపై రెండు సార్లు సస్పెండ్ చేయడం చెల్లదని తేల్చిచెప్పింది.

సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ తక్షణం బాధ్యతలు అప్పగించాలని, వేతన బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. జగన్ సర్కారుకు క్యాట్ తీర్పు మింగుడు పడకపోవడంతో తాజాగా హైకోర్టులో వ్యాజ్యం వేసింది. సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంలో క్యాట్ పొరపడిందని అఫిడవిట్లో పేర్కొంది. ఆయన్ను పునర్నియమిస్తే దిగువ కోర్టులో విచారణపై ప్రభావం చూపుతుందని ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో తమ వ్యాజ్యంపై అత్యవసరంగా విచారించాలని కోరింది.

# చిన్న కేసుకే అరెస్టు చేస్తారా?

## - కోర్టు హాలులోనే గొంతు కోసుకున్న ల్యాప్‌ట్యాప్ దొంగ

## - నేరం చేసి, తిరిగి బెదిరింపులు - విశాఖ కేజీహెచ్‌లో చికిత్స



**విశాఖపట్నం,(క్రైమ్), మే 22, ప్రభాతవార్త** దొంగలు తెలివి మీరుతున్నారు. పోలీసుల్ని బెదిరించడం ఆత ్మహత్యలకు ప్రయతి ్నచడం వంటి చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ల్యాప్‌టాప్ చోరీ చేసిన ఓ దొ ంగను గాజువాక నేర విభాగం పోలీసులు అరెస్టు చేయగా మంగళవారం కోర్టు హాల్‌లోనే స్టేషనరీ బ్లేడ్‌తో గొంతుకోసుకునే ప్రయత్నం చేశాడు. వివరాలిలా ఉన్నాయి. కొత్తవలస దరి మంగళపాలేనికి చెందిన దేశభక్తుల సాయి (20)పై గతంలో దువ్వాడ గాజువాక పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడెనిమిది కేసులు పెండింగ్ లో ఉన్నాయి హత్యాయత్నానికి పాల్పడిన కేసులోనూ నిందితుడిగా ఉన్నారు. ఓ ల్యాప్‌ట్యాప్ చోరీ చేసిన కేసులో గాజువాక నేర విభాగ పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి మంగళవారం గాజువాక కోర్టుకు తరలించారు. అయితే తనను ఈ చిన్న కేసులోనే అరెస్టు చేశారని ఎక్కడ కోసుకుంటే ఏమవుతుందో తనకు తెలుసునంటూ కోర్టు హాల్‌లోనే హల్ చల్ చేశారు. తన వెంట తెచ్చుకున్న తప్పుపట్టిన ఓ స్టేషనరీ బ్లేడ్‌తో గొంతు కోసుకున్నాడు తీవ్ర రక్తస్రావం కావడంతో న్యాయమూర్తిఈ ఆదేశాలతో సదురు సాయిని హుటాహుటిన పోలీసులు కేజీహెచ్ కు తరలించారు ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఆయన పరిస్థితి ప్రస్తుతం బానే ఉందని వైద్య లు తెలిపారు. సాయి వ్యక్తిత్వం తెలిసిన ఆయన కుటుంబీకులు మంగళవారం నాటి సంఘటన తెలిసినా విశాఖ రాలేదు ఇటీవల కూడా విశాఖ లో ఇలాంటి సంఘటనలు తెలిసిన విశాఖ రాలే దు ఇటీవల కూడా విశాఖలో ఇలాంటి సం ఘటనలు జరిగాయి. పోలీసులపైనే దాడులకు తెగ బడుతున్న ఉదంతాలెన్నో ఉన్నాయి నిందితుడే అయినప్పటికీ సాయి పోలీసుల్ని ఇలా బెదిరిచాడని తెలిసింది పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


భారత్ డైనమిక్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
రక్షణ మంత్రిత్వ శాఖ
గచ్చిబౌలి, హైదరాబాద్-500032

Ref: BDI/CC/OT/GT/01/2024-25 తేది: 23.05.2024

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
దేశీయ పోటా పోటీ బిడ్డింగ్‌కు ఆహ్వానం

| క్ర.సం. | టెండర్ ID | వివరణ | అంచనా రూ.లలో |
| --- | --- | --- | --- |
| 1 | 65780 | [illegible] | 164.085 లక్షలు |

https://bdltenders.abcprocure.com

http://172.25.1.64/bdldesign/login.php

అదనపు జనరల్ మేనేజర్ (Corp Comm)

వార్త

విజయం సాధించగలమనే విశ్వాసం ఉన్నవాళ్లు విజయం సాధించి తీరుతారు.

-డబ్ల్యు. ఎమర్సన్

# 'మత్తు'ను ఉపేక్షిస్తే ఉపద్రవమే

చేయబోయే పనిని గుర్చి తెలుసుకోవడం వివేకం. ఎలాచేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. మానవజాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మారాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేయాలనేది పాలకులతోసహా అందరి ధ్యేయమే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తుందని, దానిని సమిష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు పదే పదే చెబుతున్నారు. దీనిని ఎలా నిరోధించాలో కూడా తెలియంది ఏమీకాదు. కానీ ఆ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా భావి భారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసి పోరులో చతికిలపడిపోతున్నారు. ఒక్కతెలుగు రాష్ట్రాల్లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ మత్తు సామ్రాజ్యం విస్తరించిపోతున్నది. గత ఐదేళ్లుగా పరిశీలిస్తే వేలాదికోట్ల రూపాయల విలువైన మత్తుమందు పట్టుబడుతూనే ఉన్నది. ఈ మత్తు వ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభమైందికాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అంతకంతకు పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా హెరాయిన్ వాడకం దాదాపు రెండువేల టన్నులకు మించింది అంటే పరిస్థితి ఏస్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. భారత్ మత్తుపదార్థాలకు అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటి ఎనభై లక్షల మంది మైనర్లు మత్తుపదార్థాలకు అలవాటు పడినట్లు కేంద్ర అధ్యయనంలోనే బయటపడింది. కోర్టు ఆదేశాల మేరకుదేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో పదహారుకోట్ల మంది మద్యానికి అలవాటుపడితే మూడు కోట్ల పదిలక్షల మందికిపైగా గంజాయి తాగుతున్నారని, మరో రెండుకోట్ల అరవై లక్షలమంది డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని ఆ నివేదిక బట్టబయలు చేసింది. హుక్కా కేంద్రాలు, రెస్టారెంట్లలో కూడా ప్రయాణ ప్రాంగణాలు, నగర శివార్లలోని పారిశ్రామికవాడల దాకా వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీనిని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలుఅంతగా సఫలీకృతంకావడం లేదు. మొన్న ఆదివారం ఉదయం తెల్లవారుజామున బెంగళూరులో ఒక ఫామ్‌హౌస్‌పై పోలీసులు జరిపినదాడుల్లో పెద్దఎత్తున మత్తుమందులతో పాటు వందమందికిపైగా యువతీయువకులు పట్టుబడ్డారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు బెంగళూరులో నిర్వహించుకున్న రేవ్ పార్టీ అర్ధరాత్రి పన్నెండు గంటలకు మించిజరుగుతుండడం, విపరీతమైన శబ్దాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లడంతో సమీపంలో ఉన్న కాలనీ వాసులు పోలీసులకు సమాచారం అందించడంతోఆకస్మిక దాడులు చేసిపట్టుకున్నారు. దాంట్లో కొందరు ప్రముఖులు కూడా ఉన్నట్లు చెబుతున్నారు. ఆ రేవ్‌పార్టీలో ప్రవేశానికి యాభై లక్షల రూపాయలుగా నిర్ణయించారంటే పరిస్థితి ఏస్థాయిలో ఉందో అర్థంచేసుకోవచ్చు. హైదరాబాద్ నగర శివారులలో కూడా ఇలాంటిపార్టీలు అప్పుడప్పుడు జరుగుతున్నాయి. కొన్ని పోలీసుల దృష్టికి కూడా రావడంతో దాడులుచేస్తున్నారు. ఈ రేవ్‌పార్టీలు కానీ, డ్రగ్స్ సరఫరా, వినియోగం సంబంధించి అనేక కేసులు నమోదవుతున్నా న్యాయస్థానాల్లో అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. ఇందుకుకారణం విచారణలో జరుగుతున్నజాప్యం, దర్యాప్తు అధికారులు సమర్థవంతంగా వ్యవహరించకపోవడం, తిరుగులేని సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానం ముందు రుజువు చేయలేకపోవడంతో అనేక కేసులు వీగిపోతున్నాయి. ఇక్కడేకాదు దేశవ్యాప్తంగా డ్రగ్స్‌కు సంబంధించిన చాలా కేసుల్లో దర్యాప్తు అధికారులు సాక్ష్యాలు సేకరించి న్యాయస్థానాల ముందు రుజువు చేయడంలో విఫలమవుతున్నారు. గత ఐదేళ్లలో డ్రగ్స్‌కు సంబంధించిన కేసులను పరిశీలిస్తే ఐదారు శాతంకూడా శిక్షలు పడలేదని స్పష్టమవుతుంది. కేసులు నమోదు చేసేటప్పుడు ఉన్నశ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తులోనూ, సాక్ష్యాల సేకరణలోనూ న్యాయస్థానాల ముందు రుజువుచేయడంలోనూ అధికారులలో ఉండడంలేదనే వాదన తోసిపుచ్చలేం. యువతను నిర్వీర్యం చేసిజాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తు మందులను నిర్మూలించేందుకు ఎన్నో దేశాలు పకడ్బందీ వ్యూహాలతో, పదునైన చట్టాలతో ముందుకువెళ్తున్నాయి. చైనా, వియత్నాం, థాయిలాండ్, సౌదీఅరేబియా, కాంబోడియా, ఇండోనేషియా, ఉత్తరకొరియా తదితర దేశాలు మత్తుమందుల నేరాల్లో మరణశిక్షలు వేయడానికి వెనుకాడడంలేదు. ఫిలిప్పీన్స్‌లో ఆ పాలకులు మరో అడుగు ముందుకు వేసి మత్తుమందుల వ్యాపారంలో భాగస్వాములైన వందలాది మందిని కాల్చిచంపింది. అమెరికా లాంటి దేశాలు మత్తుమందులకు నియంత్రణ, నిరోధం అమలు చేసేందుకు యేటా వేలాది కోట్లు ఖర్చుపెడుతున్నాయి. ఇలా ఎన్నోదేశాలు రకరకాల వ్యూహాలతో మత్తుపైయుద్ధాన్నే ప్రకటిస్తుంటే మనదేశంలో ఏదోనామమాత్రపు కేసులతో చేతులు దులుపుకుంటున్నారు. ఫలితంగా మత్తు వ్యాపారం ఊహించనిరీతిలో పెరిగిపోతున్నది. ఇక తెలుగు రాష్ట్రాల్లో గంజాయి సాగు, వినియోగం విస్తరిస్తున్నట్లు సమాచారం. క్వింటాల కొద్దీ గంజాయి పట్టుబడుతూనే ఉంది. మొత్తంమీద మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఇటీవలకాలంలో మత్తు మందులతో తయారుచేసిన చాక్లెట్లనుపసిపిల్లలకు అమ్ముతూ పట్టుబడ్డారు. ఆ చాక్లెట్లు తిన్న పిల్లలు వెకిలి వింత చేష్టలతో వ్యవహరిస్తుండడంతో ఉపాధ్యాయులుపోలీసుల దృష్టికి తీసుకువెళ్లడంతో ఇది బయటపడింది. ఉగ్రవాదులకు కూడా ఈవ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందని పోలీసు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. జాతి భవిష్యత్తునే తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది.

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.



సోక్రటీస్

ఎవరూ నీకు ప్రావీణ్యాన్ని సంపాదించి పెట్టలేరు. నీకై నీవే దాన్ని సంపాదించుకోవాలి.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### కౌలు రైతులను ఆదుకోవాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయం చేసేవారిలో 70 శాతంపైగా కౌలు రైతులేఉన్నారు. వీరురుణాలు పొందడానికి సాగు హక్కు పత్రం అర్హత కల్పిస్తుంది. అయితే ఇది పేరుకు మాత్రమే పరిమితమైంది. వాస్తవ భూ హక్కు ఉన్న రైతులు ఎవరూ దీనిని ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ఈ చట్టం వచ్చి మూడేళ్లు అవుతున్నా ఫలితం లేకుండాపోయింది. నోటిమాటతో పొలం తీసుకుని పంట సాగుచేయడం, అనుకున్న విధంగా ముందుగానే యజమానులకు కొంతఏకమొత్తంగా మరికొందరు రెండు దఫాలుగా సొమ్ము చెల్లించడం రివాజుగా వస్తోంది. దీంతో క్షేత్రస్థాయిలో ఈ పథకం కౌలురైతులను ఆదుకోలేకపోయింది. పాలకులు సైతం దీనిపై దృష్టి సారించకపోవడంతో ప్రకటనలకే పరిమితమైంది. వేరే దారిలేక కౌలు రైతులు ప్రైవేట్ వ్యాపారులవద్ద అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నారు. పంట రుణాల జారీకీ ఈ క్రాప్ నమోదు సైతం అడ్డంకిగా మారింది.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

### మార్పు వచ్చేదెన్నడు

అవినీతి నిరోధక శాఖకు చిక్కుతున్న అవినీతి అధికారులు ఎందరో. చేపనీళ్లు తాగడం, ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకోవడం చూడలేము అన్నారు పూర్వకాలంలో చాణుక్యుడు. అవినీతిని ప్రసవించుతుంది. శిక్షమినహాయింపు సంస్కృతిని పెంచుతుంది. తెలంగాణ రాష్ట్రంలో కొత్తప్రభుత్వం ఏర్పాటు అయినాక కూడా చేతులుతడపందే ప్రభుత్వ కార్యాలయాల్లో పని అయ్యే పరిస్థితులు లేవు. అణువు, అణువునా అవినీతి విశ్వవ్యాప్తమైంది. మనదేశంలో, రాష్ట్రంలో ఎయిడ్స్ మహమ్మారి కన్నా అవినీతి మహమ్మారి వేగంగా విస్తరించింది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రోత్సాహం కల్పించాలి

అంతరిక్షంలోకి వెళ్లి తొలి భారతీయ పర్యాటకుడిగా మన తెలుగు వాడు గోపీచంద్ తోటకూర రోదసీ ప్రయాణం విజయవంతం కావడంయావత్ మనదేశ యువతకు గర్వ కారణం. మనదేశపు భవిష్యత్ అభివృద్ధి మనం చేసే స్పేస్ ప్రయోగాలపై ఆధారపడి ఉందన్నది నిజం. ఇస్రో, డిఆర్‌డిఓ, బార్క్ వంటి మన దేశ సంస్థలు, మన ఇంజినీర్లు, శాస్త్రజ్ఞులు ఆ దిశగా చాలా శ్రమిస్తున్నారు.

-పి.అరుణ్ కుమార్, నాగర్ కర్నూల్

### వైద్యమూ, వాణిజ్యమూ

వైద్యసేవల్ని వినియోగదారుల రక్షణ చట్టం పరిధిలోకి తీసుకు వచ్చిన 1995సంవత్సరపుతీర్పుపై పునరాలోచించాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడడం ఒక మంచి పరిణామం. ఇప్పటికే న్యాయసేవల్ని ఈచట్టంపరిధి నుండిమినహాయిస్తూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పింది. వైద్యం, వ్యాపార గుణాన్ని సంతరించుకోవడం నేటి నిజం. అలాఅని ఆ పవిత్ర వృత్తిని పూర్తిగా వ్యాపారంగా లెక్కకట్టడంతప్పు. అలాచేయడం వల్ల అంతిమంగా ప్రజలకు జరిగే నష్టమే ఎక్కువ. వైద్యుడికి, రోగికి ఉన్న సంబంధం ఉండాల్సిన సంబంధం అమ్మకందారుకీ, కొనుగోలు దారుకీ ఉన్న సంబంధం కాదు. దాన్ని కేవలం లాభనష్టాల కోణంలో నిర్వచించలేం. అదినమ్మకంతో, గౌరవంతో ముడిపడి ఉంటుంది. వినియోగదారుల రక్షణచట్టంపరిధిలోకి వైద్యసేవల్ని తీసుకురావడంవల్ల ఆ సేవలు ఖరీదుగా మారాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### భద్రతలో కంపెనీలు విఫలం

నిజమే దేశంలో అసంఘటిత రంగంలో ఉన్న వారి వాటా 90 శాతం అయితే వారికి కనీసం సామాజిక భద్రత కూడా లేదు. మరి దేశంలో గిగ్ ఎకానమీలో పనిచేసేవారి శాతం విపరీతంగా పెరుగుతున్నవారికి కనీసఅవసర భద్రత కల్పించడంలో ఆయా కంపెనీలువిఫలం అవుతున్నాయి. ఇప్పటికీ దేశంలో పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న వారి వాటా 14 శాతం మాత్రమే. ఏ దేశమైన అభివృద్ధి చెందడానికి మూలం వ్యవసాయంతో మిళితమైన పారిశ్రామిక రంగం కీలకం కానీ భారత్‌సేవల రంగం నుండిఎదుగుతోంది. కాబట్టే పౌరుల నిజఆదాయాలు పెరగడం లేదు. చాలా మంది ఆర్థికవేత్తలు వ్యవసాయ రంగం నుండి మళ్లినప్పుడే అసలైన వృద్ధి అనిరాస్తున్నారూ కానీ ప్రాథమికమైన ఇన్పుట్ లేకుండా రంగాల మనుగడ ఎలా సాధ్యం.

–భారత అవినాష్, జనగామ

### తగ్గుతున్న హిందువుల సంఖ్య

హిందువుల సంఖ్య ప్రతి యేడాది గణనీయంగా తగ్గుతోంది. దీనికి కారణం మత మార్పిడిలే. పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, ఇలా చాలా కారణాలవల్ల హిందువులు మతం మార్చుకుంటున్నారు. మిషనరీలు కాలేజీలు లాంటివి స్థాపించి 'సేవ' ముసుగులో మతం మార్పిడులు చేస్తున్నారు. అలాగే హిందూ మతంగురించి ప్రచారం జోరుగాసాగుతున్నా, ప్రభావం లేదు.

-శశిధర్, విశాఖజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయం కొత్త పుంతలు

**డ్రోన్‌లు నేల నాణ్యత, తేమ, పోషక స్థాయిలపై డేటాను అందించగలవు. క్రాప్ సర్వేయింగ్, మ్యాపింగ్, స్ప్రేయింగ్ వంటి ప్రస్తుతం చేతితో చేసే అనేక పనులను డ్రోన్‌లు ఆటోమేట్ చేయగలవు. దీనివల్ల రైతులకు కూలీల ఖర్చు ఆదా అవుతుంది. మరింత సమర్థవంతమైన పంటచల్లడం సాంప్రదాయ పద్ధతుల కంటే డ్రోన్‌లను ఉపయోగించి పురుగుమందులు ఎరువులను మరింత సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చు. ఇది రైతుల సమయాన్ని డబ్బును ఆదాచేస్తుంది. ఇది పంట ఉత్పత్తి పర్యావరణ ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది. ఏటవాలులు లేదా అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు వంటి మానవులకు కష్టమైన లేదా ప్రమాదకరమైన ప్రాంతాలను చేరుకోవడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు.**

డి.జె.మోహన్‌రావు

భారతదేశం ప్రధానంగా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ. మెజారిటీ గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయమే ప్రధాన ఆదాయ వనరు. సుమారు 77 శాతం ప్రజానీకం వ్యవసాయం, దాని అనుబంధ రంగాల ద్వారా ఉపాధి పొందుతున్నారు. దేశ ఆర్థికవ్యవస్థ స్థూల జాతీయోత్పత్తిలో దాదాపు 17.5శాతం వ్యవసాయ రంగం ద్వారా సమకూరుతుంది. ప్రస్తుతం ఈ రంగం ఉత్పాదకతలో క్షీణత, వాతావరణ అనుకూలత, వ్యవసాయ కూలీల సంఖ్య తగ్గడం, అధిక రసాయన మందుల వాడకం, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు లేమి లాంటి సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ సవాళ్లను అధునాతన సాంకేతికతల సహాయంతో పరిష్కరించవచ్చు. ఫిక్స్‌డ్ వింగ్‌డ్రోన్‌లు పెద్దఎత్తున వ్యవసాయ కార్యకలాపాలకు బాగా సరిపోతాయి. అవి ఒకే పరికరంలో విస్తృతమైన ప్రాంతాలను సమర్థవంతంగా కవర్ చేస్తాయి. విస్తారమైన వ్యవసాయ భూములను సర్వే చేయడానికి వాటిని అనువైనవిగా చేస్తాయి. వ్యవసాయంలో డ్రోన్లు ఉపయోగించడం వలన సామాజికంగా, ఆర్థికపరంగా స్థిరమైన వ్యవసాయానికి దోహదం చేస్తుంది. డ్రోన్లు టెక్నాలజీతో నేల విశ్లేషణ చేసి ఎటువంటి వ్యవసాయ రసాయనాలు వాడాలో తెలుసుకోవచ్చు. డ్రోన్లు నష్టం లేదా మునిగిపోయే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటి అవసరాలను పర్యవేక్షించడానికి దోహదం చేస్తాయి. నీటిపారుదల పద్ధతులను ఆప్టిమైజ్ చేయడానికి, నీటి వనరుల సమర్థవంతమైన వినియోగాన్ని నిర్ధారించడానికి ఈ సమాచారం కీలకం. సరైన నీటిపారుదల నిర్వహణ పద్ధతులు అవలంబించి పంట పర్యవేక్షణచేసి పంట ఆరోగ్యాన్ని అంచనావేయవచ్చు. పశువుల పర్యవేక్షణ, విపత్తు నిర్వహణ, జియో, ఫెన్సింగ్, పంట బయోమాస్, నష్టం అంచనా, మిడతల నియంత్రణ మొదలగు పనులను చేయొచ్చు. రైతుల సమయం, శ్రమ, నీరు ఖర్చులను తగ్గిస్తుంది. వివిధ రసాయన ప్రభావాల నుండి రైతులను రక్షిస్తుంది. మెరుగైన సామర్థ్యం కలిగిన డ్రోన్‌లు భూమిలోని పెద్ద పంట పొలాలను త్వరగా, సమర్థవంతంగా కవర్ చేస్తాయి. తద్వారా రైతులు డేటాను సేకరించడానికి, పంటలను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది. ఇది సమస్యలను ముందుగానే గుర్తించడంలో సహాయపడుతుంది. ఏదైనా వృక్ష సంపద లేదా, పంట, కలుపు మొక్కలు, అంటువ్యాధులు, తెగుళ్ల వల్ల కలిగే పొలాల ప్రాంతాలలో వాస్తవ పరిస్థితిని అంచనా వేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఈ అంచనా ఆధారంగా ఈ ముట్టడిని ఎదుర్కోవడానికి అవసరమైన రసాయనాలను ఎంత పరిణామంలో ఉపయోగించాలో తెలుసుకోవడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుంది. దీనికి అయ్యేఖర్చును తగ్గించుకోవచ్చు. డ్రోన్‌లు నేల నాణ్యత, తేమ, పోషక స్థాయిలపై డేటాను అందించగలవు. క్రాప్ సర్వేయింగ్, మ్యాపింగ్, స్ప్రేయింగ్ వంటి ప్రస్తుతం చేతితో చేసే అనేక పనులను డ్రోన్‌లు ఆటోమేట్ చేయగలవు. దీనివల్ల రైతులకు కూలీల ఖర్చు ఆదా అవుతుంది. మరింత సమర్థవంతమైన పంటచల్లడం సాంప్రదాయ పద్ధతుల కంటే డ్రోన్‌లను ఉపయోగించి పురుగుమందులు ఎరువులను మరింత సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చు. ఇది రైతుల సమయాన్ని డబ్బును ఆదాచేస్తుంది. ఇది పంట ఉత్పత్తి పర్యావరణ ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది. ఏటవాలులులేదా అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు వంటి మానవులకు కష్టమైన లేదా ప్రమాదకరమైన ప్రాంతాలను చేరుకోవడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది ప్రమాదాలు, గాయాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. నానోయూరియా, నానో డిఎస్‌పిలను పిచికారీ చేయడానికి కూడా డ్రోన్‌లను



ఉపయోగించవచ్చు. ఇవి కొత్త రకాలైన ఎరువులు, సాంప్రదాయక వాటికంటే మరింత ప్రభావవంతమైన, పర్యావరణ అనుకూలమైనవి. ఈ ఎరువులు పంట ఉత్పాదకతను ఎనిమిది శాతం నుండి 25 శాతం పెంచుతాయి. పర్యావరణ ప్రభావాన్ని 50-70 శాతం తగ్గిస్తాయి. మాన్యువల్ కార్మికుల అవసరాన్ని తగ్గించడం, పురుగుమందులు ఇతర రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తాయి. పురుగుమందులు, ఎరువులు ఇతర రసాయనాలను పంటలపై కచ్చితమైన సమర్థవంతమైన పద్ధతిలో పిచికారీ చేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది వనరుల వృధాను తగ్గించడానికి, రైతులను పర్యావరణాన్ని హానికరమైన రసాయనాల నుండి కాపాడడానికి సహాయపడుతుంది. డ్రోన్‌లు వృక్షసంపద సూచికల గణనను ఎనేబుల్ చేస్తాయి. ఆకు విస్తీర్ణం, క్రమరాహిత్యాలను గుర్తించడం, చికిత్స సమర్థత, ముట్టడి, ఫినాలజీపై సమాచారాన్ని అందిస్తాయి. ఈ డేటా రైతులకు ప్రత్యేక శ్రద్ధ లేదా చికిత్స అవసరమయ్యే ప్రాంతాలను గుర్తించడంలో సహాయపడుతుంది. పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా అనుకూలమైన రీతిలోరవాణా చేయడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. దీనివల్ల పంట కోత అనంతర నష్టాలను తగ్గించి రైతుల లాభాలను పెంచవచ్చు. విత్తనాలు, మొక్కలు, ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి, రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. డ్రోన్లు అధిక రిజల్యూషన్ చిత్రాలు, డేటాను క్యాప్చర్ చేయగలవు. రైతులకు వారి పంటల వివరణాత్మక వీక్షణను అందిస్తాయి. డ్రోన్‌లను వ్యవసాయ సరిహద్దులను మ్యాప్ చేయడానికి భూమి రికార్డులను డిజిటలైజ్ చేయడానికి కూడా ఉపయోగించవచ్చు. ఇది భూ వివాదాలను పరిష్కరించడానికి, భూమి హక్కుల భద్రతను నిర్ధారించడానికి సహాయపడుతుంది. డ్రోన్‌లు పంటల నాణ్యత, పరిమాణాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించగలవు. కూలీలు లభ్యత లేక అధిక వ్యయం, పొలంలో రసాయనాలు వేసేటప్పుడు వాటితో తాకడంవల్ల వచ్చే ఆరోగ్యసమస్యలు, పురుగులు లేదా జంతువులు కాటువంటి అనేక సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంలో డ్రోన్లు హరిత సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలతో కలిపి ఈ ఇబ్బందులను నివారించడంలో రైతులకు సహాయపడతాయి. పంట ఆరోగ్యం, పెరుగుదల, దిగుబడిపై సమాచారాన్ని అందించగలవు. ఇది రైతుల సమస్యలను ముందుగానే గుర్తించి, తదనుగుణంగా దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు సహాయపడుతుంది. ఫిక్కీ నివేదిక ప్రకారం డ్రోన్ పరిశ్రమ 2030 నాటికి భారతదేశ ఉత్పాదక సామర్థ్యాన్ని సుమారు 50 బిలియన్ల డాలర్లకు మెరుగుపరుస్తుంది. ఐదులక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించగలదు. డ్రోన్‌లు పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా సౌకర్యవంతంగా రవాణా చేయడానికి ఉపయోగించవచ్చు. ఇది పంట తర్వాత నష్టాలను తగ్గించడానికి, రైతుల లాభాలను పెంచడానికి సహాయ పడుతుంది. విత్తనాలు, మొక్కలు, ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. డ్రోన్లు రైతులకు అనేక ప్రయోజనాలను అందచేస్తుండగా, ఈ సాంకేతికతను అవలంభించకుండా నిరోధించే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డ్రోన్‌ల వాడకం వల్ల మానవ శ్రమ అవసరాన్ని తగ్గిస్తుందని, తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని చాలామంది రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇది డ్రోన్‌లను స్వీకరించడానికి రైతులలో ప్రతిఘటనను, విముఖతను సృష్టించవచ్చు. డ్రోన్ సాంకేతికత, సామర్థ్యాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటే భారతదేశంలోని లక్షలాదిమంది రైతులు వ్యవసాయరంగాన్ని, జీవితాన్ని ఇవి మారుస్తాయి. కేంద్రప్రభుత్వం కిసాన్‌డ్రోన్ పథకాన్ని అమలు చేస్తుంది. కృషి విజ్ఞాన కేంద్రాలు, ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లు, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాల కోసం డ్రోన్లు సబ్సిడీపై అందించనున్నారు. వ్యక్తిగత ఉపయోగం కోసం కొనుగోలు చేసినప్పుడు డ్రోన్‌ధరలో 40 శాతం నుండి 50శాతం వరకు సబ్సిడీ పొందవచ్చు. ●

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న పొగాకు

బుగ్గన మధుసూదన రెడ్డి

ప్రపంచ మానవాళికి పెనశాపంగా పరిణమించిన ఈ పొగాకు వాడకం మూలాన ప్రపంచవ్యాప్తంగా యేటా 80 లక్షల మంది మరణించడమేకాదు, వీరిలో 12 లక్షల మంది పరోక్ష ధూమపానం వల్ల కూడా మృత్యువాత పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు తెలియచేయడంతో వీటి వాడకం ఎంతటి ప్రమాద ఘంటికాలు మ్రోగిస్తున్నాయో మనం ఇట్టే ఊహించవచ్చు. మానవాళికి ఇంతటి తీవ్ర నష్టాన్ని భరించలేని నొప్పిని కలుగచేస్తున్న ఈ పొగాకు వాడకానికి కళ్లెం వేయడానికి 1968లో జరిగిన సమావేశంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం మే 31 తేదీని పొగాకు వ్యతిరేక దినంగా జరుపుకోవాలని నిర్ణయించడం, తద్వారా పొగాకు వాడకం మానవాళికి ఎంతటి నాశనాన్ని కలుగచేస్తుందో తెలియచేసే ఒక హెచ్చరికను తెలియచేయడం ఎంతైనా హర్షణీయం. ముఖ్యంగా ప్రపంచ మానవాళి విలువైన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపి వేస్తున్న ఈ పొగాకు విష వాయువులో భాగమైన హుక్కా, చుట్టా, బీడీ, సిగరెట్, ఖైనీ వాడకం మూలాన అవి మన ఆరోగ్యంపై పలు విధాలా దుష్పరిణామాలు చూపుతుండడం అత్యంత ఆందోళనకరమైన విషయం. ఈ పొగాకు వల్ల పొగాకు తాగేవారితో పాటు వారి పక్కన ఉండే వారు పీల్చే గాలి కూడా విష వాయువుగా మారిపోతుంది. దీంతో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. మొదట్లో ఈ పొగ తాగడం సరదాగా ఆరంభమై చివరకు అలవాటుగా మారిపోతుంది. యువత ఇలాంటి వాటికి ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. అంతేగాకుండా పొగాకు వాడకంలో భారతదేశం రెండవ స్థానంలో ఉండటం ఆందోళన కలిగించే అంశం. పొగాకు నుంచి వెలువడే పొగలో నలభై వేలకుపైగా హానికరమైన రసాయ



నాలు ఉండటం, అందులో 70కిపైగా అత్యంత అపాయకరమైన కేన్సర్ కారకాలు ఉండటం మనల్నీ ఎంతో గగుర్పాటుకు, ఒకింత భయాందోళనలకు గురిచేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంకా చెప్పు కుంటూపోతే ధూమపానం వల్ల వచ్చే కేన్సర్‌లలో ఊపిరి తిత్తుల కేన్సర్లు, నోటి క్యాన్సర్లు, అన్నవాహిక, కడుపు, మూత్రాశయం, మూత్రపిండాల కేన్సర్లు ముఖ్యమైనవిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణులు నిర్ణయించిన నేపథ్యంలో యావత్ ప్రపంచ మానవాళి ఈ పొగాకు వాడకం విషయం లో ఎంతటి అప్రమత్తాన్ని పాటించాలో, వాటిని ఎంత దూరం పెట్టి మన విలువైన ఆరోగ్యాలను కాపాడుకోవాలో అంత మన వివేకంపై ఆధారపడి ఉంటుంది. ఏదిఏమైనా పొగాకులో ఉండే కేన్సర్ కారక రసాయనాల వల్ల కేవలం ఒకే రకమైన కేన్సర్ వచ్చే ప్రమాదమేగాక 36 రకాల కేన్సర్లు సైతం వచ్చే అవకాశాలు పొంచి ఉండడంతో ఈ పొగాకు విషవాయువు ఏస్థాయిలో మానవాళి ప్రాణాలతో చెలగాట మాడుతుందో మనం ఇట్టే ఊహించవచ్చు. ఏమైన మనం పొరపాటున ఈ పొగాకు వాడకానికి అలవాటుపడ్డా మంటే మన రోగ నిరోధక శక్తి తగ్గడంతోపాటు గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, ఊపిరితిత్తుల వ్యాధి, మూత్ర పిండాలు చెడిపోవడం, టీబీ వ్యాధులు, మధుమేహం, కంటి, వినికిడి సమస్యలు, చిగుర్లకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకాశాలు మెండుగా ఉండటంతో, మనకు ఒకవేళ ఈ పొగాకు వాడకం అలవాటు ఉంటే ఎలాగైనా మనం ఈ పొగాకు వాడకానికి గుడ్‌బై చెప్పాల్సిందే. లేదంటే మన అమూల్యమైన ఆరోగ్యాన్ని కోరి కోరి మనమే పాడుచేసుకున్న వారమవు తాము. తద్వారా మనకు మరణం సంభవించడానికి మనంతకు మనమే రాచ బాట ఏర్పరచుకొన్న వారమవుతాం. పొగాకు వాడకానికి చరమగీతం పాడదాం, మన ఆరోగ్యాన్ని, ప్రాణాలను పది కాలాలపాటు కాపాడుకుందాం. మన విలువైన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపి వేస్తున్న పొగాకు విషవాయువు పట్ల బహుపరాక్! ●

# ఎన్నికల సంఘం నూతన ఆలోచన చేయాలి



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసకర ఘటనలు చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యంలో ఉన్నదా? అనే ప్రశ్న తలెత్తుతోంది. చీఫ్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్లు, పోలీసులు, మండల అధికారులు మొదలుకొని కింది స్థాయి గ్రామాధికారి వరకు కార్యనిర్వాహక వ్యవస్థ పరిధిలోకే వస్తారు. వీరందరూ కూడా రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారమే విధులు నిర్వహించాలి. కాని కొంతమంది అధికారులు ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత కూడా ఏకపక్షంగా, కొంత మంది వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ స్థితిలో పోలింగ్ సమయంలో, పోలింగ్ తర్వాత ప్రశాంతంగా ఉండే విధంగా భారత ఎన్నికల సంఘం నూతన ఆలోచనలు చేయాలి. ప్రజాస్వామ్యం శాసనసభ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థలతో కూడి ఉంటుంది. ఈ మూడు వ్యవస్థలు రాజ్యాంగానికి లోబడి స్వతంత్రంగా వ్యవహరించాల్సి ఉంటుంది. 'భార్య భర్తలు ఇరువురూ సమానం కానీ భర్త కొంచెం ఎక్కువ' అన్నట్టుగా రాజ్యాంగం ప్రకారం ఈ మూడు వ్యవస్థలు సమానమైనవే అయినప్పటికీ ఆచరణకు వచ్చేసరికి శాసన సభ మిగిలిన రెండు వ్యవస్థల కంటే ఎక్కువ అనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే శాసన వ్యవస్థలో అధికారం చెలాయించే కొంతమంది వ్యక్తులకు అధికారులు కొందరు ఊడిగం చేస్తున్నట్టుగా ఉంది. ఇందుకు ప్రధానంగా రెండు అంశాలు కారణంగా చెప్పవచ్చు. మొదటి అంశం ప్రజలచేత ఎంపికైన అభ్యర్థులతో కూడిన శాసనసభ నిర్ణయాలకు లోబడి పనిచేయాల్సి రావడం మొదటి అంశం. కాగా కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం రెండో అంశంగా చెప్పవచ్చు. ముందుగా మొదటి అంశానికి వస్తే 'మేమూ కార్యనిర్వాహకులం మాత్రమే. ముఖ్యమంత్రి చెప్పినట్లుగా జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలు పనిచేస్తారు, కలెక్టర్లు, ఎస్‌పిలు చెప్పినట్టుగా మండల స్థాయి అధికారులు, సిబ్బంది పనిచేస్తారు. అంటూ ఒక జిల్లా స్థాయి అధికారి ఒక సందర్భంలో అన్నారు. కిందిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సర్వీసు రికార్డులలో రిమార్కులను సంబంధిత జిల్లా అధికారులు నమోదు చేస్తారు. ఉన్నతస్థాయి అధికారుల ంటే ప్రధానంగా జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు, ఆపై అధికారుల సర్వీసు రికార్డులలో రిమార్కులను ముఖ్యమంత్రి రాస్తారు. సర్వీస్ రికార్డులను బట్టే ప్రమోషన్



లభిస్తుంది. రికార్డుల పరంగా ప్రమోషన్లు, బదలీలు చీఫ్ సెక్రటరీ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఆయాపనులకు కేబినెట్ లేదా ముఖ్యమంత్రి ఆమోదం పొందాల్సి ఉన్నందున చీఫ్ సెక్రటరీ ముఖ్యమంత్రికి అనుకూలంగా వ్యవహరించాల్సి వస్తోంది. అంతేకాకుండా అసలు చీఫ్ సెక్రటరీ నియామకమే ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు జరుగుతుంది. అందువల్ల చీఫ్ సెక్రటరీ స్వతంత్రంగా వ్యవహరిస్తారనుకోవడం అత్యాశ అవుతుంది. ఈ పరిస్థితులకు తోడు ఇటీవల కాలంలో జిల్లా స్థాయి అధికారులను ఆయా జిల్లాల శాసన సభ్యుల కోరిక మేరకు నియమించడం ఆనవాయితీగా మారింది. తమ మాట విననిజిల్లా అధికారులను ఆయా జిల్లాలకు చెందిన శాసన సభ్యులు ముఖ్యమంత్రి ద్వారా బదలీ చేయిస్తున్నారు. ఇక మండల స్థాయిలో అయితే స్థానిక శాసనసభ్యుని అనుమతి పత్రం మేరకే బదలీలు జరుగుతున్నాయి. ఇప్పటికే ప్రజాప్రతినిధుల సహాయంతో పోస్టులు పొందిన అధికారులు, భవిష్యత్తులో మంచి పోస్టులు లభిస్తాయని ఆశపడే అధికారులు, ఉద్యోగుల ప్రవర్తన ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇక రెండో అంశానికి వస్తే ప్రజాస్వామ్యంలో ముందుగా చెప్పుకొన్నట్టుగా మూడు వ్యవస్థలు సమానమే అయినా కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు అవసరమైన నిధులను శాసన వ్యవస్థ కేటాయిస్తుంది. అధికారులు, ఉద్యోగులకు సంబంధించిన జీతభత్యాలు, ఇతర సదుపాయాలకు సంబంధించిన ఖర్చులను శాసనవ్యవస్థకు చెందిన ఆర్థికవిభాగం ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఒక్కమాటతో చెప్పాలంటే వేతన సంఘం సిఫార్సులు ప్రభుత్వ దయతోనే ఆధారపడి ఉంటుంది. ఈ స్థితిలో నిష్పాక్షిత ఎలాసాధ్యం అవుతుందోమరి. ఇక న్యాయ వ్యవస్థలో జిల్లాస్థాయి న్యాయమూర్తుల ప్రమోషన్లు, ఇతర సదుపాయాలు హైకోర్టు న్యాయమూర్తులు చూసినా వారికి అవసరమైన నిధులను ఆర్థికశాఖ మంజూరు చేయాల్సి ఉంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో కొద్దిగానైనా మార్పు ఉండాలంటే ప్రభుత్వ పాలనవ్యవస్థ పూర్తిస్థాయిలో ఎన్నికల సంఘం స్వాధీనంచేసుకోవాలి. ప్రస్తుతం ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత అప్పటివరకు ఉన్న కార్యనిర్వాహక వ్యవస్థ మొత్తం యధాతథంగా ఎన్నికల సంఘంపరిధిలోకి వస్తోంది. అప్పటి వరకు ప్రభుత్వపరంగా ప్రయోజనాలు పొందిన అధికారులే ఎన్నికల సంఘం పరిధిలో ఉండడం వల్ల నిష్పాక్షికంగా వ్యవహరించడంపై అనుమానాలు వస్తాయి. ఈస్థితిలో ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన వెంటనే అప్పటి వరకు ప్రభుత్వంలో కీలక బాధ్యతలు వహించే వారిని బదలీ చేసి ఆయా స్థానాల్లో చీఫ్ సెక్రటరీ, డిజిపి స్థాయి అధికారులతోపాటు జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలను కొత్తగా నియమించుకోవాలి. ఈ విధంగా చేయడం వల్లపోలింగ్ నిష్పాక్షికంగా జరుగుతుంది. పోలింగ్ సమయంలో, పోలింగ్ అనంతరం హింసకు తావు ఉండదు. ●

# ట్రంప్ మొదటి భార్యపై అత్యాచారం!



## బయోపిక్‌లో వివాదాస్పద సన్నివేశాలు!

**వాషింగ్టన్, మే 22:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బయోపిక్ ప్రీమియర్ షో ఇటీవల కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. 'ది అప్రెంటిస్' పేరిట వచ్చిన ఈ చిత్రంపై ఆయన బృందం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీన్ని కోర్టులో సవాల్ చేస్తామని వెల్లడించాయి. 1970,1980లలో ట్రంప్ అమెరికా స్థిరాస్తి వ్యాపారంలో ఎలా ఎదిగారో ఈ సినిమాలో చూపించారు. ఇందులో కొన్ని సన్నివేశాలు కల్పితమని, మాజీ అధ్యక్షుడి ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయని ఆయన ప్రచార బృందం ఆరోపించింది. దీన్ని ఒకచెత్త చిత్రంగా కొట్టిపారేసింది. హాలీవుడ్ ప్రముఖుల కుట్రగా అభివర్ణించింది. చాలా సన్నివేశాలు కల్పితాలు అనే డిస్‌క్లెయిమర్‌తోనే ఈ చిత్రం ప్రారంభమవు తుందని సమీక్షకులు వెల్లడించారు. శృంగార తారకు అక్రమ నిధుల బదిలీ కేసులో ట్రంప్‌ప్రస్తుతం కోర్టు విచారణ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. మరోవైపు నవంబర్‌లో జరగబోయే అధ్యక్ష ఎన్నికల్లో ఆయన రిపబ్లికన్ పార్టీ తరఫున బరిలో ఉన్నారు. అలాంటి సమయంలో ఈ చిత్రం తెరపైకి రావడం గమనార్హం. అప్రెంటిస్ అనే పేరును ట్రంప్ దాదాపు దశాబ్దం పాటు నడిపిన టివి సిరీస్ టైటిల్‌ను తలపించేలా ఎంచుకున్నారు. సినిమాలో మాత్రం ఈ షో ప్రసారం కావడానికి చాలా దశాబ్దాల క్రితం చోటుచేసుకున్న సంఘటనలను చూపించినట్లు సమీక్షకులు తెలిపారు. స్థిరాస్తి వ్యాపారిగా నిలదొక్కుకుం టున్న ఆయన తొలినాళ్ల జీవితాన్ని ఇందులో చూపినట్లు వెల్లడించారు. ప్యామ్ అండ్‌టామీ, డంబ్ మనీ సహా పలు ఎంసియూ చిత్రాల్లో వింటర్‌సోల్జర్‌గా నటించిన సెబాస్టియన్ స్టాన్ దీంట్లో ట్రంప్ పాత్ర పోషించారు. అలాగే ఆయన మెంటార్, ప్రముఖ న్యాయవాది రాయ్ కోన్ పాత్రలో సక్సెషన్ సినిమా స్టార్ జెరెమీ స్ట్రాంగ్ కనిపించారు. అత్యాచారం, లైంగిక సమస్యలు, బట్టతల, ద్రోహం వంటి సన్నివేశాలతో ప్రథమార్ధాన్ని ట్రంప్‌పై సానుభూతి కలిగేలా చిత్రీకరించారని చూసిన వాళ్లు వెల్లడించారు.

క్రమంగా లాయర్‌రాయ్‌కోన్ పరిచయం తర్వాత ఆయన వ్యక్తిత్వం ఎలా రూపాంతరం చెందిందో చూపించినట్లు తెలిపారు. అధికారం, డీల్ మేకింగ్‌లో మెలకువలు తెలుసుకున్న తర్వాత క్రమంగా కఠినంగా మారారని వివరించారు. ఆయనపై వచ్చిన కొన్ని ఆరోపణలకు దర్శకుడు అలీ అబ్బాసీ కల్పితాలను జతచేసి సినిమాను ఆసక్తికరంగా మార్చినట్లు తెలిపారు. తన మొదటి భార్య ఇవానాను ట్రంప్ అత్యాచారం చేసినట్లుగా చూపడం ఇప్పుడు వివాదానికి తెర తీసింది. నిజజీవితంలో విడాకుల ప్రక్రియ కోర్టులో ఉన్న సమయంలో తనపై ఆయన అత్యాచారానికి పాల్పడ్డట్లు ఇవానా ఆరోపించింది. తర్వాత వాటిని వెనక్కి తీసుకున్నారు. 2022లో ఆమెమరణించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో ఆమె పాత్రను మరియా బకలోవా పోషించారు. ట్రంప్ ప్రచార బృందం డైరెక్టర్ స్టీవెన్ చియుంగ్ ఈ సినిమాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసత్యాలను సంచలనం చేసేందుకు తీసిన ఒక చెత్త సినిమా అని కొట్టి పారేశారు. ఇందులోచూపించినవన్నీ కల్పితాలని పేర్కొన్నారు. దీన్ని రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో హాలీవుడ్ ప్రముఖుల జోక్యంగా అభివర్ణించారు. ట్రంప్‌ఖచ్చితంగా తిరిగి అధికారంలోకి వస్తారనే అక్కసుతోనే ఇలాంటి కుట్రలకు తెరతీస్తున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై డైరెక్టర్ అబ్బాసీ స్పందించారు. సినిమా చూడకుండా కోర్టులో సవాల్ చేయడం సరికాదని హితవు పలికారు. ఈ చిత్రాన్ని చూసి ట్రంప్ ఖచ్చితంగా ఆశ్చర్య పోతారని, ఎట్టిపరిస్థితుల్లోనూ ఆయన ఆగ్రహించరని చెప్పుకొచ్చారు.

# 'పోల్' పదనిసలు



బుధవారం ఆర్జేడీ నేత తేజస్వియాదవ్ ముజఫర్‌నగర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న దృశ్యం

## బిజెపికి 305కిపైగానే లోక్‌సభ సీట్లు

### యుఎస్ రాజకీయ విశ్లేషకుడు లాన్‌బ్రెమ్మర్



**ముంబయి, మే 22:** సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ 305 అంతకు పదిస్థానాలు ఎక్కువే గెలుచుకుంటుందని అమెరికా రాజకీయ శాస్త్రవేత్త, అంతర్జాతీయ రాజకీయ నిపుణుడు లాన్ బ్రెమ్మర్ వ్యాఖ్యానించారు. యురేసియా గ్రూప్ వ్యవస్థాపకుడు అయిన బ్రెమ్మర్ మాట్లాడుతూ భారత సార్వత్రిక ఎన్నికల్లో స్థిరమైన, పటిష్టమైన ప్రభుత్వంఏర్పాటవుతుందని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ పార్టీ మూడోసారి ఎన్నికయ్యే అవకాశాలు ఎక్కువ అని 2014 ఎన్నికల్లో 282 స్థానాలు ఎన్డీయే కూటమి పరంగా 336 స్థానాలు గెలిచిందని, అదే 2019లో 303స్థానాలు గెలిచి 353 స్థానాలు ఎన్డీయే పరంగా గెలుచుకుందని అన్నారు. బిజెపి ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ సృష్టిస్తుందన్నారు. భారత ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగాను, నిష్పాక్షికంగాను పారదర్శకంగా జరుగుతున్నదని ప్రశంసించారు. ఆర్థికవృద్ధి పరంగా బ్రెమ్మర్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలపాటు భారత్‌లో అభివృద్ధి జరగలేదన్నది అందరికీ తెలిసిందేనని, భారత్‌లో అపారమైన భౌగోళిక వనరులున్నాయని, అంతేకాకుండా పటిష్టమైన, శక్తివంతమైన మేధావులకు రాజధాని భారత్ అన్నారు. ఎందరో అమెరికన్ సిఇఒలు భారత్‌నుంచే వచ్చారని, అయినా కూడా భారత్ ఆర్థికవ్యవస్థపరంగా అభివృద్ధిచెందుతున్న వ్యవస్థ గానే ఉన్నదని అన్నారు. ఇపుడు అభివృద్ధి క్రమేపీ కనిపిస్తోందని వచ్చే ఏడాదినాటికి బహుశా భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందన్నారు. 2028 నాటికి మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారగలదని అంచనావేసారు. ఇక ప్రపంచంలోని మిగిలిన దేశాలతో మైత్రీ సంబందాలపరంగా కూడా భారత్ శక్తివంతమైన దేశంగా నిలుస్తుందని బ్రెమ్మర్ పేర్కొన్నారు.

## బంగ్లాదేశ్ ఎంపి కోల్‌కతాలో హత్య

### ముగ్గురు అరెస్టు!

**ఢాకా, మే 22:** బంగ్లాదేశ్ చెందిన ఎంపి అన్వరుల్ అజీమ్ అనార్ హత్యకు గురయ్యారు. ఈ ఘటన కోల్‌కత్తాలోని ఫ్లాట్‌లో అతన్ని మర్డర్ చేసినట్లు అసదుజ్జమాన్ ఖాన్ తెలిపారు. ఈ హత్యకేసుతో లింకున్న ముగ్గురు వ్యక్తులను బంగ్లాదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన అవామీలీగ్ ఎంపి అన్వరుల్ అజీమ్ అనార్ హత్యకు గురయ్యాడు. కోల్‌కత్తాలోని ఫ్లాట్‌లో అతన్ని మర్డర్ చేసినట్లు అసదుజ్జమాన్ ఖాన్ తెలిపారు. ఈ హత్య కేసుతో లింకున్న ముగ్గురు వ్యక్తులను బంగ్లాదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. ఎంపీ అన్వరుల్‌ను హత్య చేసిన ముగ్గురూ బంగ్లాదేశీలు అని, చాలా ప్లాన్ ప్రకారం మర్డర్ జరిగిందని మంత్రి వెల్లడించారు.

అయితే ఎంపీ అన్వరుల్ మృతదే హాన్ని ఇంకా గుర్తించాల్సి ఉందన్నారు. ఏ కారణం చేత అతన్ని హత్య చేశారో తెలియదని, ఆ విషయాన్ని త్వరలోనే వెల్లడించనున్నట్లు మంత్రి తెలిపారు. జెనాయిడా -4 నియోజక వర్గం నుంచి అజీమ్ ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. జెనాయిదా బోర్డర్ ప్రాంతమని, అక్కడ క్రైం రేట్ ఎక్కువగా ఉంటుంది. చికిత్స కోసం ఇండియా వెళ్లిన సమయంలో అక్కడ అతన్ని హత్యచేశారని బంగ్లా హోం మంత్రి తెలిపారు. అన్వరుల్ మృతిపట్ల షేక్ హసీనా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## స్టార్‌క్యాంపెయినర్లు వీటికి దూరంగా ఉండాలి

### కులం, మతం, భాష, విద్వేషాగ్నులు రగిలించొద్దు

### కాంగ్రెస్, బిజెపిలకు ఎన్నికల సంఘం హెచ్చరిక

**న్యూఢిల్లీ, మే 22:** ప్రధానరాజకీయ పార్టీలకు చెందిన స్టార్ క్యాంపెయినర్లు కులం, మతం, భాష, మతపరమైన విద్వేషాలనురగిలించే విధంగాప్రచారాలు మానుకోవాలని భారత భాషాసంస్కృతి ఎన్నికలకు విఘాతం కలిగించే విధంగా ఈ ప్రచారం ఉండకూడదని ఎన్నికల సంఘం హెచ్చరికలు జారీచేసింది. సమాజాన్ని చీల్చేవిధంగాచేసే ప్రసంగాలనుమానుకోవాలని భారతీయ జనతాపార్టీకి కూడా హెచ్చరికలు జారీచేసింది.

అలాగే రక్షణరంగ విభాగాలను రాజకీయం చేయవద్దని సాయుధ బలగాల్లోని సామాజిక ఆర్థికాంశాలను మాత్రమే స్పృశించ వచ్చని సూచించింది. ఇకపై రక్షణరంగ వ్యవ స్థలపై విమర్శలుచేయడం నిలిపివేయాలని కోరింది. అలాగే స్టార్‌క్యాంపెయినర్లు, ప్రధాన వక్తలు కూడా రాజ్యాంగాన్ని రద్దుచేస్తారని, లేదా అమ్మేస్తారన్న అవాస్తవ ప్రకటనలు చేయడాన్ని నిలిపివేయాలని, దీనివల్లప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళతాయని ఎన్నికల సంఘం సూచించింది.

ఇదిలా ఉంటే ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం తన ఎన్నికల ప్రసంగాల్లో కాంగ్రెస్, సమాజ్ వాదిపార్టీలు పాకిస్థాన్ సానుభూతి పరులని ఆరోపించారు. ఈ పార్టీలు రెండూకూడా దేశంలో భయాందోళనలు సృష్టి స్తున్నాయన్నారు. పాక్‌వద్ద ఉన్న అణు సంపత్తిని బూచిగా చూపించి భయాలు రెచ్చగొడుతు న్నారని అన్నారు. మరోపక్క రాహుల్ గాంధీ కూడా ప్రధానిమోడీపై ధ్వజమెత్తారు. అగ్నివీర్ స్కీంను ప్రవేశపెట్టి హిందూస్తాన్‌కీ జవాన్‌ను కాంట్రాక్టు కూలీలుగా మార్చేసారని విమర్శిం చారు. ఉత్తరప్రదేశ్ ర్యాలీల తర్వాత ప్రధాని మోడీ పశ్చిమ ఢిల్లీలోని ద్వారకలో ప్రసంగించాల్సి ఉంది. అలాగే రాహుల్‌గాంధీ కూడా హర్యానాలోని సోనిపట్, పంచ్‌కులలో జరిగే ర్యాలీల్లో పాల్గొన్నారు.

## కరాకత్ స్వతంత్ర అభ్యర్థిపై బిజెపి వేటు

### పార్టీలో ఉంటూ ఎన్డీయే అభ్యర్థిపై పోటీపట్ల బిజెపి గుస్సా

**పాట్నా,మే 22:** భోజ్‌పురి సూపర్‌స్టార్ పవన్‌సింగ్‌పై బిజెపి బహిష్కరణ వేటువేసింది. పార్టీ ప్రతిష్టను దిగజారుస్తూ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయడంపై పార్టీని ధిక్కరించడమేనని బిజెపి హైకమాండ్ భావించింది. ఎన్డీయే తరపున పోటీచేసిన అభ్యర్థిపైనే స్వతంత్రునిగా పోటీచేయడాన్ని బిజెపి తీవ్రంగాపరిగణించింది. లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లోని కరాకత్ స్థానం నుంచి పవన్‌సింగ్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుష్వాహ ఎన్డీయే అభ్యర్థిగా ఆయన పార్టీ రాష్ట్రీయ లోక్‌మోర్చా గుర్తుపై పోటీలో ఉన్నారు. బిజెపి బీహార్ ప్రతినిధి అరవింద్‌శర్మ మాట్లాడుతూ బీహార్‌జిల్లా కార్యవర్గ సభ్యునిగా పవన్‌సింగ్ కొనసాగుతున్నారని, రాష్ట్ర అధ్యక్షుడు సామ్రాట్‌చౌదరి ఆదేశాలమేరకు ఆయన్ను పార్టీనుంచి బహిష్కరించినట్లు తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని క్రమశిక్షణారాహిత్యంతో మెలుగుతూ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని బిజెపి ప్రకటించింది. అనేకసార్లు సింగ్‌కు నచ్చచెప్పాలని చూసినా సింగ్‌లో మార్పురాలేదని బిజెపి వెల్లడించింది. కరాకత్‌లో జూన్ ఒకటవ తేదీ ఎన్నికలు జరుగుతున్నాయి. వారంరోజులు పోలింగ్ ఉండగా చివరినిమిషంలో బహిష్కరణ వేటు వేస్తే ఎన్డీయే అభ్యర్థికి మాత్రం ప్రయోజనం ఏముంటుందని పార్టీ వర్గాలుచెపుతున్నాయి. ఈనెల 25వ తేదీ బీహార్‌లో ప్రధానిమోడీ మూడు ఎన్నికల ర్యాలీల్లో పాల్గొనాల్సి ఉంది. తుదివిడతజరిగే ఎన్నికల కోసం ఆయన కరాకత్ నియోజకవర్గంలోకూడా ర్యాలీలో పాల్గొంటారు. అనేక సంవత్సరాలనుంచి సింగ్ బిజెపి సభ్యునిగా కొనసాగుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని అసంసోల్‌లో బిజెపి టికెట్ ఇచ్చినా తిరస్కరించారు. తన సహచర నటుడు శతృఘ్నసిన్హా అక్కడ పోటీచేస్తుండటంతో తాను పోటీచేయలేనని ప్రకటించారు. అయితే బెంగాలీల హుందాతనాన్ని కించపరిచారంటూ సింగ్ నటించిన పాటలపైనాఈ పెదనద దుమారమే లేచింది. ఆరా నియోజకవర్గం టికెట్ కోసం పవన్‌సింగ్ లాబీయింగ్‌చేసారు. అయితే అక్కడ కేంద్రమంత్రి ఆర్కేసింగ్ పోటీలో ఉన్నారని వీలుకాదని హైకమాండ్ స్పష్టంచేసింది. దీనితో చివరిగా స్వతంత్ర అభ్యర్థిగా పవన్‌సింగ్ కరాకత్ నియోజకవర్గంనుంచి బరిలోకి దిగడంతో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బిజెపి ఆయనపై వేటువేసింది. గాయకుడు, నటుడు అయిన పవన్‌సింగ్‌ను తనపైకి ఆర్జేడి ఉసిగొలిపి ఉంటుందని కుష్వాహ అన్నారు. అయితే ఆర్జేడీ ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. సిపిఐఎంఎల్ లిబరేషన్ అభ్యర్థి రాజారామ్‌కు తాము మద్దతిస్తున్నట్లు ప్రకటించింది. అయితే సింగ్ పోటీలోకి వస్తే రాజ్‌పుత్ ఓటుబ్యాంకు చీలుతుందని, వీరంతా బిజెపికే మద్దతిస్తూ వస్తున్నారని ఆర్జేడి వెల్లడించింది. అయితే ఇపుడు ఇండియా కూటమికి ఈ పోటీవల్లమేలు కలుగుతుందని అన్నారు. బోజ్‌పురి నటుడు నామినేషన్ సందర్భంగా భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఆయన పాల్గొన్న బహిరంగసభలకు సైతం ప్రజలు తరలివచ్చారు.

## పెద్దపులిని ఢీకొట్టిన కారు..

### తీవ్ర గాయాలతో పెద్దపులి మృతి



**గోండియా,(మహారాష్ట్ర)మే 22:** మహారాష్ట్రలోని భండారా గోండియా హైవేపై విషాదం చోటుచేసుకుంది. నావెగావ్ నగ్జీరా శాంక్చురీ సమీపంలో అర్ధరాత్రివేళ రోడ్డు దాటుతున్న ఓ పులిని కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పులి తీవ్రంగా గాయపడింది. దానిముందు కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. దీనితో ఆది బాధతో విలవిల్లాడుతూ గాండ్రించింది. వెనక కాళ్లతోనే దేకుతూ రోడ్డుపక్కనున్న పొదల్లోకి వెళ్లిపడిపోయింది. చివరకు మృతిచెందింది. ఈ సంఘటన విడియో నెట్టింట వైరల్‌అయింది. వీడియోచూసిన నెటిజన్లు జంతుప్రేమికులు తీవ్ర విచారం వ్యక్తంచేసారు. విడియోలో ఒక పెద్ద మగపులి రోడ్డుపై పడిపోగా దానిముందు ఓ హుండై క్రెటా కారు ఆగిఉంది. పూర్తిగా నలిగిపోయిన ముందటి కాళ్లతో పులి ఎలాగోలా రోడ్డు దాటి పొదల్లోకి వెళ్లిపోయింది. మరోకారులో వస్తున్న ఓ వ్యక్తి ఈ ప్రమాదాన్ని విడియోతీసి తన ఎక్స్ ఖాతాలో షేర్‌చేసాడు. గాయపడ్డ పులిని కాపాడేందుకు నాగ్‌పూర్‌లోని ఆసుపత్రికి తరలిస్తుండగా దారిలోనే చనిపోయిందని అన్నాడు. అభయారణ్యం మీదుగాప్రయాణించేటపుడు వాహనాలు నెమ్మదిగా నడపాలని హెచ్చరిక బోర్డులు ఉన్నాక్రెటా కారు డ్రైవర్ పట్టించుకోలేదని విమర్శించాడు. ఎన్‌హెచ్ 753లోభాగంగా అటడవీప్రాంతంలోని ఈమార్గం సింగిల్‌రోడ్డు అని ఇక్కడ గంటకు సగటున 40 కిలోమీటర్ల వేగంతోనే వెళ్లాలని ఆతడు చెప్పాడు.

## హేమంత్ సోరెన్‌కు సుప్రీం కోర్టు మందలింపు

### మధ్యంతర బెయిల్ నిరాకరణ



**న్యూఢిల్లీ, మే 22:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు సుప్రీంకోర్టులో చేదు అనుభవం ఎదురైంది. భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టును సవాలు చేస్తూ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసుకున్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. దీనితోపాటు ట్రయల్ కోర్టులో బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేసిన వాస్తవాన్ని దాచినందుకు హేమంత్ సోరెన్‌ను జస్టిస్ దీపంకర్ దత్తా, సతీస్‌చంద్రశర్మతో కూడిన వెకేషన్ బెంచ్ మందలించింది. అతని ప్రవర్తన మచ్చలేనిదేమీ కాదని పేర్కొంది.

మీ ప్రవర్తన చాలా చెబుతోంది. మీ క్లయింట్ నిజాయతీతో వస్తారని మేము ఆశించాం. కానీ మీరు వాస్తవాలను దాచిపెట్టారు అంటూ హేమంత్ సోరెన్ తరఫు న్యాయవాది కపిల్ సిబల్‌కు కోర్టు తెలిపింది. కోర్టు హెచ్చరికతో ఆ పిటిషన్‌ను కపిల్ సిబల్ ఉపసంహరించుకున్నారు. జనవరి 31న హేమంత్ సోరెన్‌ను ఇడి అరెస్టుచేయగా, ఆయన అరెస్టును జార్ఖండ్ హైకోర్టు సమర్థించింది. రెగ్యులర్ బెయిల్ దరఖాస్తును మే 13న ట్రయల్ కోర్టు కొట్టివేసింది.

## 'ప్రత్యేక పాలస్తీనా'ను గుర్తించిన ఐర్లాండ్,స్పెయిన్, నార్వే!

**జేరూసలమ్,మే 22:** మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొనాలంటే ద్విదేశ పరిష్కారం అవసరమని బలంగా వాదిస్తున్న ఐరోపా దేశాలోలన కొన్ని ముందడుగు వేశాయి. ప్రత్యేక పాలస్తీనాను గుర్తించాయి. మధ్యదీర్ఘకాలంగా కొనాసాగుతున్న యుద్ధ నేపథ్యంలో తాజాగా పరిణామం చోటు చేసుకుంటున్నాయి. ఆ ప్రాంతంలో శాంతి నెలకొనాలంటే ద్విదేశ పరిష్కారం అవసరమని బలంగా వాదిస్తున్న ఐరోపా దేశాలు.. పాలస్తీనాను ప్రత్యేక రాజ్యంగా గుర్తించాయి. ఇటీవల నార్వే ఈ విషయాన్ని వెల్లడించగా.. తాజాగా ఐర్లాండ్,స్పెయిన్ కూడా ప్రత్యేక పాలస్తీనాను గుర్తిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయాలపై ఇజ్రాయెల్ మండిపడింది. ఆయా దేశాల నుంచి తమ రాయబారులను ఉపసంహరించుకొనేందుకు చర్యలు చేపట్టింది.పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నట్లు నార్వే ప్రధానమంత్రి జోనాస్ గర్ స్టోర్ ప్రకటించారు. ఇలా గుర్తించకుంటే మధ్యప్రాచ్యంలో శాంతి ఉండదన్న ఆయన.. మే 28 నుంచి దీన్ని అమలు చేస్తామన్నారు. మరోవైపు స్పెయిన్ ప్రధాని షెడ్రో శాంషెజ్ అక్కడి పార్లమెంట్ ప్రసంగిస్తూ.. ఈ నెల 28 నుంచి పాలస్తీనాను ప్రత్యేక రాజ్యంగా పరిగణిస్తామన్నారు. ఐర్లాండ్ ప్రధాని సైమన్ హ్యారిస్ మాట్లాడుతూ..స్పెయిన్, నార్వేలతో సమన్వయం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇది ఐర్లాండ్‌తోపాటు పాలస్తీనాకు చారిత్రక దినమని పేర్కొన్నారు. అక్కడ శాంతికి అదే పరిష్కారమార్గమన్నారు. తాజా పరిణామాలపై ఇజ్రాయెల్ స్పందించింది. ఐరోపా దేశాల నిర్ణయాలను వ్యతిరేకించింది. ఈ క్రమంలో ఆయా దేశాల్లో ఉన్న తమ రాయబారులను వెనక్కి రప్పిస్తున్నట్లు ఇజ్రాయెల్ విదేశాంగ క్రమంలో ఆయా దేశాల్లో ఉన్న తమ రాయబారులను వెనక్కి రప్పిస్తున్నట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కాట్జ్ పేర్కొన్నారు. పాలస్తీనాతోపాటు యావత్ ప్రపంచానికి ఐర్లాండ్,నార్వేలు ఉగ్రవాదం విజయంసాధిస్తుందనే సందేశాన్ని పంపాలనిభావిస్తున్నాయా?అని ప్రశ్నించారు. హమాస్ చెరలోని బందీలను విడిపించడం, కాల్పుల విరమణ ఒప్పందాల ప్రయత్నాలకు ఇది అడ్డంకిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## మిలిటెన్సీకి నిధులు ఇచ్చినవారికి బిజెపి మద్దతు?

### కాశ్మీర్‌లో మాజీ సిఎం మెహబూబా ముఫ్తీ



**శ్రీనగర్, మే 22:** పాకిస్థాన్‌నుంచి హవాలా రూటులో అక్రమ నిధులను తెచ్చి జమ్ము కాశ్మీర్‌లో మిలిటెన్సీ విస్తరణకు కుట్రలుచేసిన వ్యక్తికి బిజెపి మద్దతిస్తోందని పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. కాశ్మీర్‌లోని మిలిటెన్సీకి నిధులు అందించేందుకు పాక్‌నుంచి హవాలారూటులో సొమ్ములు రప్పించిన వ్యక్తిని నేడు బిజెపి మద్దతిచ్చి ఎన్నికల్లో పోటీకి నిలబెట్టిందని అన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ప్రస్తుత బిజెపి మద్దతున్న అభ్యర్థిని తాము బహిష్కరణ వేటువేస్తే అప్నీపార్టీని స్థాపించి నేడు తనపై పోటీకి నిలిచాడని ఆమె ఆరోపించారు.

అల్తాఫ్ బుఖారీ పిడిపినుంచి బహిష్కరణకు గురయ్యారు. ఆయన ప్రస్తుతం కొనసాగుతున్న అప్నీపార్టీ జాఫర్ ఇక్బాల్ ఖాన్ మన్హాస్‌ను అనంతనాగ్ రాజౌరి పార్లమెంటరీ నియోజకవర్గంలో మెహబూబా ముఫ్తీపై పోటీకి దించారు. నేషనల్ కాన్ఫరెన్స్‌నుంచి ఇక్కడ మియాన్ అల్తాఫ్ పోటీచేస్తున్నారు. ఈనెల 25వ తేదీ ఆరోవిడత జరిగే ఎన్నికల్లో ఇక్కడ పోలింగ్ జరుగుతుంది. జమ్ముకాశ్మీర్‌లో మిలిటెన్సీకి నిధుల సాయంకోసం పాకిస్థాన్‌నుంచి హవాలా రూటులో భారీ మొత్తం సొమ్ములు తీసుకువచ్చిన వ్యక్తులు వ్యవస్థలపై ముందు దర్యాప్తు జరిపించాలని ఆమె డిమాండ్‌చేసారు. అలాంటి వ్యక్తులు నేడు ఎన్నికల్లో పోటీచేస్తున్నారని ఆమె విమర్శించారు.

పూంచ్‌జిల్లాలో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ అప్నీపార్టీ అభ్యర్థిపై విమర్శలతో ధ్వజమెత్తారు. కాశ్మీర్‌లోని మిలిటెంట్లు, వేర్పాటువాదులకు ఈ హవాలాసొమ్మును ఎవరు అందచేసారో అందరికీ తెలుసునని ఇప్పటికీ ఆసంబంధాలు కొనసాగుతున్నాయని, వాటితో భవిష్యత్తులో ఏదైనా చేయవచ్చని, పోలింగ్ శాతాన్ని కూడా తగ్గించే కుట్రలుచేయవచ్చని మెహ బూబా ఆరోపించారు.

మెహబూబా బుఖారిపై ఆరోపణలుచేస్తూ 2015-18లో పిడిపి బిజెపి కూటమి ప్రభుత్వంలో బుఖారి మంత్రిగా కొనసాగిన అంశాన్ని గుర్తుచేసారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో పిడిపి టికెట్‌పై గెలిచారని,తర్వాత అప్నీపార్టీని స్థాపించి 31 మంది మాజీ ఎమ్మెల్యేలతో అదికూడా పిడిపి నుంచే వెళ్లిన మాజీలతో 2020 మార్చిలో పార్టీని స్థాపించారన్నారు. జాతీయవాదపార్టీగా చెప్పుకుంటున్న బిజెపి ఇలాంటి వారికి మద్దతి వ్వడం కాశ్మీర్‌లో రక్తపుటేరులు సృష్టించిన మిలిటెన్సీకి నిధులందించిన వ్యవస్థలను ప్రోత్స హించడం సిగ్గుచేటని అన్నారు. పాకిస్థాన్‌నుంచి వచ్చిన సొమ్ముతోనే కాశ్మీర్‌లో వ్యాపారాలు నడిపించారన్నారు.

మతపరమైన నాయకులు, ఉద్యోగులు కూడా వేధింపులకు గురయ్యారని, రాళ్లు, తుపాకులు పట్టినయువత ఇపుడు ఓటు వేసేందుకు అత్యుత్సాహంతో ఉన్నారని, వారిని నిరుత్సాహపరచవద్దని ముఫ్తీ కేంద్రాన్ని కోరారు.

## ఇండియా కూటమిలో ప్రధాని అయ్యే నాయకుడే లేరు!: అమిత్‌షా



**ఘూతల్(బెంగాల్),మే 22:** ఇండియా కూటమిలో ప్రధాని అయ్యే అర్హతలున్న నాయకుడే కరువయ్యారని కేంద్ర హోంమంత్రి బిజెపి స్టార్ క్యాంపెయినర్ అమిత్‌షా ఎద్దేవాచేసారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు వంశపారంపర్య రాజకీయాలు కొనసాగించే నాయకులకు, నిజాయితీ నేత నరేంద్రమోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని పేర్కొన్నారు. మోడీజీ దేశం మొత్తం తన కుటుంబంగా భావిస్తున్నారన్నారు. ఇండీ కూటమి అవినీతి కూటమి అని ఈ కూటమిలోప్రధాని అయ్యే అర్హతులున్న నాయకుడే లేడని ధ్వజమెత్తారు. భాతల్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలోమాట్లాడుతూ ఇండీకూటమి నాయకులు తమ వారసత్వాలను పెంపొందించుకోవాలని తహతహలాడుతున్నారేకానీ దేశం అభివృద్ధికోసం కాదని అన్నారు. ఎన్నికలు జరిగిన ఆరునెలల్లోపే పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత్‌లో విలీనం అవుతుందని అన్నారు. దేశంలో శరద్ పవార్ తన కుమార్తెను ముఖ్యమంత్రిచేయాలనుకుంటున్నారని, మమతా బెనర్జీ ఆమె మేనల్లుడిని సిఎం చేయాలనిచూస్తుంటే తమిళనాడులో స్టాలిన్ తన కుమారుడు ఉదయనిధిని సిఎం చేయాలని తహతహలాడుతున్నారన్నారు. ఇక కాంగ్రెస్‌పరంగా సోనియా గాంధీ రాహుల్‌బాబాను దేశప్రధానిని చేయాలని శతవిధాలా కృషిచేస్తున్నారని, అదే బిజెపి పరంగా నరేంద్రమోడీజీ దేశం మొత్తం తన కుటుంబంగా భావించి దేశ అభివృద్ధికి సేవలందిస్తున్నారన్నారు.

## విపక్ష కూటమి అధికారంలోకి వస్తే అగ్నివీర్ రద్దు : రాహుల్

**చండీగఢ్, మే 22:** అగ్నివీర్ స్కీమ్‌పై ప్రధాని నరేంద్రమోడీ లక్ష్యంగా కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం తాము అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని రద్దు చేస్తామని పునరుద్ఘాటించారు. హర్యానాలోని మహేంద్రఘఢ్‌లో జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి రాహుల్ మాట్లాడారు. ప్రధాని మోడీ భారత సైనికులను కూలీలుగా మార్చారని ఆందోళన వ్యక్తం చేశారు. అగ్నివీర్ స్కీమ్‌ను సైన్యం కోరుకోవడం లేదని, ఈ పథకాన్ని ప్రధాని కార్యాలయం రూపొందించిందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే ఈ పథకాన్ని చెత్తబుట్టలో వేస్తామని చెప్పారు. ప్రధాని మోడీ 22 మంది సంపన్నుల రుణాలు మాఫీ చేశారని ఇది రైతులను అవమానించడమేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇక హర్యానాలోని మొత్తం పది పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఆరో దశలో భాగంగా మే 25న పోలింగ్ జరగనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో హర్యానాలోని మొత్తం పది నియోజకవర్గాల్లో బిజెపి విజయం సాధించింది.



# చైర్‌పర్సన్ ఛాంబర్‌కు తాళం!

## - ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై కమిషనర్ చర్యలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 22, ప్రభాతవార్త :** ఎన్నికల నియమావళికి విరుద్ధంగా గొల్లప్రోలు నగర పంచాయతీ చైర్‌పర్సన్ భర్త వ్యవహరించారన్న ఫిర్యాదు మేరకు కమీషనర్ చర్యలు చేపట్టారు. ఎని న్నకల నిబంధనలను బేఖాతర్ చేస్తూ చైర్ పర్సన్ ఛాంబర్లో ఆమె భర్త శ్రీరామచంద్రమూర్తి (రాము) ఆధ్వర్యంలో పలువురు నాయకులు వైసిపి కార్యకర్తకు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారని జనసేన నాయకులు రిటర్నింగ్ అధికారికి, జిల్లా కలెక్టర్‌కు రెండు రోజులు క్రితం ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. సదరు ఫిర్యాదుపై తీవ్రంగా స్పందించిన అధికారులు ఎన్నికల కోడ్ అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడంతో కమీషనర్ రవికుమార్ చైర్‌పర్సన్ ఛాంబర్‌కు తాళం వేశారు. అలాగే పుట్టినరోజు వేడుకల్లో పాలొ న్న వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కమీషనర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

**చైర్మన్ ఛాంబర్ అడ్డాగా రాజకీయం..**
గొల్లప్రోలు నగర పంచాయతీలో గల చైర్మన్ ఛాంబర్‌ను ఆమె భర్త రాము ఇష్టానుసారంగా వాడుకున్నారని జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. కోడ్‌ను సైతం లెక్కచేయకుండా రాజకీయాలకు నిలయంగా ఛాంబర్‌ను ఉపయోగించుకోవడంపై విమర్శలు వినిపిస్తు న్నాయి.

# ద్వారకా తిరుమలేశునికి దుర్గమ్మ పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, మే 22, ప్రభాత'వార్త' :** అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ ద్వారకా తిరుమలేశునికి పట్టువస్త్ర సమర్పణ కార్యక్రమం బుధవారం జరిగింది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు బుధవారం నాడు ఈ పట్టువస్త్ర సమర్పణను ద్వారకా తిరుమలలో చేశారు. ద్వారకా తిరుమలలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి తిరు కళ్యాణోత్సవాల సందర్భంగా ఈ పట్టువస్త్ర సమర్పణ చేస్తున్నట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు,. ఈ సందర్భంగా పట్టువస్త్రాలను మంగళవాయిద్యాల నడుమ ద్వారకా తిరుమలవాసుని ఆలయానికి చేరుకున్న ఇఒకు అక్కడ ద్వారకా తిరుమల ఆలయ ఇఒ వేదమంత్రాల నడుమ స్వాగతం పలికి శ్రీ స్వామివారి సన్నిధికి తోడ్కొని వెళ్ళి పట్టువస్త్ర సమర్పణ చేశారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇఒ కెఎస్ రామారావు కు మెమొంటో, ప్రసాదాలు, శేషవస్త్రాలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

**- నేడు పౌర్ణమి గిరి ప్రదక్షణ:**
ఈనెల 23వ తేదీన వైశాఖ పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు ఉదయం 5.55 గంటలకు శ్రీ కామధేను మాత అమ్మవారి వద్ద నుండి ఈ గిరి ప్రదక్షణ ప్రారంభమై కుమ్మరి పాలెం, నాలుగు స్థంబాల సెంటర్, కబేళా, సితార, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేత, నెహ్రు బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి ద్వారా ఉదయం 9 గంటలకు మహామండ పంకు చేరుకుంటుం దన్నారు. సుమారు 7 కిమి సాగే ఈ యాత్ర అనంతరం భక్తులు దుర్గమ్మను దర్శించుకుంటారన్నారు.



పట్టువస్త్ర సమర్పణ అనంతరం ఇఒ కెఎస్‌రామారావుకు ద్వారకా తిరుమల వాసుని మెమొంటో అందజేస్తున్న దృశ్యం

**- అలరించిన దక్షయజ్ఞం హరికథాగానం:**
దుర్గమ్మ ఆలయంలో ధర్మపథంలో భాగంగా బుధవారం జరిగిన దక్షయజ్ఞం హరికథాగానం భక్తులకు విశేషంగా అలరించింది. బెజ్జంకి నాగమణి భాగవతారిణి చేసిన ఈ హరికథా గానానికి వయోలిన్‌తో చావలి శ్రీనివాసరావు, మృదంగా లక్ష్మీనారాయణలు సహకరించారు.

**- బంగారు తాపడం పనులకు విరాళం:**
దుర్గమ్మ ఆలయంలో జరిగే బంగారు తాపడం పనులకు బుధవారం విజయవాడకు చెందిన రెండుచింతల సత్యనారాయణ రు.1,40,000 లను ఇఒకు విరాళంగా అందించారు.

వారికి దుర్గమ్మ దర్శనం కల్పించిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అధికారులందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# మేడిగడ్డను పరిశీలించిన సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్ బృందం

## త్వరలో కేంద్ర సాయిల్, మెటీరియల్ రిసెర్చ్ నిపుణులు సందర్శించే అవకాశం

**హైదరాబాద్, మే 22,ప్రభాతవార్త:** కాళేశ్వరం పునరుద్దరణకు తెలంగాణ ప్రభుత్వం మరమ్మ తులు చేపడుతున్న నేపథ్యంలో బుధవారం మేడిగడ్డను సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్ నిపుణులు బ్యారేజిని సందర్శించారు. ఎన్‌డిఎస్‌ఏ నిపుణుల కమిటి చంద్రశేఖర్ అయ్యర్ నేతృ త్వంలో వేయగా అది ఇప్పటికే మధ్యంతర నివేదిక రాష్ట్రప్రభుత్వంకు ఇచ్చింది. వర్షాకాలం లోగా మరమ్మతులు చేపట్టాలని అదే విధంగా గేట్లు ఎత్తి ఉంచాలని చంద్రశేఖర్ అయ్యర్ కమిటి ఇప్పటికే తన నివేదికలో స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గతంలో ముఖ్యమంత్రి కేసిఆర్‌లా మూర్ఖంగా నిర్ణయాలుతీసుకోకుండా ఎన్‌డిఎస్‌ఏ నిపుణులతో చర్చించి సమగ్ర పరీక్షల అనంతరం మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజిల మరమ్మతును చేపట్టాలని నిర్ణయానికి వచ్చింది. ఇటీవల జరిగిన కేబినెట్‌లో కూడా గత ప్రభుత్వపాలకుల రీతిలో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని నాసిరక కట్టడాలతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి మనం అబాసుపాలు కావొద్దని ఖచ్చి తమైన నిర్ణయం తీసుకొని దానికి అనుగుణంగానే చర్యలుచేపడుతోన్నది. బ్యారేజిల వద్ద పరీక్షలు కూడా స్థానికంగా ఉండే సంస్థలు కాకుండా ఎన్‌డిఎస్‌ఏ కమిటి సూచించిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలచేత చేయిస్తున్నది. ఆనకట్టవద్ద భూమిభౌతిక స్థితిని కూడా అంచనావేయడానికి ఢిల్లీలోని సెంట్రల్ సాయిల్ అండ్ మెటిరియల్ రిసెర్చ్ స్టేషన్ హైదరాబాద్ ఎన్‌జిఐఆర్‌ఐ నిపు ణులను కూడా పరిశీలించాలని తెలంగాణ ప్రభు త్వంకు ఎన్‌డిఎస్‌ఏ సంస్థ సూచించింది. తెలం గాణ ప్రభుత్వం అభ్యర్థన మేరకు పూణెకు చెందిన సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్‌స్టేషన్ నిపుణులు మేడిగడ్డకు చేరుకొని బ్యారేజిలో దెబ్బతిన్న కుంగిన ఏడో బ్లాక్ ప్రాంతాన్ని పరిశీ లించింది.

ఎన్‌జిఆర్‌ఐ ప్రతినిధులు కూడా వచ్చే రెండు మూడు రోజుల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడానికి సమాయత్తం అవుతున్నట్లు తెలిసింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేశాక అక్కడ బొగ్గు నిల్వలు ఉన్నాయా లేక భూమిలోపల పొరల్లో బలం ఎంతగా ఉందనే అంశంపై ఏప పరీక్షలు చేపట్టాలో నిర్ణయించే అవకాశం ఉంది. వీలైనంత తర్వరగా పరీక్షలు ప్రారంభించాలని ప్రభుత్వం కేంద్ర రంగ సంస్థలపై ఒత్తిడి పెంచింది. ఎన్‌డిఎస్‌ఏ నిపుణుల కమిటి సిఫార్సు చేసిన పరీక్షల్లో కొన్ని వర్షాకాలంలో కంటే ముందు పూర్తి చేయాలని భావిస్తోంది. వర్షాలు పడితే ఒకసారి బ్యారేజిల్లోకి నీటి ప్రవాహం ప్రారంభమైతే ఈ పరీక్షలు చేపట్టడానికి ఆటకం కలిగే అవకాశం ఉన్నందున త్వరితగతిన పరీక్షలు ప్రారంభించాలని సర్కార్ భావిస్తోంది. మేడిగడ్డ బ్యారేజి తాత్కాలిక మరమ్మతు పనులు ఇప్పటికే ప్రారంభమైనాయి. కుంగిన దెబ్బతిన్న ప్రాంతంలో 11గేట్లు ఉండగా అందులో ఎనిమిది గేట్లు మూసి ఉన్నాయి. ఆనకట్ట పునురుద్దరణలో భాగంగా తొలుత 15వగేటును గత శుక్రవారం ఎత్తినారు. వరదప్రవాహానికి గేట్ల మధ్య ఇరుక్కున్న చెత్తచె దారంను తీయిస్తున్నారు. వర్షాకాలంలో వరదను తట్టుకొనేలా ఏడో బ్లాక్‌లోని షీట్‌పైల్స్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# ఫరీద్‌కోట్ పార్లమెంట్ పరిశీలకుడిగా భట్టి

**పంజాబ్‌లో విక్రమార్క మూడు రోజుల ఎన్నికల ప్రచారం**

**ఏడవ దశలో పంజాబ్‌లో ఒకే విడత పోలింగ్**

**హైదరాబాద్, మే 22,ప్రభాతవార్త:** పంజాబ్ రాష్ట్రంలోని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం బయలుదేరి వెళ్ళరు. పంజాబ్‌లో 13 లోక్‌సభ నియోజకవర్గాలు ఉండగా ఫరీద్‌కోట్ పార్లమెంట్ స్థానానికి ఉపముఖ్యమంత్రి భట్టిని ప్రత్యేక పరిశీలకుడిగా కాంగ్రెస్ అదిష్టానం నియమించింది. పంజాబ్‌లో బహుముఖపోటీ ఉండటంతో భట్టి విక్రమార్కను



అక్కడ నియమించడం జరిగింది. పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు, భారతీయ జనతాపార్టీ, శిరోమణి అకాలీదళ్, బహుజన సమాజ్‌పార్టీ, కాంగ్రెస్ పార్టీలు అక్కడ ఎన్నికల బరిలో దిగాయి. ప్రచారం ఇప్పుడిప్పుడే ఊపందుకొంది. గురు,శుక్ర,శని వారాలు భట్టి అక్కడే క్యాడర్‌లో సమరత్సోహం నింపుతారు. అంతేకాదు పార్టీ శ్రేణుల్లో సమన్వయం టీమ్‌వర్క్ వంటి అంశాలను బోధించి దిశనిర్ధేశనం చేయ బోతున్నారు. పంజాబ్‌లో పోల్‌మేనేజ్‌మెం ట్‌కోసం ప్రత్యేక పరిశీలకుడిగా ఆయన బాధ్యతలు సమర్ధ వంతంగా నిర్వహించడానికి తనకున్న అనుబ వాన్ని ఉపయోగించనున్నారు. జూన్1న చివరి దశలో ఎన్నికలు ఇక్కడ జరుగబోతున్నాయి. పం జాబ్‌లో 2,14,61739మంది ఓటర్లు ఆరోజున తమ ఓటు హక్కును విని యోగించుకోబోతు న్నారు. ఇందులో 18 -19 ఏళ్ళ మధ్యలో ఉండే వయోజనులు 5,38,715 మంది కొత్తగా ఓటు వేయబోతున్నారు. పంజాబ్‌లో మొత్తం 24,451 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో గ్రామాలలో 16,517పోలింగ్ కేంద్రాలు, పట్టణ నగరకేంద్రాలు 7934పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

# మహిళా క్రికెటర్లకోసం డొమెస్టిక్ లీగ్స్..ప్రత్యేక అకాడెమీ

## నిజామాబాద్‌లో 6ఎకరాల్లో క్రికెట్ స్టేడియం నిర్మాణం

## హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు, కార్యదర్శి దేవరాజ్



**నిజామాబాద్, మే 22, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో డబ్ల్యూపిఎల్ వంటి లీగ్స్‌లో రాణిం చేలా రాష్ట్రంలోని మహిళా క్రికెటర్లకు ప్రత్యేక తర్ఫీదు ఇస్తామని హైదరాబాద్ క్రికెట్ అసోసి యేషన్ (హెచ్‌సిఏ) అధ్యక్షులు అర్శనపల్లి జగన్మో హన్‌రావు తెలిపారు. బుధవారం నిజామాబాద్ గిరిరాజ్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమానికి జగన్మోహన్‌రావు, హెచ్‌సిఏ ప్రధాన కార్యదర్శి దేవరాజ్,కోశాధికారి సీజే శ్రీనివాస్ ముఖ్యఅతి ధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ఈశిబిరంలో అబ్బాయిలకంటే అమ్మాయిలే ఎక్కువమంది కనిపి స్తుండటం శుభపరిణామం అన్నారు. క్రికెట్‌కు అమ్మా యిలు, వారి తల్లిదండ్రులు ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలోపెట్టుకుని తాము కూడా వారిని అన్ని విధాలా ప్రోత్సాహం అందించేం దుకు కృషి చేస్తామన్నారు. దేశంలోనే తొలిసారిగా మహిళా క్రికెటర్ల కోసం డొమెస్టిక్ లీగ్స్‌ను ప్రవేశపెడు తున్నట్లు దేవరాజ్ వెల్లడించారు. అమ్మాయిలకు త్వరలో ఒక ప్రత్యేక క్రికెట్ అకా డమీని ఏర్పాటు చేస్తామని దేవరాజ్ తెలిపారు.

**6ఎకరాల్లో కొత్తస్టేడియం:** నిజామాబాద్‌లో 6ఎకరాల్లో కొత్త స్టేడియం నిర్మిస్తాని, వచ్చేఏడాది అక్కడే సమ్మర్ క్యాంప్ నిర్వహించుకునేలా ఏర్పాటు చేస్తామని సీజే శ్రీనివాస్ అన్నారు. ఈజిల్లాకే చెందిన బాక్సర్ నిఖత్‌జరీన్‌ను ఆదర్శంగా తీసుకుని మహిళా క్రికెటర్లు మరింత మంది ముందుకు రావాలని ,ఆస్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రసేన్‌రెడ్డి, సెక్రటరీ వెంకట్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు డాక్టరేట్ అందజేస్తున్న గవర్నర్

# విద్యార్థులు సమాజ హితం కోసం కృషి చేయాలి

## ప్రపంచ గతిని మార్చే శక్తి విద్యకే ఉంది

## విజ్ఞానం నైపుణ్యం దేశాభివృద్ధికి సోపానాలు

## రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

**వెంకటాచలం (నెల్లూరు) మే 22 ప్రభాతవార్త** విద్యార్థులందరూ జీవితంలో నైతిక విలువలు పాటిస్తూ సమాజ హితం కోసం కృషి చేయాలని ప్రపంచ గతిని మార్చే శక్తి విద్యకే ఉందిని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జరిగే 8,9, స్నాతకోత్సవ వేడుకుల్లో బుధవారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. అనంతరం గవర్నర్ మాట్లడుతూ విద్యార్థులు అందరు ఒక లక్ష్యం నిర్దేశించుకోని లక్ష్యం నేరవేరేందుకు సంకల్ప,పట్టుదల కలిగి ఉండాలన్నారు. పెద్ద కలలు కనడానికి సంకోచుకూడదని బయట ప్రపంచంలో మీకోసం ఎదురుచూసే ఆపరియితమైన అవకాశాలు ఆపరిమిత సామ ర్ధ్యాలు సద్వినియోగం చేసుకునే దిశగా ప్రయాణం సాగించాలన్నారు. మీరు సాధించి డిగ్రీలు వ్యక్తిగత యోగ్యతకు నిదర్శనమని, సమాజనికి సేవా చేయడానికి ఒక సోపాన మన్నారు. కరుణ,సమగ్రత,గౌరవాని,నోక్కి చేప్పే సాంప్రదాయ విలువలను విద్యార్థులందరు స్వీకరించాలన్నారు. డిజిటల్ విప్లవాణి విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. విద్యా వంతులు సమాజ సేవకు తమ వంతు సహకారం అందించాలని, ముఖ్యంగా పేదిరిక నిర్మాలకు విద్యార్థులు సహకారం చాల అవసరమన్నారు. లక్ష్య గోప్పగా ఉంటే ఫలితాలు కూడ గోప్పగా ఉంటాయన్నారు. డిజిటల్ విద్యాను నగరాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు సమానంగా అందించాలని గవర్నర్ సూచించారు. పపంచానికి ఉత్తమైదాని అందించితే ప్రపంచము మనకు ఉత్తమైన దానిని అందిస్తుందని అబ్దుల్ కలమ్ మాట్లలు మనకు స్ఫూర్తి కావలన్నారు. స్థాపించిన కోద్ది కాలనికి న్యాక్ ఎ గ్రేడ్ సాధించిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ భవిష్యత్తులో మరిన్ని విజయ అవకాశాలు వరించాలని ఆశిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. యూనివర్శిటిలో మౌలిక వసతులు భవనాలు,మెయిన్‌గేట్ అర్చి,అంతర్గత రహదారులు ఉన్నత స్థాయి మౌలిక సదుపాయాలు చక్కగా ఉన్నాయన్నారు. 20 మందికి 29 బంగారు పతకాలు,21 మందికి పరిశోధన డాక్టరేట్లు ను గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులు మీదగా అందజేశారు. ఈకార్యక్రములో ఉపకులపతి ఆచార్య సుందరవల్లి జిల్లా కలెక్టర్ హరినారాయణన్,ఎస్పీ హరీఫ్ హఫీజ్,జాయింట్ కలెక్టర్ సేదు మాదవ్ రిజీస్ట్రార్ రామచంద్రారెడ్డి వివిఎస్‌యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గత రెండు సంవత్సరాల్లో సాధించిన విజయాలు శ్రేణి అంచనాలను మించడమే కాకుండా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ శక్తి వంతమైన విద్య,పరిశోధన ప్రకృతి ధృశ్యాన్ని ప్రతిబిం బిస్తుందని గవర్నర్ అన్నారు.

విశ్వవిద్యాలయం విద్యార్థులకు అనుకూలమైన వాతావరణాని సృష్టించడం, విద్యా నైపుణ్యాని సులభతరం చేయడం కోసం అత్యాదునిక భవనాలు నిర్మించి మౌలిక సదుపాయాల అభివృద్ధికి గణనీయమైన చర్యలు తీసుకుందని గవర్నర్ పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ విద్యార్థుల అంకితబావం కృషి,జీవితంలో ఒక ముఖ్యమైన మైలు రాయిని చేరుకోవడానికి దోహదం చేశాయని,నైపుణ్యాలను విలువలతో ఖచ్చితంగా ప్రపంచముపై సానుకుల ప్రభావాని చూపగలన్నారు.

# రూ.2లక్షలు లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన పరిశ్రమల శాఖ జిఎం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 22, ప్రభాతవార్త :** ఏపీ ప్రభుత్వ పరిశ్రమల శాఖ కాకినాడ జిల్లా జనరల్ మేనేజర్ టీ.మురళీ బుధవారం రాత్రి ఏసీబీ వలలో చిక్కారు. కాకినాడ ప్రాంతానికి చెందిన శ్రీముఖ ఐస్ ఫ్యాక్టరీ యజమాని పెమ్మాడి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు వల పన్ని పట్టుకున్నారు. పరిశ్రమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సీడీ కోసం బాధితుడు జీఎంను కలిశారు. ఇందుకు గానూ రూ.2లక్షలు మురళీ డిమాండ్ చేశారు.

బాధితుడు చేసేదిలేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు బుధవారం రాత్రి జిల్లా పరిశ్రమల కేంద్రంలో డబ్బులు తీసుకుంటుండగా జీఎంను రెడ్ హ్యాండెడ్‌గా అధికారులు పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు.

# ఎస్పీ, కాంగ్రెస్ రెండూ పాక్ సానుభూతిపరులే..

## లక్నో ప్రచారంలో ప్రధాని మోడీ



**లక్నో, మే 22:** పాకిస్థాన్ వద్ద అణుబాంబులు న్నాయంటూ దేశప్రజలను భయపెట్టేందుకు కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు తీవ్రంగా ప్రయ త్నిస్తున్నాయని ప్రధాని నరేంద్రమోడీ ఆరో పించారు. ఆ రెండు పార్టీలు పాకిస్థాన్‌కు సాను భూతిపరులుగా ఉన్నాయని తీవ్ర విమర్శలు చేసారు. లోక్‌సభ ఎన్నికల క్రమంలో చివరి విడత ఎన్నికలకోసం యుపిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్న మోడీ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీలపై తీవ్ర వ్యాఖ్యలుచేసారు. 2017లో యూపిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి ప్రచారంచేసిన ఈ రెండుపార్టీలు ఓటమి చవిచూసాయని, ప్రస్తుతం మళ్లీ అవి కలిసి ప్రచారంచేయడం తనకు ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఒకప్పుడు ఉగ్రవాదం పేరుతో మనల్ని బెదిరించినవారు ప్రస్తుతం ఆహార ధాన్యాలకోసం అల్లాడుతున్నారని, పాకిస్థాన్ పని అయిపోయింద న్నారు. కానీ ఆదేశ సానుభూతిపరులైన ఎస్పీ, కాంగ్రెస్‌లు మాత్రం దేశాన్ని భయపెట్టేపనిలో బిజీగా ఉన్నాయన్నారు. పాక్‌వద్ద అణుబాంబు లున్నాయనిమనం భయపడాలని వారంటున్నా రని, ఈ 56 అంగుళాల ఛాతీగురించి వారికి తెలియదా ఇది వారి బలహీన కాంగ్రెస్‌ప్రభుత్వం కాదు. బలమైన మోడీ సర్కార్. చమనల్ని బెదిరించాలని ప్రయత్నించేవారిని భారత్ వదిలిపెట్టదని, వారి దేశరుంలోకి వెళ్లి మరీ వాళ్ల అంతుచూసిందనిమోడీ అన్నారు. బిజెపి బస్తీ లోక్‌సభ అభ్యర్థి హరిష్ ద్వివేదికి మద్దతుగా మోడీ ఎన్నికల ప్రచారంచేసారు. శ్రవస్థిలో జరిగిన ర్యాలీలోమాట్లాడుతూ విపక్ష ఇండియ ఆకూటమికి మతతత్వం తీవ్రజాతి వివక్ష బంధుప్రీతం వంటి వ్యాధులున్నాయని ఇవికేన్సర్ కంటేప్రమాదకరమైనవ్యాధులని అన్నారు. మోడీ దేశవ్యాప్తంగా నాలుగు కోట్లమంది పేదలకు ఇళ్ల ఇచ్చారని, ఇపుడు సమాజ్‌వాది, కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే అన్నింటినీ తారుమారు చేస్తారని హెచ్చరించారు. విపక్షాలు గెలిస్తే పేదలకు తాము నిర్మించినిళ్లను గుంజుకుని వాటిని తమ ఓటుబ్యాంకుకు పంచివేస్తాయని ఆరోపించారు. తాను ప్రారంభించిన 50 కోట్లకుపైగా జన్‌ధన్ ఖాతాలను మూసివేసి ఆ డబ్బును వారు లాగేసుకుంటారనివిమర్శించారు. మోడీప్రతిగ్రామానికివిద్యుత్ సౌకర్యం కల్పిస్తే విపక్షాలు విద్యుత్‌కనెక్షన్ కట్‌చేసి మళ్లీ చికట్లోకి తీసుకెళతాయని అన్నారు. బిజెపి ప్రతి ఇంటికీ మంచినీరు ఇస్తే విపక్షాలు మీ ఇంటిపంపులనుంచి నీటినితీసుకువెళ్లిపోతాయని విమర్శించారు. 60 ఏళ్లగా ఏమిచేయనివారు మోడీని కట్టడిచేయాలని అందరూ ఏకమయ్యారనిమోడీ ఎద్దేవాచేసారు. యూపీలో అదే పాత ఫ్లాప్ సినామాతో అదే పాత క్యారెక్టర్లు, పాత డైలాగ్‌లతో ఇద్దరు వారస త్వనేతలు బయలుదేరారని ఎద్దేవా చేసారు. కానీ వారి ప్రయత్నాలు ఫలించబోవన్నారు.

# తల్లికి కుమార్తె నుంచి భరణం

## ఇండోర్ కోర్టు తీర్పు

**ఇండోర్,మే 22:** తల్లిదండ్రుల ఆస్తిలో హక్కు కోరే కుమార్తెకు కన్నతల్లి ఆలనా పాలనా చూసు కోవాల్సిన బాధ్యత కూడా ఉంటుందని మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్ కోర్టు స్పష్టం చేసింది. వయోధికరాలైన మాతృమూర్తికి జీవన వ్యయం కింద భరణం చెల్లించాలని కుమార్తెను ఆదేశిస్తూ ఆదనపు ప్రిన్సిపల్ జగ్జిమాయ విశ్వలాల్ తీర్పు వెలువరించారు. 78 ఏళ్ల తల్లికి 55 ఏళ్ల కూతురు ఎకైకసంతానం. కొవిడ్ విజృంభణ సమయంలో ఇంటినుంచి కుమార్తె తరిమివే యడంతో ఆ వృద్ధురాలు కోర్టును ఆశ్రయిం చింది. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో డ్రైవర్‌గా పని చేసిన పిటిషన్ భర్త 2001లో మరణిం చారు. ఆ తర్వాత తల్లిని తన ఇంట్లో ఉండా ల్సిందిగా కుమార్తె ఆహ్వానించింది. ఆమె వార సత్వ ఆస్తి అయిన ఇంటిని విక్రయించేలా చేసింది. తండ్రి భవిష్యనిధి ఖాతాలోని డబ్బు నూ తీసుకుంది. 2020 మార్చిలో లాక్‌డౌన్ ప్రకటించినప్పుడు తల్లిని చిత్ర హింసలు పెట్టి ఇంట్లోంచి తరిమేసింది. కుమార్తె చీరల దుకాణం నడుపుతూ నెలకు రూ.22,000 వరకు ఆదాయం ఆర్జిస్తోందని పిటిషన్‌లో వృద్ధురాలు పేర్కొంది. దాంతో తల్లిని పోషించగల స్తోమత ఉందని కోర్టు తేల్చింది. వృద్ధరాలికి 3,000 చోప్పున భరణం చెల్లించాలిన కుమార్తెను ఆదేశించింది.

# మత్స్యకార వివాదాల పరిష్కారానికి కమిటీ

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మత్స్యకార వివాదాలకు సంబంధించి వాటి పరిష్కారానికి ఒక కమిటీని నియమించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. వివిధ తెగలను మత్స్య శాఖలో చేరుస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే కొన్ని తెగలకు మత్స్యకార సహకార సంఘాల్లో సభ్యత్వం ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో ఆ తెగలను పరిగణలోకి తీసుకోకపోవడంపై దాఖలైన సుమారు 28 పిటీషన్లపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నగేశ్ తీర్పు చెప్పారు. వివాదాల పరిష్కారం కోసం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేవించారు. ఈ నిపుణుల కమిటీని 3 నెలలో ఏర్పాటు చేసి, మరో మూడు నెలల్లో నివేదికివ్వాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నివేదిక అందాక ప్రభుత్వం దానిపై ఒక నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కాగా బెస్త బోయి, గంగపుత్ర, గూండ్ల తెగలను చేపలు పట్టే వృత్తికి సంబంధించి పరిగణనలోకి తీసుకోకపోవడంపై నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం లేదా, ఈ వివాదాన్ని వెనకబడిన తరగతులక మిషన్‌కు నివేదించాలంటూ 2018 నుండి వేర్వేరుగా పిటీషన్లు దాఖలయ్యాయి. మత్స్యకారుల సహకార సంఘాల్లో ఈ తెగలకు సభ్యత్వం ఇవ్వకపోవడాన్ని పిటీషన్లు సవాల్ చేశారు.

# కేంద్ర హోంశాఖ కార్యాలయానికి బాంబు బెదిరింపు

**న్యూఢిల్లీ, మే 22:** కేంద్ర హోంమంత్రిత్వశాఖకు బాంబు బెదిరింపుకాల్‌రావడంతో అధికారులు వెంటనేఅప్రమత్తం అయ్యారు. నార్త్‌బ్లాక్‌లో ఉన్న హోంమంత్రి కార్యాలయానికి ఈకాల్ వచ్చిన వెంటనే ముందు ఆప్రాంతాన్ని పూర్తిగా ఖాళీచేయించారు. పోలీసులు సెక్యూరిటీ సిబ్బంది పూర్తిగా తమ అధీనంలోనికి తీసుకుని సమగ్ర తనిఖీలు చేసారు. ఈ కాల్ ఎక్కడినుంచి వచ్చింది? ఎవరు చేసారు. ఆవ్యక్తులు ఏ ప్రాం తానికి చెందినవారనే వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. బాంబ్ హెచ్చరిక కాల్‌చేయడంలో గత కారణాలను కూడా ఆరాతీస్తున్నారు. అయితే అధికారులు మాత్రం తక్షణ చరనయగా ముందు ఆ భవనాన్ని ఖాళీ చేయించి బాంబుడిస్పోజ బుల్





బృందాన్ని పంపించారు. భవనంలోని అ ణువణువూ సోధించి ఎలాంటి పేలుడు సామగ్రి లేదని నిర్ధా రించారు. అయితే దేశభద్రత ప్రజలకు సమగ్ర రక్షణ కల్పించడంలో హోంమం త్రిత్వశాఖ ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని, మంత్రిత్వ శాఖ కార్యాలయాల వద్దకూడా అత్యాధునిక భద్రతా సామగ్రినిఏర్పాటు చేసినట్లు హోంశాఖ వెల్లడించింది.

# అమెరికాలో రోడ్డుప్రమాదం: ముగ్గురు భారతీయులు దుర్మరణం

**జార్జియా, మే 22:** అమెరికాలోప్రాణాలు కోల్పో తున్న భారతీయుల సంఖ్య క్రమేపీ పెరుగు తోంది. ఉన్నత విద్యను అభ్యసించేందుకువెళ్లి రోడ్డుప్రమాదాలు, హత్యలకు గరై ప్రాణాలు విడు స్తున్నారు. తాజాగా జార్జియా రాష్ట్రంలోని అల్ఫా రెట్టాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు భారతీయ విద్యార్థులు ప్రాణాలు కోల్పో యారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వీరందరూ 18ఏళ్లవయసు వారే కావడం విషాదం. మృతుల్లో ఇద్దరు యువతులు ఉన్నారు. ఈనెల 14న జరిగిన ఈఘటన తాజాగా వెలు



గులోకి వచ్చింది. అతివేగమే ప్రమాదానికి కారణ మని పోలీసులు నిర్ధారించారు. మృతులను అల్ఫారెట్టా హైస్కూల్, జార్జియా యూనివర్సిటీకి చెందిన ఆర్యన్‌జోషి, శ్రియ అవసరాల, అన్వి శర్మలుగా గుర్తించారు. వీరిలో శ్రీయ అవసరాల తెలుగమ్మాయి. రిత్విక్ సోమేపల్లి, మహ్మద్ లియాకత్‌లు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలోకారును డ్రైవ్‌చేసింది లియాకత్ అని పోలీసులు తెలిపారు.

అతివేగం కారణంగా కారుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వాహనం బోల్తాపడినట్లుచెప్పారు. ఆర్యన్‌జోషి, శ్రియ అవసరాల అక్కడికక్కడే మృతిచెందగా అన్విశర్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు.

# సెల్‌ఫోన్లు దొంగిలిస్తున్న ముఠా పట్టివేత

## నిందితుల్లో నలుగురు మైనర్లు

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో ఒంటరిగా వెళుతున్న వారిపై రెప్ప పాటులో దాడిచేసి వారి వద్ద వుండే సెల్‌ఫోన్‌లు దోచుకుంటున్న ఓ ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లతో పాటు రెండు బైక్‌లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితుల్లో నలుగురు మైనర్లు వుండడం గమనార్హం. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. శివార్లలోని నేరెడ్‌మెట్‌కు చెందిన కటికెల రోహన్ అలియాస్ శివ (19), తిరుమల్‌గిరికి చెందిన విడి వివియన్ రాజ్ (19)తో పాటు నలుగురు మైనర్లు ఒక ముఠాగా ఏర్పడి రాత్రి వేళల్లో ఉత్తర మండలంతో పాటు శివార్లలోని పలుచోట్ల ఒంటరిగా వెళ్లేవారిపై దాడిచేసివారిచేతుల్లో వున్న సెల్‌ఫోన్లను దోచుకుని ఉడాయిస్తున్నారు. ఈ ముఠా ఇప్పటివరకు తిరుమల్‌గిరి, మార్కెట్, నేరెడ్‌మెట్ పోలీసు స్టేషన్ల పరిధుల్లో మూడు చోరీలకు పాల్పడ్డాయి. కాగా ఈ ముఠాదోచు కున్న సెల్‌ఫోన్లను సికింద్రాబాద్‌లోని లాల్ బజార్‌కు చెందిన యుగెన్‌అలెక్స్ (19), నర్పట్ సింగ్ (19), మల్కాజిగిరికి చెందిన సిరిగిరి రాజ్ కుమార్ (25)కు తక్కువ ధరకు అమ్మారు. ఇలా వచ్చిన డబ్బులతో నేరగాళ్లు జల్సాలు చేశారు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితులపై నిఘా వుంచి మంగళవారం రాత్రి పట్టు కున్నారు. నిందితులతో పాటు చోరీ వస్తువులను ఖరీదు చేసిన వారిని కూడా అరెస్టు చేశారు. నిందితుల వద్ద మూడు ఖరీదైన సెల్‌ఫోన్లతో పాటు దోపిడి సమయంలో వాడిన రెండుబైక్‌లను జప్తు చేశారు.

# ప్రాణం తీసిన భూతగాదాలు

## పురుగుల మందు సేవించి తల్లీకూతురు ఆత్మహత్య

**అలంపూర్ మే 22 ప్రభాతవార్త :** భూతగాదాలు, కుటుంబ కలహాలు ఓ కుటుంబంలో విషాదాన్ని నింపాయి. ఈ ఘటన జోగుంళాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలోని ఏ-బుడిదపాడు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం మేరకు ఏ-బుడిదపాడు గ్రామానికి చెందిన మాల నరసింహులు తన భార్య వరలక్ష్మి (39), కూతురు అనురాధ(18) భూతగాదాలు, కుటుంబ కలహాల నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 6గంటల సమయంలో ఇంట్లో పురుగుల మందు తాగారు. ఈ ఘటనలో వరలక్ష్మి, అనురాధ పరిస్థితి విషమించడంతో హుటాహుటిన కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందేలోపే ఇద్దరు మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మాల నరసింహులు మాత్రం ఆత్మహత్య చేసుకోవాలని భావించినా పురుగుల మందు తాగడానికి భయపడ్డాడు. అయితే తన కళ్ళ ముందే భార్య, కూతురు చనిపోవడంతో కుప్ప కూలిపోయాడు. గత కొన్ని రోజులుగా అన్నదమ్ములకు మధ్య భూతగాదాలు ఉన్నాయి ఎన్నో సార్లు ఒకరిపై ఒకరు దుర్భాషలాడుకోవడం గొడవలు చేసుకున్నట్లు తెలిసింది.

అయితే, కొడుకు చదువు పెళ్లి కోసం చాలా ఇబ్బందులు గురవుతున్నామని తమకు వారసత్వం కింద ఇచ్చిన భూములు సీలింగ్ ఉండడంతో ఎవరు కొనడం లేదని భావించి ఎన్నోసార్లు అన్నదమ్ములతో మాల నర్సింహులు ప్రాదేయపడ్డాడు. తన కుటుంబానికి ఎవరూ సహకరించడం లేదని భావించి మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి చనిపోవాలని పురుగుల మందు సేవించాడు. ఈ ఘటనలో తల్లి కుతూరు మృతి చెందారు. కొడుకు హైదరాబాద్‌లో చదువు కుంటున్నట్లు తెలిసింది.

# కారులో ఊపిరాడక చిన్నారి మృతి

## ఆలస్యంగా గుర్తించిన తల్లిదండ్రులు

**మణుగూరు, మే 22 ప్రభాతవార్త:** కార్డు డోర్లు లాక్ అవడంతో ఊపిరాడక చిన్నారి మృతి చెందిన సంఘటన మణుగూరు మండలం సాంబాయి గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు మండలం సాంబాయిగూడెంలో నివాసం ఉంటున్న మడకం సాయికుమార్, లిఖిత దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిలో మూడేళ్ల చిన్నారి కల్నీషా(3) మంగళవారం సాయంత్రం ఆరుబయట ఆడుకుంటూ ఇంటిపక్కన నిలిపి ఉన్న కారులోకి వెళ్లింది. కారులోకి వెళ్లి డోర్ వేసుకోగానే కార్ సెంట్రల్ లాంకింగ్ కావడంతో కారులో ఉన్న చిన్నారిని ఎవరూ గుర్తించలేదు. తెలిసిన వారి ఇంట్లో ఉండి ఉండవచ్చునని భావించిన చిన్నారి తల్లిదండ్రులు పాప కోసం వెతుకులాట ప్రారంభించారు. ఈ క్రమంలో కారులో చిన్నారి ఇరుక్కుపోయిన విషయం గుర్తించేటప్పటికీ చిన్నారి మృతి చెందింది. ఆయినా చివరి ఆశతో హుటాహుటిన మణుగూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే చిన్నారి మృతి చెంది ఉందని వైద్యులు ధృవీకరించారు. దీంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. చిన్నారి కల్నీషా మృతితో సాంబాయిగూడెంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



కల్నీషా(ఫైల్), మృతికి కారణమైన కారు

# బుద్ధుని బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శం

## దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త :**గౌతమ బుద్ధుని బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శమని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వ్యక్తిత్వ వికాసమే లక్ష్యంగా సాగిన బుద్ధుని బోధనలు విప్లవాత్మకమైనవని తెలిపారు. గురువారం గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ప్రపంచ చరిత్రలోనే తొలి సామాజిక విప్లవకారుడు సంఘ సంస్కర్త గౌతమ బుద్ధుడు అని పేర్కొన్నారు. ఈ ప్రపంచానికి దారి చూపేవి బుద్ధుని ఉపదేశాలైన శాంతి, అహింస, కరుణలేనన్నారు. బుద్ధుడు సూచించిన అహింసామార్గంలో సాగించిన గాంధీజీ పోరాటమే దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టిందని గుర్తు చేశారు. తెలంగాణలో బయల్పడిన బౌద్ధ చైత్యాలు, స్థూపాలు తెలంగాణలో బౌద్ధ వైభవాన్ని చాటుతున్నాయని తెలిపారు. బుద్ధుని తొలి శిష్యులలో ఒకరైన కోడెనాగు తెలంగాణవాసి కావడం మనందరికీ గర్వకారణమన్నారు. అశాంతి, ఒత్తిడితో కొట్టు మిట్టాడుతున్న నేటి ప్రపంచానికి బుద్ధుని ప్రవచనాలు గొప్ప సాంత్వన కలిగిస్తాయని ఈ సందర్భంగా మంత్రి కొండా పేర్కొన్నారు.

# నేడు నాగార్జునసాగర్, హుస్సేన్ సాగర్‌లో బుద్ధ జయంతి

## పాల్గొననున్న పర్యాటక శాఖ మంత్రి జూపల్లి

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త :**గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా గురువారం నాగార్జున సాగర్, హుస్సేన్‌సాగర్‌లలో వేడుకలు జరుగనున్నాయి. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ వేడుకలకు హాజరు కానున్నారు. ఈసందర్భంగా మంత్రి జూపల్లి గురువారం ఉదయం 10గంటలకు నాగార్జున సాగర్‌లోని బుద్ధవనంలో బుద్ధునిపాదాల వద్ద పుష్పాంజలి ఘటించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. అలాగే, సాయంత్రం 4 గంటలకు హుస్సేన్ సాగర్‌లోని బుద్ధుని విగ్రహం వద్ద నిర్వహించే బుద్ధ జయంతి వేడుకల్లో మంత్రి జూపల్లి పాల్గొంటారు.

# కామాఖ్య ఆలయం దర్శించుకున్న ఉత్తమ్ దంపతులు

**హైదరాబాద్, మే22,ప్రభాతవార్త:** పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆయన సతీమణి పద్మావతి రెడ్డితో కలిసి గౌహతిలో విహారయాత్ర చేస్తూ బుధవారం కామాఖ్య ఆలయం దర్శించుకున్నారు. అస్సాం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎమ్మెల్యే రెకిబుద్దీన్ అహ్మద్ కామాఖ్య అమ్మవారిని దర్శించాలని పట్టుబట్టి తీసుకెళ్ళినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సుమారు 1500 వందల ఏళ్ల పురాత దేవాలయంలో రెకిబుద్దీన్ అహ్మద్ ప్రోద్బలంతో పూజలు నిర్వహించామని భారతదేశంలోని మతసామరస్యంకు ఇది ఒక ప్రబల ఉదాహరణ అని ఆయన తెలిపారు. ఇది ఇలా ఉంటే దైవ దర్శనంకు వెళ్ళిన ఉత్తమ్‌కుమార్‌పై బిజెపి నాయకుడుమహేశ్వర్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారు. యు టాక్స్ వసూలు చేశారని ఆయనచేసిన విమర్శలను పర్యటనలో ఉన్న ఉత్తమ్ తీవ్ర ఖండించారు.



# జూన్ 2నుంచి పెరగనున్న టోల్ రుసుము

**హైదరాబాద్,మే22,ప్రభాతవార్త:** జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ టోల్‌ప్లాజ్‌ల వద్ద జూన్ 2నుంచి టోల్ రుసుము పెరగనున్నాయి. ఏటా ఏప్రిల్1న రుసుము పెంచడం రివాజుగా వసున్నది. ఈసారీ లోక్‌సభ ఎన్నికల నేపథ్యం తో వాయిదా వేశారు. టోల్‌చార్జీల పెంపును వాయిదా వేయాలని ఎన్నికల సంఘం ఎన్‌హెచ్ ఏఐను ఆదేశించడంతో ఇన్నాళ్ళుబాదుడు కార్యక్రమం ఆలస్యంగా జరిగింది. చివరి ఎన్నికలు జూన్1న ముగుస్తాయి. ఆరోజు అర్ధరాత్రి నుంచి ఐదు శాతం పెరిగే అవకాశం ఉంది. టోల్‌ప్లాజాకు ఎన్‌హెచ్‌ఏ ఇప్పటికే ఆదేశాలు జారీచేసింది.

# రేషన్‌కార్డుకు కొత్త స్వరూపం

## కొత్తవాటి కోసం 19.93 లక్షలదరఖాస్తులు

**హైదరాబాద్, మే 22,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రేషన్‌కార్డుల స్వరూపం నవీకరించడానికి యోచిస్తున్నది. లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే కొత్త రేషన్‌కార్డుల జారీ కోసం అర్హులను ఎంపిక చేసే ప్రక్రియ కూడా ప్రారంభించే అవకాశం ఉంది. తెలంగాణలో సుమారు 20లక్షల కుటుంబాలు కొత్త రేషన్ కార్డుల కోసం నిరీక్షిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన అభయహస్తం పేరుతో సంక్షేమ పథకాలు ఆశించే ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పదిరోజులపాటు సాగిన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమానికి భారీగా స్పందన వచ్చింది. మొత్తంగా కోటి 25లక్షల 84వేల 383 దరఖాస్తులు రాగా ఇందులో ఒక కోటి ఐదు లక్షల91వేల 363 దరఖాస్తులు ఐదుగ్యారెంటీలలో లబ్ధికలిగించాలని చేసుకున్న దరఖాస్తులే ఉన్నాయి. 19,92,747 మంది తమ కుటుంబానికి రేషన్ కార్డులు కావాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకం తెల్లరేషన్‌కార్డుతో ముడిపడి ఉండటంతో ప్రజల నుంచి రేషన్ కార్డుకు అత్యంత డిమాండ్ ఉంది. పెళ్లి, ఉద్యోగ రీత్యా కుటుంబాలు విడిపడినప్పటికి కెసిఆర్‌పాలనలో కొత్త రేష్ కార్డులు జారీ చేయకపోవడంతో కొత్తగా ఏర్పడిన కుటుంబాలు కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం 89,98,546 రేషన్‌కార్డులు కలిగిన కుటుంబాలు ఉన్నాయి. వాటి స్వరూపం మార్చు చేసి ఆకర్షణీయంగా ఇవ్వాలని కొత్త ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేషన్‌కార్డులు వివిధ రూపాల్లో ఆయా పాలకుల అభిమతంకు తగినట్లు మార్పు చేస్తూ వచ్చారు. దారిద్ర్యరేఖకు దిగువ ఉన్నవారికి వైట్ రేషన్‌కార్డు ఎగువన ఉన్న మధ్యతరగతి జీవులకు గులాబీరేషన్ కార్డు ఉండేవి. కాలక్రమేణ పుస్తకాల రూపంలో రేషన్‌కార్డులు కూడా అచ్చు చేసి పంపిణీ చేశారు. తరువాత రేషన్ కార్డుల జారీకోసం కేంద్రాలు పెట్టి కుటుంబంతో సహా ఫోటోలు పొందుపరిచి రేషన్‌కార్డులు జారీచేశారు. ఆ రేషన్‌కార్డుల స్థానంలో ఆహారభద్రత కార్డులు వచ్చాయి. ప్రస్తుతం కొత్తగా జారీచేసే రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే రేషన్‌కార్డు కలిగి ఉన్న వారికి కొత్తతరహాలో స్మార్ట్ రేషన్‌కార్డు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.



# ఎన్నికల సమయంలోనే పీఓకెను తెరమీదకు తెచ్చిన బిజెపి: అసదుద్దీన్ ఓవైసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే22:** ఎన్నికల సమయంలోనే బిజెపి... పాక్ ఆక్రమిత కశ్మీర్ అంశాన్ని తెరపైకి తెస్తోందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి మండిపడ్డారు. పీఓకే భారత్‌లో అంతర్భాగమని తాము కూడా చెబుతున్నామని అన్నారు. కానీ పదేళ్ల పాలనలో దాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రధాని నరేంద్రమోడీ ఎలాంటి చర్యలు చేపట్టారని ప్రశ్నించారు. యుపిలోని ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఎస్‌ఎండిసికి రూ.25 కోట్ల ఫైన్

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిజిఎస్‌ఎండిసి)కి నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్జీటీ) షాక్ ఇచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని, ఇందుకు గాను 25 కోట్ల రూపాయల మేర జరిమానా విధిస్తూ ఎన్జీటీ నిర్ణయించింది. పర్యావరణ అనుమతులు లేకుండా మానేరు వాగులో ఇసుక అక్రమంగా తీయడాన్ని వ్యతిరేకిస్తూ సురేష్‌రెడ్డి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిటీషన్ వేశారు. సురేష్‌రెడ్డి వాదనలతో ఏకీభవించిన ఎన్జీటీ ఆయనకు అనుకూలంగా తీర్పు వెలవరించింది. 25 కోట్ల రూపాయలను గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు మూడు నెలలో చెల్లించాలంటూ ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలు పాటించేలా సంబంధిత జిల్లా కలెక్టరుకు, అధికారులకు మెమో సర్కులర్ చేయా లని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఎన్జీటీ ఆదేశించింది.

# రైతును రెచ్చగొడుతున్న ప్రతిపక్షాలు

**సన్న రకం వరి ధాన్యం పంట ప్రోత్సాహం కోసమే బోనస్**

**కెసిఆర్ కూడా రూ.150 సన్నవరికి బోనస్ ఇస్తా అన్నారు: కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి**

హైదరాబాద్, మే22,ప్రభాతవార్త: రైతులను ప్రతిపక్షపార్టీలు రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తుందని రాష్ట్రంలో సన్నాలు పండించే అవకాశం ఉన్నప్పటికి ఇక్కడ దొడ్డు రకం వేయడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి తిండి గింజలు దిగుమతి చేసుకుంటున్నామని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో అన్వేష్ మాట్లాడుతూ రెండు రోజులుగా ప్రతిపక్షాలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వంను బదనామ్ చేసే కుట్రలు చేస్తున్నాయని ఆయన అన్నారు. అసలు సన్నాలు దొడ్డు వడ్లు ఎన్ని పండిస్తారో లెక్కలు మీ దగ్గర ఉన్నాయా రాష్ట్రంలో ఏడాదికి 14లక్షల ఎకరాలలో సన్నరకాలు, 32లక్షల ఎకరాలలో దొడ్డు వడ్లు పండిస్తున్నారని గణాంకాలతో వివరించారు. రైతులను ఆదుకొనే ఉద్దేశ్యంతో సన్నవడ్ల సాగుకోసం ప్రోత్సహం ఇవ్వడానికి వాటికి బోనస్ ఐదువందల రూపాయలు ప్రకటించందని అన్నారు. జనగామ సభలో కెసిఆర్ కూడా సన్నాలకు 150రూపాయలు బోనస్ ఇస్తామని తెలిపారు. బాయిల్డ్ రైస్ మాత్రమే కేంద్రం తీసుకొంటుంది. 24లక్షల మె.ట బియ్యం రేషన్ ద్వారా పంపిణీచేస్తాం రేషన్ బియ్యం మిల్లర్ల వద్ద రీసైక్లీన్ అవుతాయి అని ఆయన అన్నారు. బిపిటిలోనూక శాతం ఎక్కువ . గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతును దోచుకుంది అని ఆయన ఆరోపించారు. రైతులకు కాంగ్రెస్ పాలనలో లాభం జరుగుతోంది ఎందుకంటే కేంద్రం ప్రకటించే మద్దతు ధర సన్నరకాలకు దొడ్డురకాలకు ఒకటే ఉంటదని కానీ మిల్లర్లు వాటిని ఎక్కువధరకు కొంటారని అందుకే రైతుకు లాభం కలిగేందుకు సన్నాలకు అదనంగా క్వింటాల్‌కు ఎంఎస్‌పి కంటే ఐదువందలు ధర వస్తుందని ఆయన తెలిపారు. పెద్ది సుదర్శన్ తప్పులు చేసినాడు కనుక ఆయనచేసిన తప్పులు మేం కూడా చేస్తున్నామనిభావిస్తున్నారనిఆయన దుయ్యబట్టారు.

# మోడీకి పూరీ జగన్నాథుడు భక్తుడట

**బిజెపి నాయకులు అహంకారంతో దేవుడిని అవమానపరుస్తున్నారు**

**టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్**



**హైదరాబాద్, మే22,ప్రభాతవార్త:** లోక్‌సభ ముగింపు దశకు చేరుకుంటున్న సమయంలో బిజెపి నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారని మోడీకి దేవుడు పూరి జగన్నాథుడు భక్తుడని పేర్కొనడం వారిలో మూర్ఖత్వం వెల్లడిస్తున్నదని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్ విమర్శించారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బిజెపి జాతీయ అధికార ప్రతినిధి సందీప్ పాత్ర మోడీకి జగన్నాథుడే భక్తుడని తీవ్రంగా తెలంగాణ కాంగ్రెస్ ఖండిస్తున్నదని అన్నారు. పూరి జగన్నాథుడి భక్తులు ఆగ్రహం చెందడంతో క్షమాపణలు చెప్పారని మూడు రోజులు ఉపవాస దీక్ష చేస్తానమని చెప్పడం సందీప్ పాత్ర భక్తులనుతప్పదోవ పట్టించడమే అనిఅన్నారు. భవిష్యత్‌లో మోడీ కృష్ణుడురాముడి స్వరూపం అని కూడా ప్రచారం చేసుకొంటారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికే మహ్మాతా గాంధీని చంపిన గాడ్సేను దేశభక్తుడుగా ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. ఐదు విడుతల్లో జరిగిన ఎన్నికల్లో బిజెపికి ప్రతికూల పరిస్థితి రావడంతో వచ్చే ఎన్నికల్లో వర్క్‌ఔట్ చేసుకుందామని ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని ఈ ఎన్నికలు మోడీకి కనువిప్పు అవుతుందని ఆయన తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ప్రజలకు సిఎస్‌బి హెచ్చరిక

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల అనేక రకాలుగా ప్రజలను మోసం చేస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలు పెరి గిపోతుండంతో ఈ తరహా నేరాలపై అన్ని వర్గాల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా వుండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సిఎస్‌బి) ఇంఛార్జి డైరక్టర్ మహేష్ భగవత్ కోరారు. అప్రమత్తత వల్ల నేరగాళ్ల ఆగడాలను నివారించవచ్చని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. భారత్‌తో పాటు విదేశాల్లో వుండే సైబర్ నేరగాళ్లు తాము పోలీసు అధికారులమని ఫోన్‌లు చేయడం, మీపై అనేకరకాల క్రిమినల్ కేసులున్నాయని బెదిరించి, వీడియో కాల్స్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ఘటనలు పెరిగిపోతున్నాయని ఆయన తెలిపారు. ఈ తరహా ఘటనలపై బాధితులు వెంటనే 193 0 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే వారికి న్యాయం జరిగే అవకాశం వుందని ఆయన వెల్లడించారు. ఎవరు పడితే వారు ఫోన్‌లు చేస్తూ తాము పోలీసు అధికారుల మని, బడా అధికారులమని చెబితే నమ్మవద్దని, ముఖ్యంగా వీడియో కాల్స్‌కు ఏమాత్రం స్పందించవద్దని ఆయన కోరారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తే నేరగాళ్లను పట్టుకునేందుకు వీలుంటుందని ఆయన తెలిపారు.

# ఉస్మానియా వర్సిటీ ఇంచార్జ్ విసిగా దాన కిషోర్

**హైదరాబాద్ (తార్నాక), మే 22 ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ చాన్స్‌లర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి, పుర పాలక పట్టణాభి వృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ బుధవారం భాద్యతలు స్వీకరించారు. పరిపాలనా భవన్‌కు చేరుకున్న దాన కిషోర్ మాజీ వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్ నుంచి బాధ్యతలు తీసుకు న్నారు. రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ, ఓఎస్డీ బి.రెడ్యా నాయక్ ఆయనకు స్వాగతం పలికారు. ఓ.యూకు వైస్ చాన్స్‌లర్‌గా భాధ్యతలు తీసు కోవటం గౌరవంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా దాన కిషోర్ పేర్కొన్నారు. తనకున్న పరిధి మేరకు ఓ.యూలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామి నిచ్చారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినప్పటికి ఓ.యూ విసిగా భాధ్యతలు తీసుకోవటం భిన్నమైన అనుభూతిని ఇచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా డిపార్ట్‌మెంట్ల ప్రిన్సిపల్స్, డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థి సంఘాల నాయకులతో ఆయన కాసేపు ముచ్చటించారు.



ఓ.యూ ఇంచార్జ్ విసిగా మాజీ విసి ప్రొ.రవీందర్ యాదవ్ నుంచి బాధ్యతలను స్వీకరిస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి దాన కిషోర్

# ఐఐసీటీలో ఘనంగా స్మైలింగ్ బుద్ధ స్వర్ణోత్సవ వేడుకలు

**హైదరాబాద్ (తార్నాక), మే 22 ప్రభాతవార్త :** తొలిసారి దేశంలో నిర్వహించిన అణుపరీక్ష(స్మైలింగ్ బుద్ద) జరిగి యాభై ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ అకాడమి ఆఫ్ సైన్సెస (టీఏఎస్), నేషనల్ అకాడమి ఆఫ్ సైన్సెస్, ఇండియా (ఎన్ఏఐఎస్ఐ)లోకల్ చాప్టర్ సంయుక్త ఆద్వర్యంలో బుధవారం స్వర్ణోత్సక వేడుకలను తార్నాక ఐఐసిటీలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా అటామిక్ ఎనర్జీ కమిషన్ మాజీ చైర్మన్, కేంద్ర కేబినెట్ శాస్త్ర సాంకేతిక సలహా కమిటీ మాజీ చైర్మన్ పద్మభూషణ్ డా. ఆర్.చిదంబరం పాల్గొని మే 1974 టెస్ట్ అండ్ బియాండ్ అనే అంశంపై మాట్లాడుతూ భారత దేశంలో తొలిసారి అణుపరీక్షలను 75 మందితో కూడిన బృందం నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ బృందంలో తాను కూడా సభ్యుడిగా వ్యవహరించానని గుర్తు చేశారు. అణుపరీక్ష నిర్వహించినప్పుడు ఆ శక్తితో అక్కడున్న రాళ్లు ఆవిరై కరిగిపోయాయన్నారు. అణుపరీక్షలతో దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న తమ పరిశోధనలకు అండగా నిలిచాయన్నారు. న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్(ఎన్ఎఫ్‌సి) చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటీవ్ డాక్టర్ కోమల్ కపూర్, టీఏఎస్ అధ్యక్షులు, సీసీఎంబీ మాజీ డైరెక్టర్ డా. మోహన్ రావు మాట్లాడుతూ దేశం గర్వించతగిన ఇలాంటి గొప్ప సంఘటనలను గుర్తు చేసుకోవడం ద్వార నేటి యువతను ప్రేరేపించవచ్చని తెలిపారు. అందుకోసం స్మైలింగ్ బుద్ద స్వర్ణోత్సవా వేడుకలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ సైన్స్ అకాడమి తెలంగాణలో సైన్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరిన్ని కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ సందర్భంగా డా.చిదంబరంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఏఎస్ ప్రధాన కార్యదర్శి, ఓ.యూ మాజీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.ఎస్. సత్యనారాయణ, కోశాధికారి ప్రొ.ఎస్.ఎం.రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ సభ్యురాలు డా.ఏ.జ్యోతి, యూజీసీ మాజీ సభ్యులు శివరాజ్ తధితరులు పాల్గొన్నారు.



పద్మభూషణ్ డా.చిందంబరంను సన్మానిస్తున్న సైన్స్ అకాడమి కార్యదర్శి ప్రొ.సత్యనారాయణ, సీసీఎంబీ మాజీ డైరెక్టర్ డా.మోహన్‌రావు తదితరులు

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాకేష్‌రెడ్డిని గెలిపించాలి: కెటిఆర్

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త:** ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగల రాకేష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని నాని గార్డెన్స్‌లో బుధవారం జరిగిన పట్టభద్రుల ఎన్నికల ప్రచార సభలో ముఖ్యఅతిథిగా కేటీఆర్ మాట్లాడారు. తెల్లారి లేస్తే బూతులు తిట్టడం, వెకిలి పనులు చేయడం కాంగ్రెస్ అభ్యర్థి లక్షణమని ఆరోపించారు. బెదిరింపులు చేయడం, దందాలు చేసినట్లు తీన్మార్ మల్లన్న అఫిడవిట్‌లో ఉన్నాయని తెలిపారు. 56 క్రిమినల్ కేసులు ఉన్న మహానుభావుడికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని విమర్శించారు. కాబట్టి అభ్యర్థుల గుణగణాలే చూసి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే ప్రభుత్వ హామీలపై నిలదీసే పరిస్థితి ఉంటదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వాగ్దానాలు ప్రజలు నమ్మి వారికి అవకాశం ఇచ్చారని, ఇప్పుడు బాధపడుతున్నారని స్పష్టం చేశారు. రుణా మాఫీలేదు, కౌలు రైతు భరోసా ఏదీ.. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో విద్యుత్ కోతలు మొదలైనవని, ఎంజీఎం ఆస్పత్రిలో ఐదు గంటలు విద్యుత్ నిలిచిపోయిందని తెలిపారు. రాష్ట్రంలో మోసాల పరంపర సాగుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు పచ్చి మోసగాళ్లు అని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు కావలంటే రాకేష్‌రెడ్డిని గెలిపించాలని సూచించారు. తీన్మార్ మల్లన్న లాంటి నాయకులు గెలిస్తే చట్టసభ బూతు మాటలకు వేదిక అవుతుందన్నారు. తొలిసారి మోసపోతే మోసం చేసినోడిది తప్పు.. రెండోసారి కూడా మోసపోతే మనది తప్పు అయితదని కేటీఆర్ అన్నారు. చదువుకున్న విద్యావంతులు కాంగ్రెస్ పాలన గురించి ఆలోచించాలన్నారు. విద్యావంతుడు, సభలో నిలదీసే సత్తావున్న రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

# కత్రన్‌గట్ట బూటకపు ఎన్‌కౌంటర్‌ను ఖండించండి: మావోయిస్టు నేత శ్రీనివాస్

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త :** కత్రన్‌గట్టబూటకపు ఎన్‌కౌంటర్‌ను ఖండించండి, గడ్చిరోలిలో విప్లవోద్యమంలో అసువులు ధార పోసిన యువ విప్లవకారులు కామ్రేడ్స్ వాసు, కమల, రేష్మా త్యాగాలను ఎత్తిపట్టండి అంటూ భారత కమ్యూనిస్టుపార్టీ (మావోయిస్టు) దండకారణ్యం పశ్చిం సబ్‌జోనల్ బ్యూరో, గడ్చిరోలి అధికార ప్రతినిధిశ్రీనివాస్ బుధవారం పత్రికలకు విడుదల చేసినలేఖలో పేర్కొన్నారు. ఒకవైపు ఛత్తీస్‌ఘడ్, మరోవైపు మహారాష్ట్రలలో పోలీసులు విచ్చలవిడిగా ప్రజలను కాల్చి చంపుతున్నారని, గత ఐదు దశాబ్ధాలకు పైగా ఈ ప్రాంతంలో కొనసాగుతున్న దండకారణ్య విప్లవోద్యమాన్ని తుదముట్టించే దుష్టసంకల్పంతో పోలీసులు గల 5 మాసాలుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఒక ప్రత్యేక క్యాంపెయిన్ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా పోలీసులు ఛత్తీస్‌ఘడ్‌లో నరసంహారాలు కొనసాగిస్తున్నారని, మహారాష్ట్రలోని గడ్చిరోలిలో పోలీసులు విప్లవకారులను పట్టుకుని కాల్చి చంపుతున్నారని, ఈ అన్ని రకాల హత్యలను, మానవ సంహారాన్ని ఖండించాల్సిందిగా, వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిందిగా ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు మా పార్టీ పశ్చిం సబ్ జోనల్ బ్యూరో, గడ్చిరోలీ దండకారణ్యం విజ్ఞప్తి చేస్తోందని పేర్కొన్నారు. గడ్చిరోలీ జిల్లా భామ్రాఘడ్ తాలూకా కత్రనగట్టలో స్థానిక దళ కమాండర్, డివిజనల్‌కమిటీ మెంబర్, డివిజనల్ కమాండర్ ఇన్‌ఛీఫ్ కామ్రేడ్ వాసు అలియాస్ సతీష్‌కొర్చాతోపాటు కామ్రేడ్‌లు కమల పుల్సురీ, రేష్మా మడ్కాంలను సజీవంగా పట్టుకుని పోలీసులు కాల్చిచంపారని ఆరోపించారు. పెరిమలీ దళం తుడిచిపెట్టుకుపోయిం దని, ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌ను మా పార్టీ తీవ్రంగాఖండిస్తూ వీటికి వ్యతిరేకంగా మే 30న ప్రజలుముందుకు రావాల్సిందిగా పిలుపునిచ్చారు.

# 60యేళ్లు పూర్తిచేసుకున్న సురేష్ ప్రొడక్షన్స్



సురేష్ ప్రొడక్షన్స్ సెలబ్రేటింగ్ 60 గోల్డెన్ ఇయర్స్, ప్రయాణాన్ని పూర్తి చేసుకుని వైభవోత్సవాలు జరుపుకుంటున్న ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ వైభవోత్సవాలు జరుపుకుంటోంది. భారతీయ చిత్ర పరిశ్రమలో అగ్రశ్రేణి నిర్మాణ సంస్థగా ప్రేక్షకుల మన్ననలని పొందిన సురేష్ ప్రొడక్షన్స్ 60 సంవత్సరాల సుదీర్ఘ సినీ ప్రస్థానంలో శతాధిక చిత్రాలను ప్రేక్షకులకందించి చరిత్ర సృష్టించింది. ఎన్నో అద్భుతమైన చిత్రాలని నిర్మించి ప్రేక్షకులని విశేషంగా అలరిస్తున్న సురేష్ ప్రొడక్షన్స్ అన్ని భారతీయ భాషల్లో సినిమాలు నిర్మించి సంస్థగా అరుదైన ఘనత సాధించింది. 1964లో ప్రారంభమై, ఎన్నో కల్ట్ క్లాసిక్ హిట్స్, మోడరన్ మాస్టర్ పీస్ చిత్రాలతో గత ఆరు దశాబ్దాలుగా ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ పంచుతోంది. సురేష్ ప్రొడక్షన్స్ 60 యేళ్లు పూర్తి చేసుకుని వైభవోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా ఈ అద్భుతమైన సినీ ప్రయాణంలో భాగమైన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు, ప్రేక్షకులకు, రామానాయుడు గారి వారసత్వాన్ని ఆయన కుటుంబ సభ్యులు దిగ్విజయంగా అద్భుత సినీ కొనసాగిస్తున్నారు.




# కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'కన్నప్ప' టీం సందడి..


డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' తెర మీదకు రాబోతున్న విషయం విదితమే. ఇప్పటికే షూటింగ్ దాదాపుగా పూర్తి కావొస్తుంది. రీసెంట్‌గానే బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ మీద కొన్ని సీన్లను చిత్రీకరించారు. ఆపై ప్రభాస్ మీద కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. కేన్స్ ఫెస్టివల్ లో కన్నప్ప టీం సందడి చేసింది. మోహన్ బాబు, విష్ణు మంచు, ప్రభుదేవా వంటి వారు కన్నప్ప కోసం కేన్స్ ఫెస్టివల్‌కువెళ్లారు. ఇక అక్కడే కన్నప్ప టీజర్‌ను అందరికీ పరిచయం చేశారు. కన్నప్ప టీజర్‌కు అక్కడి వారంతా ముగ్ధులయ్యారు. ఇక కన్నప్ప టీజర్‌ను ఇండియన్ ప్రేక్షకులకు చూపించేందుకు మూహూర్తాన్ని ఫిక్స్ చేశారు. జూన్ 13న ఇండియా వైడ్‌గా కన్నప్ప టీజర్ విడుదల కానుంది. కానీ అంతకుముందు తెలుగు ప్రేక్షకులకు కన్నప్ప టీజర్‌ను చూపించబోతున్నారు. మే 30న తెలుగు టీజర్‌ను హైదరాబాద్‌లోని పాపులర్ థియేటర్‌లో ప్రదర్శించనున్నాం. మా కన్నప్పను సోషల్ మీడియాలో మొదటి



నుంచి ప్రోత్సహిస్తున్న కొంత మంది సెలెక్టెడ్ ఆడియెన్స్‌కు ఆ టీజర్‌ను చూపిస్తాం. మా టీం వారిని సెలెక్ట్‌చేస్తుంది. కన్నప్ప టీజర్‌ను అందరికీ చూపించాలని ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నామ'ని అన్నారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ మీద మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.

# సోషియో ఫాంటసీ వెబ్ సిరీస్ 'యక్షిణి'

ఆర్కా మీడియా వర్క్స్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ది సూపర్ మిట్ కాంబినేషన్. ఈ సంస్థలు కలిసి చేసిన పరంపర, పరంపర 2 వెబ్ సిరీస్‌లు ప్రేక్షకుల్ని ఆకట్టుకుని విజయం సాధించాయి. ఇప్పుడు ఇదే కాంబోలో 'యక్షిణి' అనే మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది డిస్నీ ప్లస్ హాట్ స్టార్. 'యక్షిణి) వెబ్ సిరీస్‌ను శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మిస్తున్నారు. వేదిక, మంచు లక్ష్మి, రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అర్జున ఫాల్గుణ, జోహార్, కోట బొమ్మాళి పిఎస్ వంటి సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న తేజ మార్ని 'యక్షిణి' సిరీస్‌ను రూపొందిస్తున్నారు. కృష్ణ, మాయ పాత్రలతో సోషియో ఫాంటసీ నేపథ్యాన్ని ఈ సిరీస్‌కు ఎంచుకున్నారు దర్శకుడు తేజ మార్ని. ఫాంటసీ, రొమాన్స్, కామెడీ అంశాలతో రూపొందిన 'యక్షిణి' ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని డైరెక్టర్ తేజ మార్ని విజన్‌కు తగినట్లు భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో ఆర్కా మీడియా వర్క్స్ ఈ సిరీస్‌ను నిర్మించింది. జూన్‌లో తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో 'యక్షిణి' వెబ్ సిరీస్ స్ట్రీమింగ్‌కు రాబోతోంది.




# లైకా ప్రొడక్షన్ భారీ చిత్రం 'ఎల్2 ఎంపురాన్'

స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించి చిత్ర నిర్మాణ సంస్థగా లైకా ప్రొడక్షన్‌కి ఓ పేరుంది. తొలిసారి మలయాళ సినీ ఇండస్ట్రీలోకి లైకా ప్రొడక్షన్స్ ఓ భారీ చిత్రంలో ఎంటర్ ఇచ్చింది. ఆ చిత్రమే 'ఎల్2 ఎంపురాన్' మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ హీరోగా నటిస్తున్నారు. 2019లో విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన 'లూసిఫర్' చిత్రానికి సీక్వెల్‌గా 'ఎల్2 ఎంపురాన్' రూపొందుతుంది. తొలిభాగం హిట్ కావడంతో సినిమా అంచనాలున్నాయో ముందుగానే అంచనా వేసిన మేకర్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా సినిమాను నిర్మిస్తున్నాయి. మోహన్‌లాల్ పుట్టినరోజు సందర్భంగా 'ఎల్2 ఎంపెరాన్'లో ఖరేషి అబ్రహమ్‌గా సూపర్‌స్టార్ లుక్ మేకర్స్ విడుదల చేశారు. ఖరేషి పాత్రను పరిచయం చేయటం లూసిఫర్ సినిమా ముగుస్తుంది. 'ఎల్2 ఎంపురాన్' విషయానికి వస్తే ఆ పాత్రను మరింత విస్తృతంగా ఆవిష్కరించబోతున్నారు. స్టిఫెన్ నెంపల్లి అసలు ఖరేష్ అబ్రమ్‌గా ఎలా మారాడనే విషయాన్ని ఇందులో చూపించబడుతున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పృథ్వీరాజ్ సుకుమార్ మోహన్‌లాల్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ 'ఎల్2 ఎంపురాన్' స్టైలిష్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పోస్టర్‌తోపాటు హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తూనే విడుదల చేసిన కొత్త పోస్టర్ లూసిఫర్ సీక్వెల్‌పై మరింత ఆసక్తిని పెంచింది. 'ఎల్2 ఎంపురాన్' పోస్టర్‌లో ఖురేషి అబ్రమ్‌గా మోహన్ లాల్ సరికొత్తగా కనిపిస్తున్నారు. అందులో మోహన్‌లాల్ తెల్లటి చొక్కా, పంచె ధరించి, రాజకీయంగా తన అనుచరులను సెక్రటే రియట్ వైపు నడిపారు. ఖురేషిఅబ్రమ్ విషయానికి వస్తే ఆ పాత్ర మోహన్ లాల్ నల్లటి దుస్తులను ధరించి ఉన్న అతని వెనుక ఏదో తెలియని రహస్యం దాగిందని తెలుస్తోంది. 2025లోమలయాళం,తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో సినిమా విడుదల చేయటానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. 'ఎల్2 ఎంపురాన్' బాక్సాఫీస్ రికార్డులను తిరగ రాస్తూ రూ.500 కోట్ల కలెక్షన్స్‌తో అద్భుతమైన విజయాన్ని సాధించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలుభావిస్తున్నాయి. మోహన్ లాల్ బర్త్‌డే సందర్భంగా ఇలాంటి క్రేజీ ప్రాజెక్ట్ విశేషాలు బయటకు రావటంపై అభిమానులు సంతోషంగా ఉన్నారు. ఎప్పుడెప్పుడు స్టీఫెన్ నెదుంపల్లి పాత్ర మోహన్ లాల్‌ను బిగ్‌స్క్రీన్‌పై చూద్దామా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.




నటీనటులు: మోహన్‌లాల్, టోవినో థామస్, మంజు వారియర్, నందు, సానియా అయ్యప్పన్.
సమర్పణ: లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్, ఆశీర్వాద్ సినిమాస్ ఆంటోని పెరుంబవూర్, దర్శకత్వం: పృథ్వీ రాజ్ సుకుమారన్, నిర్మాతలు: సుభాస్కరన్, ఆంటోని పెరుంబవూర్, బ్యానర్స్: లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, రచన: మురళీ గోపి, హెడ్ ఆఫ్ లైకా ప్రొడక్షన్స్: జి.కె.ఎం. తమిళ్ కుమారన్, సినిమాటోగ్రఫీ: సుజిత్ వాసుదేవ్, మ్యూజిక్: దీపిక్ దేవ్, ప్రాజెక్ట్ డిజైన్: పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్, ప్రొడక్షన్ కంట్రోలర్: సిదు పనకల్, ఆర్ట్ : మోహన్ దాస్, ఎడిటర్: అఖిలేష్ మోహన్, సౌండ్ డిజైన్: ఎం.ఆర్.రాజశేఖరన్, యాక్షన్: స్టంట్ సిల్వ,కాస్ట్యూమ్స్: సుజిత్ సుధాకర్, మేకప్: శ్రీజిత్ గురువాయిర్, స్టిల్స్: సినత్ సేవియర్, పి.ఆర్మ్ఓ(తెలుగు): నాయుడు సురేంద్ర కుమార్-ఫణి కందుకూరి (బియాండ్ మీడియా).

# ఆదా శర్మ 'సి.డి' సెన్సార్ పూర్తి

ఆదా శర్మ ప్రస్తుతం నేషనల్ వైడ్‌గా క్రేజీ బ్యూటీగా మారిపోయారు. ది కేరళ ఫైల్స్, బస్టర్ వంటి సినిమా శర్మ రేజర్ మారిపోయింది. చాలా కాలం తరువాత ఆదా శర్మ ప్రస్తుతం తెలుగు వారిని పలకరించేందుకు వస్తున్నారు. ఆదా శర్మ తెలుగులో నటించి చాలా కాలమే అవుతోంది.అందువల్ల 'సి.డి క్రిమినల్ ఆర్ డెవిల్' అనే సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. కృష్ణ అన్నం దర్శకత్వం వహించిన ఈ మూవీని ఎస్ఎస్‌సిఎమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి గిరిధర్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వ్యవహరించారు. అసలే ఇప్పుడు హారర్,యాక్షన్,సస్పెన్స్, థ్రిల్లర్ జానర్లకు ఎక్కువుగా డిమాండ్ ఉంది. కంటెంట్, కాన్సెప్ట్ బేస్ట్ సినిమాలు ఎక్కువగా సక్సెస్ అవుతున్నాయి. 'సిడి క్రిమినల్ ఆర్ డెవిల్' అనే సినిమా కూడా ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతోంది. సెన్సార్ సభ్యులు ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. మే 24న ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కాబోతోంది. ఈ మూవీ రీసెంట్ సెన్సేషన్ ఆదా శర్మ కీలక పాత్ర పోషిస్తుండగా, విశ్వంత్, జబర్దస్త్ రోహిణి, భరణి శంకర్, రమణ భార్గవ్, మహేష్ విట్టా ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ఎ.ముద్దుకృష్ణ డైలాగ్స్ అందించగా, సతీష్ ముత్యాల సినిమాటోగ్రాఫర్ పనిచేశారు. సత్యగిదుతూరి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. ఆర్ఆర్ ధృవన్ సంగీతం అందించారు. నటీనటులు: ఆదాశర్మ, విశ్వంత్, జబర్దస్త్ రోహిణి, భరణి శంకర్, రమణ భార్గవ్, మహేష్ విట్టా. టెక్నీషియన్స్: బ్యానర్: ఎస్ఎస్‌సిఎమ్ ప్రొడక్షన్స్, డైరెక్టర్: కృష్ణ అన్నం, స్టోరీ డైలాగ్స్: ఎ.ముద్దు కృష్ణ, డిఓపి: సతీష్ ముత్యాల, మ్యూజిక్: ఆర్ఆర్.ధృవన్, ఎడిటర్: సత్యగిదూతూర్, యాక్షన్: రామకృష్ణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ :గిరిధర్, పిఆర్ఓ: ఎస్ఆర్ ప్రమోషన్స్(సాయి సతీష్).



# 29న విజయ్ ఆంటోనీ 'తుఫాన్' టీజర్ లాంచ్



వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్‌కు దగ్గరైన హీరో విజయ్ ఆంటోనీ తుఫాన్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రీసెంట్‌గా లవ్‌గురు సినిమా తెలుగులో మంచిసక్సెస్ సాధించింది. తుఫాన్ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్‌బోరా, డి.లలితా, బి.పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ జానర్‌లో తుఫాన్ సినిమాను రూపొందిస్తున్నారు దర్శకులు విజయ్ మిల్టన్. తనను చిన్నచూపు చూసే సమాజం భవితను మార్చిన ఓ వ్యక్తి కథ ఇది. ప్రస్తుతం తుఫాన్ సినిమా చిత్రీకరణ తుది దశలో ఉంది. ఓ దీవి నేపథ్యం, సాగే ఈ సినిమా షూటింగ్‌ను అండమాన్, దయ్యూ డమన్‌లలో జరిపారు. త్వరలోనే ఈ సినిమాను గ్రాండ్ థియట్రికల్ రిలీజ్‌కు తీసుకురానుంది. ఈనెల 29న తుఫాన్ సినిమా టీజర్ రిలీజ్ చేయబోతున్నారు. నటీనటులు: విజయ్ ఆంటోనీ, శరత్ కుమార్, సత్యరాజ్, డాలీ ధనుంజయ, మేఘాఆకాష్, మురళీ శర్మ, పృథ్వీ అంబర్,శరణ్య పొన్వన్నన్, తలైవాసల్ విజయ్ తదితరులు. టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్స్ షిమోనా స్టాలిన్, డిజైనర్-తండోరా చంద్ర. యాక్షన్ కొరియోగ్రాఫర్- సుప్రీమ్ సుందర్, ఆర్ట్ డైరెక్టర్- అరుముగ స్వామి తదితరులు.

# బాలకృష్ణ చేతుల మీదుగా 'క్వీన్ ఆఫ్ మాసెస్' 'సత్యభామ' ట్రైలర్ రిలీజ్

'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా 'సత్యభామ'. నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. 'సత్యభామ' సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ చేశారు మేకర్స్. ఈ నెల 24న హైదరాబాద్‌లో నటసింహ బాలకృష్ణ చేతుల మీదుగా 'సత్యభామ' సినిమా ట్రైలర్ రిలీజ్ చేయబోతున్నట్లు దర్శక, నిర్మాతలు ప్రకటిం చారు. బాలకృష్ణ అతిథిగా వస్తుండటంతో 'సత్యభామ' మూవీకి మరింత క్రేజ్ ఏర్పడటం ఖాయమని చెప్పుకోవచ్చు. నటీనటులు: కాజల్ అగర్వాల్, ప్రకాష్‌రాజ్, నవీన్ చంద్ర తదితరులు. టెక్నికల్ టీమ్: బ్యానర్: అవురమ్ ఆర్ట్స్, స్క్రీన్‌ప్లే, మూవీ ప్రెజెంటర్: శశి కిరణ్ తిక్క, నిర్మాతలు: బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కల పల్లి, కోప్రొడ్యూసర్: బాలాజీ, సినిమాటోగ్రఫీ: బి.విష్ణు, సీఈవో: కుమార్ పాకాల, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్-శ్రీనివాస్), దర్శకత్వం: సుమన్ చిక్కల.



శ్రీలీల నయా లుక్

# పాయల్ రాజ్‌పుత్ 'రక్షణ' టీజర్..



'వాడెవడో తెలియదు.. కానీ ఎలాంటి వాడో తెలుసు.. ఇప్పటి వరకు నేను కచ్చితంగా వాడిని కలవలేదు. ఏ రోజు నేను వాడ్ని కలుస్తానో అదే ఆఖరి రోజు' అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చేస్తోంది. పాయల్ రాజ్‌పుత్ ఇంతకీ ఈమె అంతస్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తుందెవరికీ, ఎందుకోసం.. ఎవరికీ ఆమె వెతుకుతుంది? అనే విషయాలు తెలియాలంటే మాతం 'రక్షణ' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్.

ఆర్ఎక్స్100, 'మంగళవారం' వంటి సినిమాలతో తనదైన గుర్తింపును సంపాదించుకున్న హీరోయిన్ పాయిల్ రాజ్‌పుత్ ఇప్పటి వరకు చేసిన పాత్రలకు భిన్నంగా ఫవర్‌ఫుల్ ఇన్వెస్టిగేటివ్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించిన క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'రక్షణ' రోషన్, మానస్ తదితరులు కీలకపాత్రల్లో నటించారు. ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే ఓ హంతకుడు క్రూరంగా హత్యలు చేస్తుంటాడు. అతనెవరో కనిపెట్టి అరెస్ట్ చేయాలని పోలీస్‌ఆఫీసర్ అయిన పాయల్ రాజ్‌పుత్ ప్రయత్నిస్తూంటుందని అర్థమవుతుంది. సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా రక్షణ చిత్రం మెప్పించనుంది.

హరిప్రియ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రణదీప్ ఠాకోర్ దర్శకత్వం వహిస్తూ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శరవేగంగా రూపొందుతోన్న ఈ సినిమాను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. దర్శక నిర్మాత ప్రణదీప్ ఠాకోర్.

దర్శక నిర్మాత ప్రణీదీప్ ఠాకోర్ మాట్లాడుతూ 'రక్షణ టీజర్‌కు చాలా మంచి స్పందన వస్తుంది. ఇదొక ఓ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ మిస్టరీ డ్రామా .పాయిల్ పవర్‌ఫుల్‌గా కనిపించనున్నారు. ఒక పోలీస్ ఆఫీసర్ జీవితంలో జరిగిన ఘటన స్ఫూర్తితో రాసిన కథతో సినిమా రూపొందింది. ఏ దశలోనూ రాజీ పడకుండా ఉన్నత నిర్మాణ విలువలతో సినిమా తెరకెక్కించాం. నిర్మాణాంతర కార్యాక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు. దర్శకుడు: ప్రణదీప్‌ఠాకూర్, నిర్మాత, ప్రణదీప్ ఠాకోర్, నిర్మాణ సంస్థ :హరిప్రియ క్రియేషన్స్, ఛాయగ్రహణం: అనిల్ బండారి, సంగీతం: మహతి సాగర్, సౌండ్ డిజైనర్: జె.ఆర్ ఎతిరాజ్, ఎడిటర్: బి.హెచ్, స్టంట్స్: వెంకట్ మాస్టర్, ప్రొడక్షన్ డిజైన్: రాజీవ్ నాయర్, రైటర్: తయనిధి శివకుమార్, స్టిల్స్: ఎ.దాస్,పబ్లిసిటీ డిజైనర్: రమాకాంత్, వీఎఫ్ఎక్స్: అలగర్ సామి, మయాన్-ప్రదీప్ పుడి, కోడైరక్టర్: రాఘవేంద్ర శ్రీనివాస్, పి.ఆర్.ఓ:నాయుడు సురేంద్ర కుమార్, ఫణి కందుకూరి(బియాండ్ మీడియా),ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: ప్రకాష్ జోసెఫ్, రమేష్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్: శరద్‌వాఘ్రే, ప్రొడక్షన్ కంట్రోలర్: శ్రీనివాస్ కమ్మెల, కాస్ట్యూమ్స్: శ్రీను కనుమోలు, మేకప్:కోటి లకావత్.

# త్వరలో అనుష్క, విజయశాంతి ప్రధాన పాత్రల్లో మూవీ

అన్నమయ్య జిల్లా
రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి భారీ మెజార్టీతో గెలవబోతున్నానని తెలిపారు నిర్మాత ఎస్కే బషీద్. 2007లో అల్లరి నరేష్, హీరోలుగా అల్లరేఅల్లరి సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో నిర్మాతగా తన ప్రస్థానం మొదలుపెట్టారు ఎస్కే బషీద్. ప్రజలకు సేవచేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి తాను వచ్చానని, అయితే అడుగడుగున ఇబ్బంది లకు గురిచేశారని ఎస్కే బషీద్ చెప్పారు. రాజకీయంగా తను ఎదుర్కొంటున్న ఇబ్బందులతో పాటు, తన కొత్త సినిమా విశేషాలను హైదరాబాద్ ఫిలిం ఛాంబర్‌లో మీడియా సమావేశంలో ఏర్పాటు చేసి తెలిపారు. నిర్మాత ఎస్కే బషీద్. నిర్మాత ఎస్కే బషీద్ మాట్లాడుతూ, నేను అల్లరే అల్లరి సినిమాతో నిర్మాతగా చిత్రపరిశ్రమకు వచ్చాను. వ్యాపారవేత్తగా, నిర్మాతగా కొనసాగుతున్నాను. ఆయన దర్శకత్వంలో విజయేంద్ర ప్రసాద్‌గారి కథలో అనుష్క, విజయశాంతి ప్రధానపాత్రల్లో ఓ సినిమాకు సన్నాహాలు చేసుకుంటున్నాను. ఇంకా వారితో నేరుగా సంప్రదింపులు జరపలేదు. డిస్కషన్స్ చేయబోతున్నాం. ఈ మూవీకి ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తారు. ఒక పాట కంపొజిషన్ జరుగుతోంది. పార్టీ నన్ను గుర్తించి రాజంపేట పార్లమెంట్ సభ్యుడిగా టికెట్ ఇచ్చింది. నేను ప్రచారం చేసుకునేందుకు రాజంపేట వెళ్తే బీజేపీ నుంచి మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర రాజకీయ నాయకులు నన్ను చాలా ఇబ్బందులకు గురి చేశారు. నా నాయకులను, అనుచరులను అపహరించారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు ఇచ్చాం.విచారణ జరుపుతున్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చాను. రాజకీయ ప్రత్యర్థిగా చూస్తూ ఇబ్బందులు పెట్టడం సరికాదు. నాకు ఐటీ నోటీసులు ఇప్పించి, 150 కోట్ల రూపాయలు సీజ్ చేయించారు. కోర్టుల పై నాకునమ్మకం ఉంది. న్యాయస్థానంలో వీటిని ఎదుర్కొంటాను. ఎవరెన్ని కుట్రలు చేసినా రాజంపేటలో నేను ఎంపీగా గెలవడం ఖాయం. ఎంపీగా గెలిచి కాంగ్రెస్ పార్టీ, స్థానిక ప్రజలునామీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతాననే ఆత్మవిశ్వాసంతో ఉన్నాను అని అన్నారు.



# మొదటి మహిళా మత్స్యకారిణి..



కుటుంబాన్ని నడిపించడంలో మహిళలది ప్రత్యేక పాత్రే.. కష్టనష్టాలను సమన్వయం చేసుకుంటూ నేర్పరితనంతో ఇంటికి వెన్నెముకలా నిలుస్తున్నారు. కేరళకి చెందిన రేఖా కార్తికేయన్‌కి ఇది సరిగ్గా సరిపోతుంది. కష్టాలను సైతం ఎదిరించి కుటుంబాన్ని పోషించడానికి నడుం బిగించి ఏకంగా అరేబియా సముద్రాన్నే ఈదేస్తోంది. ఇదే.. ఆమెకు దేశంలోనే మొదటి మహిళా మత్స్యకారురాలిగా గుర్తింపు తెచ్చింది. రేఖ, కార్తికేయన్‌లది కేరళలోని త్రిసూర్ జిల్లా. ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. భర్త మత్స్యకారుడు. చేపలుపట్టడంలో భర్తకు సాయం చేయడానికి రేఖ వెళ్లేది. ఆ క్రమంలోనే చేపలు పట్టడం, చినిగిన వలను బాగుచేయడం వంటి వాటిలో మెలకువలు నేర్చుకుంది. సముద్రంలో అకాల తుఫాను, పెనుగాలులు ఎదురైనా జిపియస్ లేకుండా ఒడ్డు చేరుకోవడం తెలుసుకుంది. దాదాపు పది సంవత్సరాల నుంచి ఇదే వృత్తిలో ఇద్దరం కలిసి పని చేస్తున్నాం. నా మొదటి ప్రయాణాన్ని నేను ఇంకా మరిచిపోలేను. అదొక పీడకల లాంటిది. అలవాటులేని సముద్ర వాతావరణానికి నాకు కొన్ని వారాలు విపరీతంగా వాంతులు అయ్యాయి. ఆ తరవాత నెమ్మదిగా వాతావరణానికి అలవాటు పడ్డాను. సముద్ర ప్రయాణం సవాళ్లతో కూడుకున్నది. ప్రమాదం ఎప్పుడు, ఏ వైపు నుంచి వస్తుందో తేలీదు. ఆ రోజు జరిగిన సంఘటన నాకు బాగా గుర్తుంది. అర్ధరాత్రి దూరం నుంచి ఒక వెలుగు మా వైపు వేగంగా రావడం నేను గమనించా. అది మరొక పడవ. ఆ పడవలో ఉన్న వారంతా ఆదమరిచి నిద్రిస్తున్నారు. గట్టిగా అరవడంతో అందులోని ఒక వ్యక్తి విని పడవను మళ్లించారు. దాంతో మేము ప్రాణాలతో తప్పించుకున్నాం కానీ మా ఇంజిన్‌లో కొంతభాగం విరిగిపోయింది. మరొక పడవ వచ్చి మమ్మల్ని రక్షించడానికి దాదాపు ఏడున్నర గంటల సమయం పట్టింది అంటోంది రేఖ.

.. ఇది నీ పని కాదన్నారు...

కొన్నాళ్లకి కార్తికేయ ఆరోగ్యం క్షీణించడంతో, వైద్య ఖర్చుల కోసం అప్పులు చేయాల్సి వచ్చింది. కుటుంబ భారమంతా రేఖపై పడటంతో తనే సముద్రంలో చేపలవేటకు వెళ్లేది. చుట్టుపక్కలవాళ్లు నువ్వు ఏమైనా మగాడివా.. అసలు ఇది నువ్వు చేసే పనేనా.. అంటూ విమర్శలు గుప్పించేవారు. వారి మాటల్ని నేను పట్టించుకుంటే నా కుటుంబాన్ని పోషించేదెవరు. కన్నీటి బాధ ఉప్పునీరు ఉన్న ఆ సముద్రానికే తెలుసు. అందుకే కడలమ్మపై భారం వేసి ఒంటరి పోరాటం చేస్తున్నా లైసెన్సు కోసం అధికారుల వద్దకు వెళ్లినపుడు చేపలు పట్టడం మహిళల వృత్తికాదని నిరాకరించారు అని చెప్పుకొచ్చారు రేఖ. అయినా సరే పట్టువిడువక మళ్లీ మళ్లీ ప్రయత్నించి సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఎంఎఫ్ఆర్ఐ) నుంచి లైసెన్సు పొందారు. దేశంలో మొట్టమొదటి మత్స్యకారురాలిగా గుర్తింపు తెచ్చుకున్నారు. కైరాలీ పీపుల్ టివి జ్వాల అవార్డుతో సహా పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలనీ అందుకున్న రేఖ నిత్యం సముద్రాన్నీ ఈదుతూ జీవనాన్ని సాగిస్తున్నారు.



# కొవ్వు కరిగించే వ్యాఘ్రాసనం



**ప్రసవానంతరం శరీరంలో వచ్చే మార్పులు లేదా హార్మోన్ల అసమతుల్యత వల్ల బరువు పెరగడం, ఊబకాయం వంటి సమస్యలు తలెత్తున్నాయి. దీనివల్ల పొత్తికడుపు, తొడ భాగాల్లో కొవ్వు పేరుకుపోతుంది.**

తగ్గించడానికి ఒకసారి వ్యాఘ్రాసనం ప్రయత్నించి చూడండి. శరీరంలో అదనపు కొవ్వును కరిగించడమే కాకుండా తుంటి, వెన్ను భాగాల్ని దృఢంగా మారుస్తుంది.

వ్యాఘ్రాసనం చేయడానికి ముందుగా వజ్రాసనంలో కూర్చోవాలి. నెమ్మదిగా మోకాళ్ల మీద పైకి లేచి ఫొటోలో చూపిన విధంగా ముందుకు వంగి రెండు అరచేతులను భుజాలకి సమాంతరంగా నేలపై ఆనించాలి. రెండు మోకాళ్ల మధ్య తగినంత దూరం ఉండేలా చూసుకోవాలి. శరీరం బరువును ఎడమ మోకాలిపై వేస్తూ కుడికాలిని చాపి నెమ్మదిగా లోపలికి మడవాలి. ఫొటోలో చూపిన మాదిరిగా తలను కిందకి వంచి మోకాలు నుదిటిని తాకేలా చూసుకోవాలి. దీన్నే మరో విధంగానూ ప్రయత్నించవచ్చు. కుడికాలిని వెనకకు చాపి ఫొటోలో చూపినట్లు వీలైనంత పైకి మడవాలి. ఈ క్రమంలో తలను నెమ్మదిగా వీలైనంత పైకెత్తి చూడాలి. ఈ భంగిమలో 20 సెకన్ల పాటు ఉండి, మధ్యలో కాస్త విరామం ఇచ్చి తిరిగి మరోవైపు ప్రయత్నించాలి. ఇలా ఉండగలిగినంత సేపు ఉండి శవాసనంలోకి వచ్చి విశ్రాంతి తీసుకోవాలి. మోకాళ్లు, వెన్నెముక సర్జరీలు అయినవారు ఈ ఆసనానికి దూరంగా ఉండే మంచిది.

**.. ఉపయోగాలు ...** ఈ ఆసనం వేయడం వల్ల భుజం, తుంటి కండరాలకు బలం చేకూరుతుంది. అంతేకాదు తొడ, తుంటి భాగాల్లో ఎక్కువున్న కొవ్వు కరుగుతుంది. అజీర్తిని తగ్గించి జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. సయాటికా ఉన్నవారికి ఈ ఆసనం ఉపశమనం కలిగిస్తుంది. స్త్రీలలో ప్రత్యుత్పత్తి వ్యవస్థ మెరుగుపడుతుంది.

# మగువ పచ్చటి గుత్తుల హారం







సగలపై మక్కువ లేని మగువలుండరంటే అతిశయోక్తి కాదేమో! అందుకే వారి మనసుని పసిగట్టి.. పసిడి మెరుపులకు ముత్యాలు, పచ్చలు, పగడాలు..వంటి నవరత్నాలెన్నో చేర్చి చమక్కుమనిపిస్తుంటారు డిజైనర్లు. అంతేనా, అమ్మ, అమ్మమ్మల తరం నాటి ఆభరణాలకు, అందమైన నగిషీలెన్నో అద్ది ఈతరం వారిని ఆకట్టుకుంటున్నారు. అలా వచ్చినవే గుత్తపూసల హారాలు. ఇవి నిన్నటి వరకూ ముత్యాలతో మురిపించాయి. ఇప్పుడు పచ్చలు సెమీ ప్రెషయస్ ఆనిక్స్ స్టోన్‌తో.. సందడి చేస్తున్నాయి. రాణీహారాలు, చోకర్లు, టెంపుల్ డిజైన్ నగల హారాలు.. ఒకటేమిటి అన్నింటి మీదకూ చేరి ధరించినవారికో ప్రత్యేకతనూ తెచ్చిపెడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా రాచరికానికి గుర్తుగా రాజ్యమేలే పచ్చలు.. ఇప్పుడు రకరకాల ఆకృతుల్లో ఒదిగిపోతున్నాయి. ముఖ్యంగా ముత్యాలను పోలి ఉండేలా చేసిన ఇవి చిన్నచిన్న గుత్తుల్లో ఒదిగిపోయి హుందాగా మెప్పిస్తున్నాయి. పుత్తడి నగిషీల మధ్య కొత్తదనాన్ని చుట్టుకుని అదరహో అనిపిస్తున్నాయి. ముత్యాలతోనూ జతకట్టి సొగసులీనుతున్నాయి. మరింకెందుకాలస్యం రానున్న వేడుకలూ, పండగల్లో చీరకు జతగా ధరించేయండి.









# బేబీ హెయిర్ ఉంటే..



పెళ్లిళ్లు, మెహందీ, సంగీత్ అంటూ వేడుకలు జరుగుతూనే ఉంటున్నాయి కదా! అందంగా కనిపించడానికి రకరకాల హెయిర్ స్టైల్స్ వేస్తుంటాం. కానీ బేబీ హెయిర్ ఉంటే మాత్రం మాటిమాటికీ జుట్టు చెదిరి ఇబ్బంది పెడుతుంది. ఇది కనిపించకుండా అందంగా దాచేద్దామిలా..

నచ్చిన హెయిర్‌స్టైల్ వేసుకున్నాక పాత టూత్‌బ్రష్ లేదా మస్కారా బ్రష్ తీసుకుని చిన్నచిన్న వెంట్రుకలు కనిపించే చోట వీటిని ఉపయోగించి నెమ్మదిగా దువ్వితే అవి లోపలికి వెళ్లి పోతాయి. దువ్వేముందు బ్రష్‌ని తడిపితే మీ పని ఇంకా తేలిక అవుతుంది.

- వాతావరణ కాలుష్యం, ఎండ వంటి వాటివల్ల జుట్టు పొడిగామారి ఇబ్బంది పెడుతుంది. దీనికి తోడు తలస్నానం చేసిన వెంటనే హెయిర్ డ్రైయర్లు పెడుతుంటాం. వీటివల్ల కూడా జుట్టు పొడిగా అయ్యి బేబీ హెయిర్ ముందుకొస్తుంది. ఇలాకాకుండా ఉండాలంటే గాఢత తక్కువ ఉండే హెయిర్‌స్ప్రేలు, కొబ్బరినూనె, జిడ్డుతక్కువ నూనెలను ఎంపిక చేసుకోవాలి. హెయిర్ డ్రైయర్‌ను ఉపయోగిస్తే తక్కువ ఉష్ణోగ్రత వద్ద పెట్టి చేసుకోవాలి.
- ఈ జాగ్రత్తలన్నీ పాటించలేం మావల్ల కాదంటారా.. తలను పట్టి ఉండే హెయిర్ క్లిప్‌లు, బ్యాండ్లు, మిస్సీబన్, మిస్సీపోని వంటి కొత్తరకం హెయిర్‌స్టైల్స్‌ను ఎంచుకోండి. బేబీ హెయిర్ విసిగించదు.

## చెలి చిట్కా

- బెల్లంతో వేర శనగపప్పు ఉండలు చేసేటపడదు బెల్లంలో కొంచెం పంచ దార కలపండి ఇలాచేస్తే శనక్కాయపప్పు ఉండలు త్వరగా మెత్తబడవు .
- చీమలు అధికంగా వున్నచోట గెమాక్సిన్ పౌడరు చల్లండి చీమలు లేకుండా పోతాయి.
- పాలలో పుదేనా ఆకులు వేస్తే విరగవు.

# కప్ప గంతులు వేయించండి !



సెలవుల్లో పిల్లల అల్లరిని నియంత్రించడం తల్లిదండ్రులకు కత్తిమీద సామే. ఒకరికి మించి ఇంట్లో ఉన్నప్పుడు ఆ ఇల్లు కిష్కింద కాండే. ఇలాంటప్పుడు వారి దృష్టిని ఆటలమీదకు మళ్లిస్తే మెదడు, శరీరం చురుగ్గా పనిచేస్తాయి. జ్ఞాపకశక్తీ పెరుగుతుంది. అలాంటిదే ఇది. ఈ ఆట పిల్లల్లో నవ్వుల పువ్వులు పూయిస్తుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. ఈ ఆట ఆడేవారు కింద కప్పల్లా కూర్చుని వాటి మాదిరిగానే గెంతాలి. ఇలా ముందుగా పెట్టుకున్న నిర్ణీత లక్ష్యాన్ని చేరుకోవాలి. ఎవరైతే మొదట దాన్ని పూర్తి చేస్తారో వారే విజేతలు. ఇప్పుడీ ఆట ఫ్రాగ్రెస్, ఫ్రాగ్ జంప్స్ పేరుతో వాడుకలో ఉంది.

# పిల్లలకు పాట్‌లక్‌తో..



నిజానికి ఇంట్లో ఎంత చిన్న వేడుక చేసినా పెద్దలకు నచ్చే రుచులనే ఎక్కువగా వండుతాం. కానీ, ఈ వేసవిలో పిల్లలకోసం మాత్రమే పాట్‌లక్ పార్టీ ఏరాప్పటు చేయండి. దీన్ని మీ పిల్లలూ, వారి స్నేహితుల తల్లులూ కలిసి నిర్వహించండి. తలా ఒక రకాన్ని విందుకోసం సిద్ధం చేయండి. అయితే, ఒక్క షరతు.. వీటిని తయారు చేసేటప్పుడు మాత్రం బుజ్జాయిలు కచ్చితంగా సాయమందించాలనే నియమం పెట్టండి. అప్పుడు పనిలో ఉండే కష్టం, ఇష్టమైనదాని కోసం శ్రమించే తత్వం వంటివన్నీ అలవడతాయి. ఈ వేడుకను అద్భుతంగా వాళ్లు ఆస్వాదిస్తారు.


# జీవన శైలిని మార్చండి..

వ్యథ



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న : మా అమ్మాయికి 21 సంవత్సరాలు. ఎంబిఎ మొదటి సంవత్సరం పూర్తి కావచ్చింది. అయితే ఆమె మానసిక శారీరక సమస్యలతో బాధపడుతున్నది. చిన్నతనం నుంచి బరువు తక్కువగా ఉంది. ప్రస్తుతం 43 కిలోల బరువు ఉంది. ఎత్తు ఐదు అడుగుల మూడు అంగుళాలు ఉంది. చాలా బక్క పలుచగా ఉంటుంది. మాకు ఒకటే అమ్మాయి అయినప్పటికి తగిన ప్రేమ అనురాగం పొందలేక పోయింది. నేను, మావారు ఇద్దరం రెవెన్యూ కార్యాలయంలో పనిచేయడం వల్ల ఆమెతో ఎక్కువగా సమయం గడప లేకపోతున్నాము. అయినా అమ్మమ్మ సంరక్షణలో అంతంత మాత్రం పెరుగుతున్నది. గత ఆరు నెలలుగా ఆమె రాత్రిపగలు స్మార్ట్ ఫోన్‌తో గడుపుతోంది. చదువు పట్ల శ్రద్ధ చూపడంలేదు. బద్ధకం, సోమరితనం అలవాటుచేసుకున్నది. రాత్రంతా మేలుకోవడం వల్ల ఉదయం ఆలస్యంగా లేస్తున్నది ఏదైనా సలహాఇస్తే తీవ్రంగా స్పందించి వాదనకు దిగుతున్నది. ఒక్కోసారి ఏడుస్తుంది. ఈ కొంపలో బ్రతకడంకంటే ఉరేసుకుని చావడం మేలంటోంది. ఇటీవల డాక్టర్ పరీక్షలు చేసి ఆమెలోవిటమిన్ల కొరత ఉందని మందులు రాసిచ్చారు. అలాగే సైకాలజిస్టు వద్ద కౌన్సెలింగ్ చేయించమన్నారు. ఈ పరిస్థితిలో ఆమెలో మార్పు తీసుకుని రావడం ఎలాగో చెప్పండి. **- కృష్ణవేణి, విజయనగరం.**



**జవాబు :** అమ్మా, మీరు అన్నట్టు మీ అమ్మాయి శారీరక మానసిక సమస్యలతో బాధపడుతున్నది. శరీరం బలంగా ఉంటే మనసు దృడంగా ఉంటుంది అంటారు. అంటే శారీరక ఆరోగ్యం, ముఖ్యంగా హార్మోన్ల పనితీరును బట్టి మానసిక ఆరోగ్యం ఉంటుంది. మీ అమ్మాయి తక్కువ బరువుతో ఉన్నందున హార్మోన్ల అసమతుల్యత ఏర్పడింది. దీనికి తోడు మీ కుటుంబ సంబంధాలలో కూడ లోపం ఉన్నందున ఆమెలో కొంత ఒంటరి తనం సమస్య ఉంది. అన్నీవెరసి మానసిక ఒత్తిడికి దారితేసింది. ఇప్పడిప్పుడే డిప్రెషన్ లక్షణాలు తలెత్తుతు న్నాయి. కాబట్టి ముందు ఆమెలో ఒంటరితనం పోగొట్టి ప్రేమ అనురాగం పంచండి. స్నేహ సంబంధాలు పెంచండి. మంచి ఆరోగ్యకరమైన అలవాట్లు నేర్పండి. పోషక విలువలుకల ఆహారం పెట్టి బరువు పెంచండి. ఒత్తిడి ఒంటరి తనం వల్ల స్మార్ట్‌ఫోన్ వ్యసనంగా మారినట్టు ఉంది. మంచి లక్ష్యం నిర్దేశించి, అభిరుచులు పెంచి జీవనశైలి మార్చితే ఫోన్ వ్యసనం నుంచి బయట పడుతుంది. అవసరం అయితే కౌన్సెలింగ్ చేయించండి.

# అహింసే లోకం పోకడ కావాలి

ఆధ్యాత్మికం

నేడు బుద్ధ జయంతి



ప్రపంచవ్యాప్తగా విస్తరించి ఉన్న హింస, స్వార్థం, అవినీతి, కుల, మత తదితర రుగ్మతలకు సుమారు 2545 సంవత్సరాల నక్రితమే 'కోరికలే' ప్రధాన కారణం అని చెప్పిన 'గౌతమ బుద్ధుడు' బోధనలు నేటికీ ఆచరణీయమే. తన తండ్రి శుద్ధోధనుడు ఏయే అంశాలు పుట్టుక, చావు, రోగం, వృద్ధాప్యం సిద్ధార్థుడు చూడకూడదు అని అనుకున్నాడో, అవే అంశాలు 29వ ఏట చూసి, ఈ పరిస్థితులకు కారణం వెతుకుంటూ, జ్ఞానోదయం పొంది, నాలుగు ఆర్య సత్యాలు తెలుసికొని దుఃఖ లక్షణం, దానికి కారణం, దుఃఖ నివారణ, నివారణా మార్గంలుగా గుర్తించి, ఈ సమస్త దుఃఖానికి నివారణ 'అష్టాంగమార్గం' (శీలము, సమాధి, ప్రజ్ఞలోని ఎనిమిది అంశాలు) పాటించడమే అని బోధించి, ప్రపంచ మానవాళికి కొత్త మార్గం 'బౌద్ధమత' రూపంలో ప్రసాదించాడు ఇది నేటికీ విరాజిల్లుతోంది. అందుచేతనే నేడు ప్రపంచవ్యాప్తంగా 535 మిలియన్ల మంది అనగా ప్రపంచ జనాభాలో 8%-10% మంది బౌద్ధమత ఆరాధకులే, కాంబోడియా, చైనా, శ్రీలంక, జపాన్, తైవాన్ సింగపూర్, టిబెట్,భారత్, నేపాల్ ఇలా అనేక దేశాల్లో విస్తరించి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం పట్టిపీడిస్తున్న ఉగ్రవాదం నశించడానికి బుద్ధుడు బోధనలు ఆవశ్యకత ఎంతైనా ఉండి. ముఖ్యంగా మన దేశంలో కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద తదితర వేర్పాటువాదం, ఆధిపత్య ధోరణులకు బుద్ధ బోధనలు ద్వారా పరిష్కారం మార్గం దొరుకుతుంది అని ఆశిద్దాం. కళింగ యుద్ధంలో విజయం సాధించిన ఆశోకుడు చక్రవర్తి కేడా, యుద్ధ కాంక్ష విడనాడి బౌద్ధ మత వ్యాప్తికి కృషిచేయుట జరిగింది. అనేక శాంతి శాసనాలు, సేవా కార్యక్రమాలు చేపట్టి అనాటి నుంచి నేటి వరకూ అనేక మందికి, పాలకులకు మార్గదర్శిగా నిలిచాడు. ప్రపంచ వ్యాప్తంగా ఈనాడు రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ పాలస్తీనా యుద్ధం, గాజాపై దమనకాండ సమస్త రుగ్మతలకు 'మానవుని కోరికలే' కారణం అని గ్రహించాడు. 'త్రిపీఠకాల' సాయంతో గౌతమబుద్ధుని బోధనలతో, అహింసో పరమో ధర్మహాఃఅంటూ, ప్రపంచ మానవాళి మనుగడ సాగించినప్పుడే సర్వే జనా సుఖినోభవంతు'సాధ్యపడుతుంది. బుద్ధుని బోధనలు మరింత కాంతి విరాజిల్లుతాయి.

- ఐ.ప్రసాదరావు

# టి 20లోకి రాని ఆ నాలుగు జట్లు



## ఐపిఎల్ అగ్రస్థానంలోని టీమ్స్‌కు దక్కని చోటు

## అట్టడుగు స్థాయి జట్లలోని ప్లేయర్లకు పెద్ద పీట

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17 దాదాపు రెండు నెలల సుదీర్ఘ ప్రయాణం తర్వాత ముగింపు దశకు చేరింది. మరో మూడు రోజుల్లో జరిగే రెండు మ్యాచ్‌లతో ఈ సీజను విజేత ఎవరో తేలనుంది. ఈ మెగా ఐపీఎల్ ముగిసిన తర్వాత టీమిండియా ఆటగాళ్లు జూన్ 2 నుండి ప్రారంభమయ్యే ఐసీసీ టీ 20 విశ్వకప్ కప్ కోసం సన్నద్ధమవ్వనున్నారు. ఈ టీమిండియాలోని కొందరు ప్లేయర్లు ఈ నెల 25నే మ్యాచ్ జరిగే వేదిక న్యూయార్క్‌కు బయలు దేరుతుండగా, మిగిలిన వారు ఈ నెల 26 ఫైనల్ మ్యాచ్ అయిన తదుపరి వెళ్లనున్నారు. అయితే టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో ఆడే టీమిండియా ప్లేయర్లలో ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో టాప్ పొజిషన్‌కు చేరిన జట్లకు చెందిన వారు లేక పోవడం విశేషం. ఈ ఐపీఎల్‌లో ప్లేయర్ల ప్రదర్శన ఆధారంగా వరల్డ్ కప్ టీమ్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్లు ఎంపిక చేశారు. వీరిలో ఐపీఎల్ లీగ్ స్టేజ్ ముగిశాక పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లలో టీ 20 వరల్డ్ కప్‌లో స్థానం దక్కించుకున్న 15 మంది టీమిండియా ప్లేయర్లలో ఒక్కరూ లేకపోవడం చర్చనీయాంశమైంది. కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న రింకూ సింగ్‌ను మెయిన్ టీమ్‌లోని ప్లేయర్లలో చోటు కల్పించకుండా కేవలం రిజర్వ్ ప్లేయర్‌గా ఎంపిక చేశారు. ఈ విధంగా ఈ సీజన్‌లోని మొత్తం నాలుగు జట్ల నుండి ఒక్క ఇండియన్ ప్లేయర్ కూడా వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయారు. ఈ జట్లలో కోల్‌కతా నైట్ రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ తోపాటు, గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ నుండి ఒక్కరూ లేకపోయారు. ఇక ఈ సీజన్ చివరి స్థానంలో ఉన్న ముంబయి ఇండియన్స్‌లో మాత్రం అత్యధికంగా 4 గురు, ఢిల్లీ క్యాపిటల్స్ నుండి 3 ప్లేయర్లు ఉన్నారు. రాజస్థాన్ రాయల్స్ టీమ్ నుండి జైస్వాల్, సంజూ శాంసన్, యుజ్వేంద్ర చాహల్ ఉన్నారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు నుండి విరాట్ కోహ్లీ, సిరాజ్‌లకు బెర్త్ దక్కింది. చెన్నై సూపర్ కింగ్స్ నుండి శివమ్ దూబే, రవీంద్ర జడేజా వరల్డ్ కప్ టీమ్‌లో స్థానం సంపాదించుకున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ నుండి రిషభ్ పంత్, పటేల్, కుల్దీప్, ముంబయి ఇండియన్స్ నుండి రోహిత్ శర్మ, హార్థిక్ పాండ్య, సూర్యకుమార్ యాదవ్, బుమ్రా టీ 20 వరల్డ్ కప్‌కు టీమిండియాలో చోటు దక్కింది. కాగా టీ 20 వరల్డ్ కప్-2024 కోసం జూన్ 5 నుండి టీమిండియా పోరాటం ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌ను ఐర్లాండ్ జట్టుతోను, జూన్ 9న దాయాది పాకిస్థాన్ జట్టుతో టీమిండియా తలపడనుంది.



## మలేసియా మాస్టర్స్ ప్రిక్వార్టర్స్‌లో గాయత్రి జోడీ

**ఢిల్లీ:** మలేషియా మాస్టర్స్‌లో భారత్ యంగ్ షట్లర్లు ట్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ ప్రిక్వార్టర్స్‌లోకి ప్రవేశించారు. కౌలాలంపూర్‌లో జరిగిన విమెన్స్ డబుల్స్ తొలి రౌండ్‌లో ట్రీసా-గాయత్రి జోడీ 21-14, 21-10తో చైనాకు చెందిన హుయాంగ్ యు సన్-లియాంగ్ టింగ్ యుపై గెలిచారు. ఇక మెన్స్ సింగిల్స్‌లో నలుగురు బరిలోకి దిగినా ఒక్కరు కూడా మెయిన్ డ్రాకు అర్హత సాధించ లేక పోయారు. సతీశ్ కుమార్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడగా, ఆయూష్ షెట్టి కూడా నిరాశపర్చాడు. శంకర్ సుబ్రమణ్యం 12-21, 17-21తో ఇండోనేషియాకు చెందిన రుస్తావిటో చేతిలో కంగుతిన్నాడు. విమెన్‌లో తన్యా హేమంత్ 21-23, 8-21తో చైనీస్ తైపీ లిన్ సిహ్ యున్ చేతిలో ఓడింది. డబుల్స్‌లో పాలక్ అరోరా-ఉన్నతి హుడా 10-21, 5-21తో చైనీస్ తైపీ సు యిన్-లిన్ జియున్ చేతిలో పరాజయం చెందారు. మరో వైపు బీడబ్ల్యూఎఫ్ మెన్స్ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ మళ్లీ నంబర్ వన్ ర్యాంక్‌కు చేరింది.



## ఆట

## షార్జా మాస్టర్స్‌లో డ్రాతో గట్టెక్కిన అర్జున్

**ఢిల్లీ:** షార్జా మాస్టర్స్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ (తెలంగాణ) ఏడో రౌండ్స్‌లో అధిగమించాడు. ఇరాన్‌కు చెందిన పర్హామ్ మగ్సూద్ (4.5)తో తలపడి ఏడో రౌండ్స్‌లో డ్రాతో గట్టెక్కాడు. స్టార్టింగ్‌లోనే బలమైన డిఫెన్స్‌తో ఆడిన ఇరాన్ ప్లేయర్ అర్జున్‌కు పుంజుకునే ఛాన్స్ ఇవ్వ లేదు. గేమ్ మధ్యలో అర్జున్ చకచకా పావులు కదుపుతూ ముందుకెళ్లినా ప్రత్యర్థి డిఫెన్స్‌ను ఛేదించ లేకపోయాడు. ఈ రౌండ్ తర్వాత అర్జున్ ఐదు పాయింట్లతో సంయుక్తంగా మూడో ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. మరో గేమ్‌లో అరవింద్ చిదంబరం ఇరాన్‌కు చెందిన బ్రాడియా డానేశ్వర్ చేతిలో ఓడి టాప్ ప్లేస్‌ను కోల్పోయాడు. ప్రస్తుతం అరవింద్ 5 పాయింట్లతో ఉండగా, బ్రాడియా ఐదున్నర పాయింట్లతో అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు.



## కోహ్లీ భద్రతకు ముప్పు

### పోలీసుల అదుపులో నలుగురు అనుమానితులు

### ప్రాక్టీస్ మ్యాచ్ రద్దు చేసుకున్న బెంగళూరు టీమ్

**ఢిల్లీ:** విరాట్ కోహ్లీకి ఉగ్రవాదుల ముప్పు పొంచి ఉందా. అవుననే చెబుతున్నారు అహ్మదాబాద్ పోలీసులు. అహ్మదాబాద్‌లో నలుగురు అనుమానిత ఉగ్రవాదులను గుజరాత్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వారి దగ్గర నుండి పోలీసులు ఆయుధాలను స్వాదీనం చేసుకున్నారు. ఈ విషయం గురించి బెంగుళూరు, రాజస్థాన్ జట్లకు పోలీసులు సమాచారం ఇచ్చార. దీంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు తమ ప్రాక్టీస్ సెషన్‌ను రద్దు చేసుకుంది. అరెస్ట్ విషయం కోహ్లీకి తెలిసింది. దీనికి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు యాజమాన్యం స్పందిస్తూ కోహ్లీ జాతీయ నిధి అని, విరాట్ భద్రతే అత్యధిక ప్రాధాన్యమని, అందుకే రిస్క్ తీసుకోలేమని స్పష్టం చేసింది. మరోపక్క లీగ్ సెకండాఫ్ నుండి గేర్ మార్చి దూకుడు పెంచిన రాయల్‌న ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు మరికొన్ని గంటల్లో ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో పోటీ పడనుండగా, అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ పోరుకు ముందు రాయల్ ఛాలెంజర్స్ ప్రాక్టీస్ సెషన్ ఆడాల్సి ఉంది. కానీ ఆ జట్టు అనూహ్యంగా ప్రాక్టీస్ సెషన్‌ను రద్దు చేసుకుంది. భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంది. కాగా అనుమానిత ఉగ్రవాదుల అరెస్ట్ వల్ల బెంగుళూరు జట్టు ఉన్న హోటల్ దగ్గర భారీ సెక్యూరిటీని మోహరించారు. ప్రత్యేక ఎంట్రీని కూడా ఏర్పాటు చేశారు. ఐపీఎల్ అనుబంధ మీడియా సిబ్బందిని కూడా అనుమతించడం లేదు. ఇక రాజస్థాన్ జట్టు ప్రాక్టీస్ కోసం ప్రయాణించిన బస్సును మూడు పోలీసు వాహనాలు ఎస్కార్ట్ చేశాయి. అలాగే వారు ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో మైదానం దగ్గర భారీగా పోలీసులు కాపలాగా ఉన్నారు.

## ఒలింపిక్స్ బెర్త్ కన్ఫర్మ్ అయిన ఆరుగురు రెజ్లర్లకు భారీ ఊరట



**ఢిల్లీ:** ఇటీవలే ముగిసిన బిష్కెక్, ఇస్తాంబుల్ అర్హత టోర్నీలలో సత్తా చాటి పారిస్ ఒలింపిక్స్‌కు బెర్తులు ఖాయం చేసుకున్న భారత్‌కు చెందిన ఆరుగురు రెజ్లర్లకు భారీ ఊరట దక్కింది. ఈ రెజ్లర్ల కేటగిరీలలో మళ్లీ ట్రయల్స్ నిర్వహించ బోమని భారత్ రెజ్లింగ్ ఫెడరేషన్ (డబ్ల్యూఎఫ్ఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఏడుగురు సభ్యులతో కూడిన సెలక్షన్ కమిటీ ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భారత్ రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు సంజయ్ సింగ్ వెల్లడించాడు. ట్రయల్స్ వల్ల రెజ్లర్లు ఒక వేళ గాయాల బారిన పడితే అది మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉండటంతో ఆ ప్రయత్నాలను విరమించుకుంది. అయితే ఈ నిర్ణయం పట్ల సీనియర్ రెజ్లర్ ఒకరు కోర్టుకు వెళ్లే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. కాగా పారిస్ ఒలింపిక్స్‌లో టికెట్ ఖాయం చేసుకున్న రెజ్లర్లలో 50 కిలోల విభాగంలో వినేశ్ ఫోగట్, 53 కిలోల విభాగంలో అంతిమ్ సంఘల్, 57 కిలోల విభాగంలో అన్షు మాలిక్, 68 కిలోల విభాగంలో నిషా దహియా, 76 కిలోల విభాగంలో రితికా హుడా, 57 కిలోల విభాగంలో అమన్ సెహ్రావత్ ఉన్నారు. పారిస్ ఒలింపిక్స్ ముందు మళ్లీ ట్రయల్స్ నిర్వహణ వద్దని వీరంతా భారత్ రెజ్లింగ్ ఫెడరేషన్‌కు లేఖ రాశారు.

## వాణిజ్యం


# పేటిఎం నికర నష్టం రూ.550కోట్లు..

**న్యూఢిల్లీ, మే 22:** ఆన్‌లైన్ సేవలను అందిస్తున్న పేటిఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ తన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. గత త్రైమాసికంలో కంపెనీ భారీ నష్టాలను చవిచూడడంతో పాటు ఆదాయం కూడా దారుణంగా పడిపోయింది. ఫలితాలను ప్రకటిస్తూ, 2023-24 ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంలో రూ.550 కోట్ల నష్టాన్ని చవిచూశామని, అంతకుముందు యేడాది ఇదే త్రైమాసికంలో రూ.160 కోట్లుగా ఉన్నామని కంపెనీ తెలిపింది. చెడు ఫలితాల ప్రభావం పేటిఎం షేర్లపై కూడా కనిపించింది. షేర్ మార్కెట్లో ఒడుదుడుకులు ఎదుర్కొంది. ఆర్‌బిఐ నిషేధం ప్రభావం కంపెనీ ఫలితాలపై స్పష్టంగా కనిపిస్తోంది. అయితే తాజా గా జనవరి-మార్చి త్రైమాసిక ఫలితాలను పేటిఎం వెల్లడించింది. నాలుగవ త్రైమాసిక ఫలితాలను పేటిఎం వెల్లడించింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో రూ.168.4 కోట్ల నుంచి రూ.550 కోట్లకు పెరిగిందని తెలిపింది. ఫిన్‌టెక్ కంపెనీ త్రైమాసిక ఫలితాల్లో కంపెనీ ఆదాయం 25శాతం పెరిగి రూ.9,978 కోట్లకు చేరుకుంది. ఐపిఒ ప్రారంభించిన తర్వాత కంపెనీ పూర్తి సంవత్సరం రూ.559 కోట్లను నమోదు చేసింది. ఆదాయం పెరిగిన తర్వాత, కంపెనీ దృష్టి ఇప్పుడు బీమా, క్రెడిట్ వృద్ధిపై పడింది. వార్షిక ప్రాతిపదికన, 2022-23ఆర్థిక సంవత్సరం జనవరి, మార్చి త్రైమాసికంతో పోలిస్తే 2023-24 అదే త్రైమాసికంలో 3శాతం తగ్గింది. కంపెనీ ఆదాయం రూ.2,334.5కోట్ల నుంచి రూ.2,267.1 కోట్లకు తగ్గినట్లు గణాంకాలను విడుదల చేసింది. 2023-24 పూర్తి ఆర్థిక సంవత్సరానికి, కంపెనీ ఏకీకృత నికర నష్టం 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.1,776.5 కోట్ల నుంచి రూ.1,422.4 కోట్లకు తగ్గింది. వివిధ కార్యకలాపాల ద్వారా పేటిఎం ఆదాయం 24.9శాతం పెరిగి రూ.7,977.8 కోట్ల నుంచి రూ.9,977.8 కోట్లకు చేరుకుంది. అదే సమయంలో నికర చెల్లింపు మార్జిన్, అధిక మార్జిన్ ఆర్థిక సేవల వ్యాపారంలోవృద్ధి కారణంగా సహకార లాభం 42శాతం పెరిగి రూ.5,538 కోట్లకు చేరుకుంది. చెల్లింపు సేవల ద్వారా కంపెనీ ఆదాయం 2024లో 26 శాతం పెరిగి రూ.6,235 కోట్లకు చేరుకుంది.



## 'ఏఐ'ని మనుషుల్లా చూడడం ఆపాలి: సత్య నాదెళ్ల

**వాషింగ్టన్, మే 22:** టెక్ కంపెనీలు ఏఐపై లోతైన పరిశోధనలు చేపడుతున్నాయి. ఈ క్రమంలో ఏఐ సాధనాల్లో మనుషుల తరహా లక్షణాలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. నవ్వడం, పాడడం, వివిధ గొంతులతో మాట్లాడగలిగే పర్సనల్ అసిస్టెంట్‌ను ఇటీవల ఓపెన్‌ఏ ఆవిష్కరించింది. అయితే ఈ తరహా ప్రయోగాలపై మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏఐను మనుషుల్లా భావించడం ఆపాలని సూచించారు. ఏఐలో మనుషుల తరహా లక్షణాలను తీసుకురావాలనే ఆలోచన సరికాదని తాను భావిస్తున్నట్లు నాదెళ్ల వెల్లడించారు. అలాగే ఏఐని ఒక సాధనంగా మాత్రమే ట్రీట్ చేయాలని మనుషులకు ఉపయోగించినట్లుగా నామవాచకాలు, సర్వనామాలు వాడడంపై కూడా ఆయన భిన్నంగా స్పందించారు. 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' అనే పదజాలంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని 'డిఫరెంట్ ఇంటెలిజెన్స్' అనే పదజాలంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని 'డిఫరెంట్ ఇంటెలిజెన్స్'గా వ్యవహరించి ఉండాల్సిందని సూచించారు. మనుషులకు మాత్రమే 'ఇంటెలిజెన్స్' ఉంటుందని, ప్రత్యేకంగా దాన్ని ఆర్టిఫిషియల్‌గా పొందాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. ఏఐతో



పూర్తిగా వాణిజ్యపరమైన సంబంధమే ఉండాలని నాదెళ్ల సూచించారు. అవసరమైనప్పుడు సేవలందించే సాధనంగా మాత్రమే ఉపయోగించుకోవాలని తెలిపారు. మనుషుల మధ్య బంధాన్ని రీప్లేస్ చేసేలా అది ఉండకూడదన్నారు.

## కళానిధి మారన్ నుంచి రూ.450 కోట్ల రిఫండ్ కోరనున్న స్పైస్‌జెట్

**న్యూఢిల్లీ, మే 22:** ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్పైస్ జెట్ విమానయాన సంస్థ, తన మాజీ ప్రమోటర్ అయిన కళానిధి మారన్ నుంచి రూ.450 కోట్ల మేర రిఫండ్ కోరనుంది. గతంలో మారన్‌కు, ఆయనకు చెందిన కెఎఎల్ ఎయిర్‌వేస్‌కు చెందిన రూ.730 కోట్ల మొత్తం నుంచి అదనంగా చెల్లించిన మొత్తాన్ని తిరిగి వెనక్కి ఇవ్వాలని అడగనుంది. ఈ మేరకు ఆ సంస్థ ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల ఢిల్లీ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆ కంపెనీ నుంచి ఈ ప్రకటన వెలువడింది. మారన్-స్పైస్‌జెట్ వివాదానికి సంబంధించి మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ 2018లో రూ.580 కోట్లు మారన్‌కు చెల్లించాలని స్పైస్ జెట్‌ను ఆదేశించింది. వడ్డీ కూడా చెల్లించాలని తీర్పు వెలువరించింది. ఈ వ్యవహారంలో 2023లో ఢిల్లీ హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించింది. దీనిపై స్పైస్‌జెట్ అప్పీల్‌కు వెళ్లింది. దీంతో డివిజన్ బెంచ్ గత తీర్పులను పక్కన బెట్టి మారన్‌కు రూ.270 కోట్లు చెల్లించాలని ఆదేశించింది. దీంతో స్పైస్‌జెట్‌కు ఊరట లభించినట్లయింది. గతంలో స్పైస్‌జెట్‌కు ప్రమోటర్‌గా వ్యవహరించిన కళానిధి మారన్, తనకున్న 58.46 శాతం వాటాను ప్రస్తుత ప్రమోటర్ అజయ్ సింగ్‌కు బదిలీ చేశారు. ప్రతిఫలంగా 1500 కోట్ల రూపాయల అప్పుల బాధ్యతను అజయ్‌సింగ్ తీసుకున్నారు. అయితే ఈ ఒప్పందంలో భాగం తనకు కొన్ని వారెంట్స్‌ను జారీచేయలేదని మారన్ ఆరోపించారు. దీంతో ఈ వ్యవహారం కోర్టుకెళ్లింది. దీనిపై మధ్యవర్తిత్వ కోర్టు, ఢిల్లీ సింగిల్ బెంచ్ తీర్పులను అనుసరించిన స్పైస్‌జెట్, మారన్,



ఆయనకు చెందిన కాల్ ఎయిర్‌వేస్‌కు 580 కోట్ల రూపాయలు అసలు, 150 కోట్ల రూపాయలు వడ్డీ చొప్పున 730 కోట్ల రూపాయలు చెల్లించింది. ఢిల్లీ హైకోర్టు తాజా తీర్పు నేపథ్యంలో స్పైస్‌జెట్ ఇప్పుడు అదనంగా చెల్లించిన రూ.450 కోట్లు రిఫండ్ కోరనుంది. ఈ క్రమంలో బుధవారం స్పైస్‌జెట్ షేర్లు స్వల్పంగా లాభపడింది.

## ఇప్పుడు ఇంటిపేరు మ్యాటర్ కానేకాదు:

### జొమాటో సిఇఒ వీడియోపై మోడీ పోస్ట్



**న్యూఢిల్లీ, మే 22:** నేటి భారతంలో ఇంటిపేరుతో పట్టింపు లేదని ప్రధాని మోడీ అన్నారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో జొమాటో ప్రారంభ రోజుల నాటి అనుభవాలను ఆ సంస్థ సిఇఒ దీపిందర్ గోయల్ వివరించారు. ప్రభుత్వ సహకారంతో చిన్న పట్టణానికి చెందిన కుర్రాడు కూడా జొమాటో వంటి సంస్థను స్థాపించడం సాధ్యమవుతుందని తాను నిరూపించినట్లు చెప్పారు. దానికి సంబంధించిన వీడియోను రీపోస్టు చేస్తూ మోడీ స్పందించారు. 'నేటి భారతంలో ఇంటి పేరుతో పట్టింపులేదు. శ్రమించడమే ఇక్కడ ముఖ్యం. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మీ ప్రయాణం ఒక ప్రేరణ, స్ఫూర్తిదాయకం. స్టార్టప్‌ల అభివృద్ధి కోసం అనుకూల వాతావరణాన్ని అందించేందుకు మేం కట్టుబడి ఉన్నాం' అని మోడీ హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ నిర్వహించిన 'విశేష్ సంపర్క్' కార్యక్రమంలో గోయల్ పాల్గొని ప్రసంగించారు. స్టార్టప్ ప్రారంభించాలన్న ఆలోచన వచ్చిన వెంటనే తన తండ్రితో చర్చించానని చెప్పారు. అప్పుడు ఆయన 'నీ తండ్రి స్థాయి ఏంటో తెలుసా? ఇంత చిన్న ఊరిలో మనం ఏమీ చేయలేం. అది అసాధ్యం' అని సందేహం వ్యక్తం చేశారని గుర్తుచేసుకున్నారు. ప్రభుత్వ సహకారంతో తన కల సాకారమైందని, 2008లో సంస్థను స్థాపించినప్పటి నుంచి నేటి వరకు లక్షలాది మందికి ఉపాధి కల్పించడం పట్ల సంతోషం వ్యకనతం చేశారు. ఈ వీడియోను కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పురి 'ఎక్స్' వేదికగా షేర్ చేయగా, దానికి ప్రధాని మోడీ బదులిచ్చారు.

## అదానీ గ్రూప్‌పై బొగ్గు మరకలు..

**ముంబై, మే 22:** గతేడాది మొత్తం అదానీ చుట్టూ హిండెన్ బర్గ్ రూపంలో ఉచ్చు బిగుసుకుంది. ఎట్టకేలకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సమర్థవంతంగా ఆ గండం గట్టెక్కారు. కాగా ఇప్పుడు మరో ఉదంతం వెలుగులోకి వచ్చింది. నల్ల బంగారం మరకలు అంటుకుంటున్నాయి. ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యుత్ పంపిణీ సంస్థ తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (టాంగెడ్‌కో) విషయంలో అదానీ గ్రూప్‌పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తక్కువ నాణ్యత కలిగిన బొగ్గును అత్యంత ఖరీదైన ఇంధనంగా విక్రయించి లావాదేవీలు జరిపినట్లు మీడియా నివేదికలు చెబుతున్నాయి. ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఒసిసిఆర్‌పి) సంస్థ సేకరించిన పత్రాలతో కూడిన నివేదికలు మీడియా సంస్థ రిలీజ్ చేసింది. 'అదానీ గ్రూప్ తక్కువ గ్రేడ్ బొగ్గును విద్యుత్ తయారీ కోసం మండిస్తోంది. ఎక్కువ ఇంధనాన్ని తగలబెట్టడం గాలి నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. తద్వారా బంపర్ లాభాలను పొంది ఉండవచ్చు' అని రిపోర్ట్ పేర్కొంది. నివేదిక ప్రకారం జనవరి 2014లో ఇండోనేసియాకు చెందిన బొగ్గును 3,500 కేలరీలు చొప్పున అదానీ గ్రూప్ కొనుగోలు చేసింది. దీన్ని నౌకల ద్వారా తమిళనాడులోని టాంగెడ్కోకు రవాణా చేసి 6వేలు కేలరీలు అత్యంత విలువైన గ్రేడ్ బొగ్గుగా విక్రయించారు. ఈ విధంగా గౌతమ్ అదానీ రెట్టింపు కంటే ఎక్కువ లాభాలను ఆర్జించారు. తమ సంస్థపై వచ్చిన ఆరోపణలు, మీడియా నివేదికలను అదానీ గ్రూప్ ఖండించింది. లోడింగ్, డిశ్చార్జ్ సమయంలో బొగ్గు నాణ్యతను



స్వతంత్రంగా పరీక్షించామని తెలిపింది. కస్టమ్స్ అధికారులు, టాంగెడ్‌కో శాస్త్రవేత్తలు కూడా టెస్ట్ చేశారని వివరణ ఇచ్చింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. రిలయన్స్, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో సెన్సెక్స్ 250 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ 22,600 పాయింట్ల ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 74,165 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 73,860.33-74,307.97 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి సెన్సెక్స్ 267.75 పాయింట్లు పెరిగి 74,221.06 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 68.75 పాయింట్లు పెరిగి 22,597.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.28గా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 82.89 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.